# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*






Non-Profit
Organiziation
Bulk Rate
U.S. POSTAGE
PAID

**Address Correction Requested**

**DECEMBER 1994**

# తెలుగు జ్యోతి

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి

*************************
సంపుటి:11 డిసెంబరు 1994 సంచిక:12
*************************


## మామాట

పెళ్ళి అనేది జీవితమంతా కలసి ఉండాలనుకునే అనుబంధం. అలాఉండాలనుకుంటే యిక్కడైనా, ఎక్కడైనా కొంచెం ఎక్కువ తక్కువలో ధనం ప్రధానం. తరువాత రూపం, నడవడిక వగైరాలు. దాంట్లో కొంత అమెరికా వలసలు కలుపుతే త్రాసులోని వస్తువుల విలువలు, బరువులు మారుతాయి. అదే ఈ సంచికలో గ్రీన్ కార్డు సూచిస్తుంది. మనం గర్వంగా చెప్పుకుంటున్న సంస్కృతి, సంప్రదాయం, సహజీవనం లాంటి వాటికి నూతన నిర్వచనాలనిస్తున్నాం. ఎందుకంటే మనం రోజూ చుట్టూచూస్తున్న వ్యవస్థ వేరు కాబట్టి. మనకు ఇంకోవ్యవస్థను గూర్చి తెలుసు. కాబట్టి రెంటినీ సమన్వయపరుస్తున్నాం. మరి మన పిల్లలో! గట్టిగా చెబుతేనే వారికి కొంచెం కొంచెంగా అర్థం అవుతుంది. ఇతరదేశాలలో వలసదారులకన్నా అమెరికాకు మనం చదువుకోసమని ముందుగా వచ్చి ఇక్కడి వ్యవస్థమీద మోజుపడి స్థిరనివాసమేర్పరచుకున్నాం. యువతకు మనం ఎంతో నేర్పగలం. యింట్లో సరియైన నడవడికతో, భార్యాభర్తల అభిప్రాయ బేధాలు పిల్లల ఎదుట చూపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే వారు మనల్నే అనుకరిస్తారుకనుక. బాహాటంగా, మొహమాటపడకుండా ప్రశ్నలు అడుగుతారు కనుక. మనమైతే పెద్దవాళ్ళను ఎదుట సాహసించి ప్రశ్నించేవాళ్ళం కాదు. ప్రక్కవాళ్ళను అడిగికాని, వారి వ్యవహారాలను పరిశీలించిగాని సమాధానాలు తెలుసుకునేవాళ్ళం. ముఖ్యంగా డేటింగ్‌కు పోతే తప్పేమిటి అనడిగే యువతకు ఏం సమాధానం చెప్పగలం? ఏ విధంగా వారికి అందులోని లాభనష్టాలు తెలియజేయగలం? ఇక్కడి సైకియాట్రిస్టులు, సైకాలజిస్టులు ఇక్కడి పద్ధతుల ప్రకారం చెబుతారు. వారికి మన పద్ధతులు అనుభవంలోకి రావు గనుక. ఇష్టంలేకున్నా జీవితాంతం ఒకరితోనే ఎందుకు కాలం గడపాలి అనే ప్రశ్నకు కూడా జవాబు దొరకడం చాలా కష్టం. ప్రక్కవాళ్ళు ఒంటరిగా ఉంటూ ఏదో సుఖపడిపోతున్నారనే బాధ. వేరుపడిపోయి సంతోషంగా జీవితం గడుపుతున్నట్టు భ్రమ, నటన. ఎవరికివారే ఉంటారు కాబట్టే అన్ని విషయాలు మనకు తెలియవు. అయితే ఇలా వేరుపడిపోయినవాళ్ళకు ఇండియాలో ఎంత కష్టమో అందరూ చూస్తారు గనుకుసాహసించరు. చాలావరకు సర్దుకుపోతుంటారు. ఓర్పు, సహనం మనం మనపిల్లలకు నేర్పాలి.

చలం ప్రత్యేక సంచిక జనవరి నెలలో. ...కి.ర.

## విషయ సూచిక


1. మామాట ........ 2
2. From the President ........ 3
3. బొంబులు... గేయం....ధనికొండ వెంకటేశ్వరి........ 3
4. తెలుగు సినిమాపాటలో మల్లెపూలు..పైడిపాల ........ 5,6
5. హైదరాబాదు లేఖ...ముదిగొండ శివప్రసాద్ ........ 7
6. 20 qns. of the month....Bharati Kalasapudi ........ 9
7. క్రిస్టమస్....గేయం...ఆచార్య క్షీరసాగర్ ........ 9
8. అమెరికావనిత – వంటా వార్పూ...పరిణం లక్ష్మి రావు ........ 11
9. కనిపించే దేవత...కథ..ఉపద్రష్ట సాయి........ 12,13
10. జారుడుమెట్లు...కథ..దేవరకొండ గంగాధర రామారావు 15, 16,17
11. చిత్రణ...కవిత...సి. నారాయణ రెడ్డి........ 17
12. Cultural Pride....Essay... V.R. Penta ........ 20,21
13. Low-Tech, but rich!....Murty Bhavaraju ........ 22
14. అమెరికాలో తెలుగు భాషాపోషణ..పెమ్మరాజు వేణుగోపాలరావు 23
15. ప్రవాసాంధ్రులం...గేయం...వంగూరి చిట్టెన్ రాజు ........ 26
16. సాగర్ శిల్పం....గేయం...విన్నకోట రవిశంకర్ ........ 26
17. అఖిలభారత తెలుగు రచయితల సమ్మేళనం...సమీక్ష........ 27
18. Matrimonials........ 23
19. మార్గదర్శి....పద్యరచన...మాడుగుల భాస్కరశర్మ........ 29
20. కలియుగాంతమెప్పుడు...వ్యాసం...బ్రహ్మచారి, శర్మ ........ 30,31
21. Application Form........ 32
20. అభ్యుదయం....గేయం...దూసి ధర్మారావు........ 25
22. బాజాలు...అనువాద కవిత...కనక ప్రసాద్ ........ 33
23. గ్రీన్ కార్డు...కథ...శశి........ 34,35
24. పరమాత్ముడు...కవిత....దూసి ధర్మారావు........ 35
25. చెట్టుపేరు....వ్యాసం...ముదిగొండ శివప్రసాద్ ........ 36,37
26. నిర్వృతి...కవిత....తూములూరి ప్రసాద్........ 37
27. భారతభూమి....పద్యరచన....శేషం సుప్రసన్నాచార్యులు ........ 37
28. Answers to 20 Questions........ 35



Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr Rama K. Chalikonda, Dr. K.V.R.Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. Srinivasa K. Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr.Laxminarayana Tangirala.

*The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect those of either the editorial committee of Telugu Jyothi or the trustees of Telugu Fine Arts Society.*

*****************************************



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the management of Andhra Jyothi weekly, Mr. Govinda Rao of Wisdom magazine for their permission to publish their article in Telugu Jyothi.



##########################################

***Please patronize our advertisers. Please bring our Jyothi to the attention of businesses and others in your area and pursuade them for donations.. Your help will very much be appreciated.***



**Board of Trustees 1993 & 1994**

*President*
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 427-4047
F: (201) 423-4459

*Vice President*
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

*Secretary*
Dr. Srinivasa K. Rao
1579 Rhinelander Ave. #4P
Bronx, NY 10461
P & F (718) 792-6210

*Treasurer*
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

*Annual Events*
Mr. Manohar N. Rao
(908) 382-8481

*Membership Services*
Mr. Vaikunta M. Gulivindala
(718) 956-5973

*Special Programs*

*Community Affairs*
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

*Youth Activities*
Ms. Lakshmi Rao
(718) 886-4647

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:

సరసాల జవరాలను..

చిత్రకారుడు:

టి.సాయికృష్ణ
Hyderabad, AP

From The President...

Dear Members/Guests:

The Deepavali Celebration on November 13, was a success in terms of starting the Program on time and ending it on time. However, all of us were disappointed with the very low attendance. There were a lot of positive comments from all those who were at the program.

The upcoming Trustees meeting scheduled for December 10, is open to all our members; we encourage all of you to attend and offer your suggestions and comments. At this meeting, with the help of our previous trustees, we will analyze and find solutions to the above problems. As I have mentioned in this column every month, all of our trustees meetings are open to all of you, especially those of you who were the past trustees. If you are unable to come to these meetings send us your suggestions.

As the year ends, I would like to thank all our members, advertisers, trustees and our editor, Kidambi Raghunath, for all their help and cooperation. Without this help it would be difficult to accomplish the goals we have set out for TFAS. I look forward to your continuing help for the coming year.

Satyam Srikonda
President

భావవీచిక *27*

## బాంబులు

ఏడాదికోమారు ఆనాటి దీపావళి
ఏరోజు లేదు నేడు దీపావళి?...
అడుగడుగున వేలవేల
నరకాసురులు నేడు –
అంధకారపు చిమ్మచీకట్ల మాటున
నరహంతకుల వికవికలు చూడు –
అవి పూబంతులు కావు – బాంబులు
ఏ పసిపాప చేతిబంతిలో వాటికి నివాసాలు
కనులముందు శరీరాలు తునాతునకలు
కరకుగుండె నికృష్టపు పథకాలను
కానవా! ఓ మనసా!!!

–ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*


**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# తెలుగు సినిమాలలో మల్లెపూల పాటలు

—పైడిపాల

మల్లెలన్నా, వెన్నెలన్నా మనసు మత్తెక్కని వాళ్లెవరుంటారు? ఆ రెండూ వున్న వేసవి రేయిలో ఆరుబయట పిల్లగాలి కూడా తోడయితే 'ఆహా' అనిపించదూ? శ్రీనాథుని వరకూ మన తెలుగు కవుల కళ్లు పద్మాలూ, కలువలూ వంటి పెద్ద పూల మీద తప్ప మల్లెలూ, జాజులూ వంటి వాటి మీద పడినట్టు లేదు. కాళిదాసు మాత్రం శకుంతలను 'జిల్లేడు పొద మీద జారి పడ్డ మల్లె పువ్వు'లా వుందన్నాడు. తెలుగులో సాంప్రదాయిక కవుల కంటే — భావకవులు.. వారి కంటె సినిమా కవులు మల్లెపువ్వు లంటే మరీ మరీ మోజు పడ్డారు.

## మొదటి మల్లె మొగ్గలు:

సినిమా మీడియం మేరకు తెలుగు తోటలో కంటె ముందుగా హిందీలో తెలుగు మల్లె వాసనలు గుబాళించడం విచిత్రం. శాంతారాం తీసిన 'ఆద్మీ' లోని బహుభాషా గీతాలలో వెంపటి నాగభూషణం రాసిన 'మల్లెపువ్వులైనా మంచి గంధమైనా' అనే పాట విని పించింది. తెలుగులో జానపద గీతం ఆధారంగా సి. పుల్లయ్య నిర్మించిన 'చల్‌మోహనరంగా'లో మల్లెపూల తోటలూ, మల్లెపూల తెప్పలూ కనిపించాయి—

మరుమల్లెతోటలోన మంచినీళ్ల బావి కాడ
ఉంగరాలె మరచి వస్తిని గదరా
నీకు నాకు జోడు అయితే మల్లెపూల తెప్పగట్టి
తెప్ప మీద తేలిపోదాం పదరా..

వంటి పంక్తుల్లో మల్లెపూలు గుబాళించినా 'చల్‌మోహనరంగా' గీతం సినిమా కోసం రాసింది కాదు. లభిస్తున్న ఆధారాల మేరకు 'వందేమాతరం' (1939)లోని పూల పాటలోనే మొదటిసారి మల్లెలు కూడా చోటుచేసుకున్నాయి.

పూలో పూలో పూలో
కనీ కొనుదు పూలూ
మల్లె మాలతి జాజీ
గులాబీలు విరజాజీ
కనకాంబరి సంపంగి
నీలాంబరి గేదంగి

కోరిన రగుల పూలూ పూలూ
తెనుగు తోటలో పూచిన పూలూ
తెనుగు తల్లి కట్టినవీ పూలూ..

మల్లీ ఇలాంటి పూల పాటలు అక్కడ క్కడూ మాత్రమే వినిపించాయి. ఉదాహరణకు 'దేవకన్య' లో కొసరాజు గీతం చెప్పకోవచ్చు.

అయ్య, పూలు కొంటారా
అమ్మ, పూలు కొంటారా
మల్లెపూలు మంచిపూలు
జాతి పూలు కొంటారా?

## ఒకే ఒక మల్లెపూల మాల!

తెలుగు సినిమాల్లో మల్లెలు గుబాళించిన పాట లెన్నున్నా — పూర్తిగా మల్లెపూలవే గుచ్చింది ఒకే ఒక మాల. అది 'పెళ్లి నాటి ప్రమాణాలు' (1958)లో పింగళి హేల!

అరణా అణా అయినా పరవమైన బేర మయా
మల్లెపూల దండలయా, మల్లీ వస్తే దొరకవయా
//అరణా//
అయ్యగారి పూజలకు అమ్మగారి సొగసులకు
చాలా మంచి పూవులయా జాల మింక నేలనయా
మామయ్యా, బావయ్యా — మల్లె మజా చూడవయా
//అరణా//
కోపమైన తాపమైన మాపటికే తీర్పునయా
కవ్విస్తూ నవ్విస్తూ ఆలుమగల కూర్పునయా
మనసు మీద మచ్చు జల్లు దినుసు చాల కలదయ్యా
ఏమయా బావయ్యా, మల్లె మజా చూడవయా //అరణా//
ముసలి ఫడుచు అయినసేమి పడుచు ముసలి అయినసేమి
ఫలవలగా మెలమెలగా వయసు మల్లీ వచ్చునయా
పెల్లినాటి [illegible]లతో ఒక్కో [illegible] వాలునయా
ఏమయ్యా మామయ్యా మల్లె మజా చూడవయ్యా //అరణా//

ఇలా 'మల్లె మజా'ను వర్ణించినా పింగళిగార్కి ఆ మోజు తీరినట్టు లేదు. అదే సినిమాలో

కావనగానే పరియా ఈ పూవులు నివేగా దేవి
ఫల్లగ చూడాలీ పూవులు
అరధుక పోవాలి — దేవి
మల్లె సుగంధం మనసున జల్లి
మల్లీ అల్లరి తగునా...?

అంటూ మల్లీ మల్లె సుగంధాన్ని మనసులో చల్లారు.

## మధుపదలహరి — మల్లీశ్వరి:

'మల్లీశ్వరి' పేరు వినగానే మల్లె తలకరిస్తుంది. మనసు పులకరిస్తుంది. అసలు 'మల్లీశ్వరి' పేరు పెట్టడమే ఒక మధురోహ.

మనసున మల్లెల మాల లూగెనే
కన్నుల వెన్నెల డోల లూగెనే
ఎంత హాయి ఈ రేయి నిండెనో
ఎన్నినాళ్లకీ బ్రతుకు పండెనో

అని మనసుల్లో మల్లెలమాలలూగించిన భావకవి కృష్ణశాస్త్రి అదే చిత్రంలో పల్లెపడుచుల చేత చందమామను మనసు గుర్రాడిచెలా ఆహ్వానింపచేశారు.

నోమీ నోమన్నలాల నోమన్నలాలో
చందమామా
చందమామా
మల్లెపూల పోవపైన, మబ్బుల [illegible] పైన
చల్లంగ రావోయ్, మెల్లంగ రావోయ్
చందమామా
చందమామా

మల్లెపూల మైకంలో పడిన కవికి అన్ని ఋతువులూ వసంతంలాగే అనిపించినట్టున్నాయి.

ఇది మల్లెల వేళయనీ
ఇది వెన్నెల మాసమనీ
తొందరపడి ఒక కోయిల ముందే
కూసింది — విందులు చేసింది

అని శరదృతువులో కోయిలను రప్పించారు.

## మల్లెలు — వెన్నెల

తెల్లదనంలో పోల్చి చూస్తే వెన్నెలకూ — మల్లెలకూ, ఎంగిలి నేలకూ వున్నంత దూరం వుంది. అయినా ఆ కాంబినేషన్ సినిమాల్లో అప్పటి నుంచి ఇప్పటి వరకు 'రాణి'స్తూనే వుంది. ఆ హాయినీ, రేయినీ ఎన్నిసార్లు చెప్పినా కవులకూ, జనాలకీ తనివితీరడం లేదు!

ఈ వెన్నెల.. మల్లె విరిపందిరిలోనా
విరునవ్వుల హారతి శేఖరు కినా
(బంగారు పాప — కృష్ణశాస్త్రి)

అతడు: చిగురాకులలో చిలకమ్మా
చిన్న మాట వినరావమ్మా
ఆమె: మరుమల్లెలలో మామయ్యా
మంచి మాట సెలవీవయ్యా
అతడు: పున్నమి వెన్నెల గిలిగింతలకూ
పూచిన మల్లెల మురిపాలు
[illegible]
[illegible]
[illegible]
(శదివ [illegible] తోటలే)

వేళ మూడ వెన్నెలాయె, వెండి [illegible]
[illegible]లాయె మల్లెపూల పందిరాయె,
(ఆశాజీవులు — సముద్రాల (జూ))

మల్లెలు పూసె వెన్నెల కాసె
ఈ రేయి హాయిగా
మమతలు వేయగా
[illegible]
(ఇంటింటి రామాయణం — [illegible])

**మల్లెపూల పందిట్లోనా**

మల్లె పందిరి నీడలోన జాబిల్లి
మంచమేసి వుంచినాను జాబిల్లి
(మాయదారి మల్లిగాడు – ఆత్రేయ)

మల్లెల పానుపు వుంది
చల్లని జాబిలి వుంది
(నిన్నే పెళ్లాడుతా – సి.నా.రె.)

చందమామ వెన్నెట్లోనా
(వరకట్నం – కొసరాజు)

అందమైన వెన్నెలలోన అచ్చ తెలుగు పడుచువలె
మల్లెపూల పందిరిలోకి – నడచి రావె సరిగమలా
(అసెంబ్లీ రౌడీ – రసరాజు)

ఇవి ఈ కాంబినేషన్‌కి కొన్ని మచ్చుతునకలు మాత్రమే. వీటన్నిటిలోనూ ఎక్కువగా – వెన్నెల్లో మల్లెల గురించి చెపితే కొన్నిచోట్ల వెన్నెలే మల్లె పందిరిగాను, ప్రేయసే మల్లిగాను జాబిల్లిగాను భావించడం జరిగింది. ఈ మూసకు భిన్నంగా ఉపమానాల్ని అటూ యిటూ మార్చి ఆత్రేయ 'ఔరా' అనిపించారు–

నేల మీది జాబిలీ
నింగిలోని సిరిమల్లీ
నా చెలీ వెన్నెలీ
చేరుకో రావా నా కౌగిలీ
(రాజా రమేష్)

## మరుమల్లెలు – సిరిమల్లెలు:

వాడుకలో బొండు మల్లెలు, పందిరి మల్లెలు, మల్లె మొగ్గలు ఎక్కువగా వినిపించే మాటలు కాగా సినిమాల్లో మాత్రం మరుమల్లెలు, సిరిమల్లెలు పదాల్ని విరివిగా వాడారు. మరుమల్లెలు పదం పాత సినిమా పాటల్లో పదే పదే వినిపిస్తే ఇటీవల 'సిరిమల్లెలు' పదం ప్రాచుర్యాన్ని పొందడం గమనార్హం.

అది ఒక చల్లని రాత్రి
మరుమల్లెలు చల్లిన రాత్రి
(ఒక చల్లని రాత్రి – ఆత్రేయ)

మనసు మనసు కట్టుకొన్న
మరుమల్లెల వంతెనయే స్నేహము
(కలవారి కోడలు – నార్ల చిరంజీవి)

సిరిమల్లె పువ్వల్లె నవ్వు – చిన్నారి పాపల్లె నవ్వు
(జ్యోతి – ఆత్రేయ)

సిరిమల్లె నీవే – విరిజల్లు కావె
వరదల్లె రావె – వలపంటె నీవె
(పంతులమ్మ – వేటూరి)

సిరిమల్లెపువ్వా – సిరిమల్లె పువ్వా
చిన్నారి చిలకమ్మా –
(పదహారేళ్ల వయసు – వేటూరి)

ఇంతకీ మరుమల్లెలంటే మన్మథ సంబంధమైన మల్లెలనీ, సిరిమల్లెలంటే చిన్ని మల్లెలనీ అర్థం. అయితే బొండు మల్లెల ప్రయోగాలు కూడా అరుదుగా లేకపోలేదు. 'జ్వాలా ద్వీప రహస్యం'లో డా. సి. నారాయణరెడ్డి వెన్నెలని పానుపుగా, బొండు మల్లెల్ని దిండుగా ఎంత హృద్యంగా భావించారో గమనించండి–

రావోయ్, నా రాజువు నీవోయ్..
బొండు మల్లియల దిండులు లేవా
పండు వెన్నెలల పానుపు లేదా?

## డ్యూయెట్లు – ముచ్చట్లు:

మల్లెపూలకు వెన్నెల లాంటి మరో తోడు తెల్ల చీర. తెల్ల చీర, మల్లెపూలు జతపడి వాటికి పాలగ్లాసు కలిస్తే – అది తొలిరేయికి చిహ్నమని సినిమా దృశ్యాల పుణ్యమా అని ఈనాడు చిన్న పిల్లలకు కూడా తెలుసు. అలాంటి తొలిరేయి యుగళ గీతాల్లో వెంటనే స్ఫురించేది 'అంతస్తులు' లో ఆత్రేయ రచన –

అతడు: తెల్ల చీర కట్టుకున్న దెవరి కోసము
మల్లె పూలు పెట్టుకొన్న దెవరి కోసము?
ఆమె: తెల్లచీర కట్టినా మల్లెపూలు పెట్టినా
కల్లకపట మెరుగనీ మనసు కోసము
మనసులోని చల్లనీ మమత కోసము

మల్లె పూలకు తెల్ల చీరకు ఎర్రగాజుల్ని మేళవించారు డా. దాసరి.

మల్లె పూలు, తెల్ల చీర
ఎర్రగాజులు పెట్టుకుని వచ్చింది కృష్ణమ్మ
(సర్దార్ పాపారాయుడు)

కాలం మారుతున్నకొద్దీ సౌకుమార్యం పెరిగింది.

మల్లె తోట మాటు పాటలు: మొక్కజొన్న తోటల్లాంటి చోటుల కంటె – గుబాళించే మల్లె తోటల చాటు దొరకాలి కాని ఏ ప్రేమికులిష్టపడరు? మసక మసక చీకటిలో మల్లె తోటల మాటులు డా. ఆరుద్ర పాటల్లో ఎక్కువగా దర్శనమిస్తాయి.

మసక మసక చీకటిలో
మల్లెపూల వాసనలో
వేచియుంటానన్నాడమ్మా నా రాజు
సందెవేళ కాదు ఎంతటికీ ఈ రోజు
(నువ్వా – నేనా?)

మసక మసక చీకటిలో
మల్లెతోట వెనకాల
మాపటేళ కలుసుకో–
మనసైనది దొరుకుతుంది
(దేవుడు చేసిన మనుషులు)

వేటూరి గార్కి మసక మసక చీకటిలో మల్లెమొగ్గ దీపంలా కనిపిస్తే – దాశరథి మల్లె తీగ మాటునే కళ్లు కలువుకొందామన్నారు.

చుక్కలన్నీ చూస్తున్నాయి
చుక్కలన్నీ చూచేను ఫక్కున నవ్వేను
ఎక్కడైనా దాగుందామా – చక్కనైన చినవాడా

ఆమె: మల్లె తీగ మాటున కళ్లు కలుపుకొందామా
కళ్లలోని కోరికతో మనసు నింపుకుందామా
అతడు: మల్లె తీగ మాటున మల్లెలన్నీ చూచేను
కళ్లలోని కోరికలు మల్లెలే కాజేయులే
(జ్వాలాద్వీప రహస్యం)

## మధురభక్తి – మల్లెల రక్తి:

మల్లె పూలను కేవలం నాయికా నాయకుల శృంగార సాధనాల గానే కాకుండా – మధుర భక్తి పరంగా వాడిన సందర్భాలెన్నో వున్నాయి. వాటిలో మకుటాయమానమైనది 'ఇల్లాలు' లో ఆత్రేయ రచన–

మల్లెపూవులు విరిసెరా – మంచు తెరలు కరిగెరా
నల్లనయ్యా మేలుకో, నల్లనయ్యా మేలుకో
చల్లనయ్యా మేలుకో

ఈ పల్లవి గొప్పతనం చరణాల్ని చూస్తే తెలుస్తుంది–

పురిటి వెలుగున బుగ్గపై నీ పంటినొక్కులు కంటిరా

పరువంలో మల్లెల మంచం పిలిచిం ... విరహంలో మల్లెపూలు ముళ్లు కావడాన్ని వారి కళ్లు చూశాయి. 'అత్తరు జల్లిన నెత్తురు జలతారులలో మైల పడిన మల్లెలు ఈ నవ్వులు' అని కరుణరస పరంగా కూడా మల్లెల్ని ఉపమానాలుగా తీసుకున్నారు. కెంధూళిలో కలిసే మరుమల్లె పోలికతో కంట తడిపెట్టించారు. 'మల్లియలార, మాలికలార మౌనముగా వున్నారా, మా కథనే వింటారా?!' అని ప్రశ్నించారు. మనసు, నవ్వు – వీటి తెల్లదనాన్ని చెప్పడానికి మల్లెపూలతో పోల్చారు... ఇలా చెప్పకొంటూ పోతే ఎన్నైనా వుంటాయి. మల్లెపూలను సినిమా కవులు బహుముఖాలుగా దర్శించారు. ఒక మాటలో చెప్పాలంటే తెలుగు సినిమాల్లో ఏ పువ్వుకీ లేనంత ప్రాధాన్యం మల్లెపువ్వుకుంది.. అందుకే 'మల్లె మొగ్గలు', 'మల్లెపువ్వు', 'మల్లె పందిరి' ... ఇలా అనేక సినిమాలే వచ్చాయి. ఒక్క మాటలో చెప్పినట్టు ఒక్క పాటలో చెపితే తనివితీరక – మల్లెపూల మీద మళ్లీ మళ్లీ పాటలు... ఇన్ని పాటలు... ఇక ముందు కూడా ఎన్నెన్నో!! ●

---

రాము: మీ నాన్నగారి కాలక్షేపం ఏమిట్రా?
గోపి: చెరువులో చేపలు పట్టడం.
రాము: మరి నీ కాలక్షేపం ఏమిటి?
గోపి: మా నాన్నగారు పట్టిన చేపల్ని చెరువులో వదిలిపెట్టడం.

– బద్దిగం అరుణశ్రీ

# Individual Asset Planning Corporation (IAPC)

**IAPC, established in 1983, is a registered investment management firm with offices located in Princeton and Morristown New Jersey. It follows the rules and regulations of the Investment Advisor Act of 1940 and to the State Securities Laws in the various states it operates.**

**IAPC's main function is to channel your hard earned savings and investment dollars into highly efficient portfolios and achieve capital preservation, inflation hedge, and long-term growth of capital. Its advisory role is adjunct to your accountant and attorney. It does not replace them. Often, we work with several CPA and attorney firms nationwide in servicing our clients.**

**IAPC uses a Nobel prize winning investment strategy called the Modern Portfolio Theory (MPT) in managing the client's portfolios. Today, MPT has evolved as the leading technology of investment management. Its methodology forms the foundation for managing many large institutional portfolios such as the corporate and public employee pension plans and charitable endowments.**

**Personal computers and broadly diversified investments (such as index funds and no-load mutual funds) now make the MPT methodology available to individual investors and smaller pension plans. IAPC specializes in developing customized investment portfolios using MPT and in researching the no-load mutual fund universe.**

**We presently manage over ~~eighty~~ 95 million dollars of assets and service several hundred high net worth individual clients, pension plans, and trusts. With this client base, IAPC enjoys buying leverage with the investment brokerage community. We pass on all cost savings to the clients and thus help improve their investment returns.**

**IAPC provides its services on a "fee-only" basis and is free from any conflicts of interest. It does not sell any products nor does it receive any commissions. We as principals of IAPC are proud of our independence from all external sources and we are dedicated to providing totally objective and professional advice to our clients. IAPC earns its business through client satisfaction and customer referrals.**

**You can trust us for our objectivity, professionalism, state of the art advice, and integrity. IAPC's sole mission is to help you achieve financial security and peace of mind.**

**Ram Kolluri, Principal**
**Individual Asset Planning Corporation**
**Investment Management Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**(609) 452-2929 - (800) 637-9955**

హైదరాబాదులో తెలుగుదేశం పార్టీ జరిపిన సదస్సు 'ప్రజాగర్జన'కు 12 లక్షలవమంది ప్రజలు రావటంతో రాజకీయవాతావరణం వేడెక్కింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒక సభకు హాజరుకావటం హైదరాబాదు చరిత్రలో ఇదే ప్రథమం. పి. శివశంకర్ సిక్కిం గవర్నరుగా నియుక్తులైనారు. ఎన్నికల చీఫ్ కమీషనర్ టి.ఎన్. శేషన్ రచించిన పుస్తకం భారత రాజకీయాలలో మళ్ళి దుమారం లేపింది. అన్నాదురై సిఐఏ ఏజంటు అనీ, రాజీవ్‌గాంధీ పాకిస్తాన్‌పైకి యుద్ధం ప్రకటించే ప్రయత్నం చేశాడనీ, ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు ఇందులో వున్నాయి. 'ఫెస్టివల్ ఆఫ్ హైదరాబాదు' తగాదాలలో పడి అనుకున్నంత విజయం సాధించలేదు. గుంటూరులోని సుప్రసిద్ధ పారిశ్రామికవేత్త మద్ది సుదర్శనం కన్నుమూశారు. హుస్సేన్‌సాగర్ తీరంలో అందమైన లుంబినీపార్క్ అవతరించింది. ప్లేగువ్యాధి పుణ్యమా అని నగరంలో చెత్తాచెదారం తీసే కార్యక్రమం పెద్దయెత్తున సాగిస్తున్నారు. కర్ణాటకలో మతకల్లోలాలకు బెంగుళూరు, దావణగిరి నగరాలు సంక్షోభించాయి. ఏ.యస్.ఎల్.వి. అంతరిక్షప్రయోగం విజయవంతమైంది.

నగరంలో దసరా, దీపావళి పండుగల మధ్యకాలంలో ఒక్కసారిగా సాంస్కృతిక కార్యక్రమాల ఉధృతి ఎక్కువైంది. హైదరాబాదు ఉత్సవాల సందర్భంగా జుగల్‌బందీలు, ముషైరాలు ఎన్నో నిర్వహించారు. అలాగే దేవీ నవరాత్ర్యుత్సవాలు కొన్నివందలో చోట్ల జరిపి రావణ కుంభకర్ణమేఘనాథ విగ్రహాలను తగులబెట్టారు. స్థానిక దినపత్రికలు ఆర్ట్ అండ్ కల్చర్‌కోసం ప్రత్యేకంగా ప్రతిరోజూ మూడు నాలుగు పుటలు కేటాయించడం పత్రికారంగంలో ఇటీవల వచ్చిన ఒక పరిణామం.

హైదరాబాదు 400 సంవత్సరాల సాంస్కృతికోత్సవాలలో జొన్నలగడ్డ అనూరాధ నృత్యం హైలైట్ అని చెప్పవచ్చు. కూచిపూడిలో ఈమె అగ్రశ్రేణి నర్తకిగా ఎదిగింది. వంగూరి చిట్టెన్‌రాజుగారు విజయవాడలో నిర్వహించిన నవ్యకళాసమితి రచయితల సదస్సుకు నగరంలో తగినంత పబ్లిసిటీ ఇచ్చుకోలేదు. అమెరికా కార్యక్రమాలకు తగినంత పబ్లిసిటీకోసం తగిన ప్రత్యేక యంత్రాంగం నిర్మించుకోవలసిన అవసరం చాలావున్నది.

ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావుగారు ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్‌లో మూడురోజులు పర్యటించి చిరస్మరణీయమైన అనుభూతులను ముద్రవేశారు. తమ స్వగ్రామమైన వంగరకు వెళ్ళారు. బాసర సరస్వతీదేవిని ఉపాసించారు. ఈ పర్యటనలో మళ్ళీ కాంగ్రెసు విజయావకాశాలు కొంచెం ఊపు అందుకున్నాయి. (ఈ లేఖ చదివే నాటికి మీకు ఎన్నికల ఫలితాలు తెలిసేవుంటాయి.)

హైదరాబాదులో 'తపోవన్' అనే సాంస్కృతిక ఆధ్యాత్మిక సంస్థ వుంది. దాని అధినేత శ్రీ వి. జగన్నాధరావుగారు. లోగడ ఐసెన్‌హోవర్ కాలంలో అమెరికాలో (1953) పనిచేసి తర్వాత ఇండియా వచ్చారు. ఇప్పుడాయన వయస్సు 80 సంవత్సరాలు. ప్రతిరోజూ విడువకుండా ఇక్కడ ఆధ్యాత్మిక ప్రసంగాలు, భజనలూ సాంస్కృతిక సంగతులు నడుస్తూవుంటాయి. ఈ సంవత్సరం ఈ సంస్థ 20వ యేట అడుగిడింది. శంకరాభరణం శంకరశాస్త్రిగారు, ఈ లేఖ రచయితా, ఎందరో ప్రముఖులు శ్రీ జగన్నాధరావుగారిని అభినందించి వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖకవి గుంటూరు శేషేంద్రశర్మగారిని తెలుగు విశ్వవిద్యాలయం సత్కరించి ఇటీవల డి.లిట్. బిరుదం ఇచ్చింది. ఇటీవల రాజకీయంగా రిజర్వేషన్ల జోరు ఎక్కువకావడం అగ్రకులాలపై నింద పెరగడం జరుగుతున్నది. అందువల్ల గత రెండుమూడు సంవత్సరాలుగా భారతదేశంలో మరో పరిణామం కన్పడుతున్నది. ఆర్షధర్మీయులు 'పరశురామసేన' పేరిట సంస్థలు దేశవ్యాప్తంగా స్థాపించారు. బెంగుళూరులో జరిగిన విప్రోత్సవానికి ఆరులక్షలమంది వచ్చారు. విజయవాడలో యాభైవేలు, హైదరాబాదులో దీపావళికి ముందు జరిగిన సభకు పదివేలు చాలామంది రావడం ఆశ్చర్యకరం. బహుశా కాన్షీరాం, మాయావతి కలసి వేదాలను, మనుస్మృతిని తిట్టడంవల్ల జరిగిన పరిణామంగా భావించవచ్చు!

తెలుగు జ్యోతి దశమ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక అందింది. ప్రామాణికంగా సర్వాంగసుందరంగా వుంది. అందులో శ్రీ వేమూరి వేంకట రామనాధముగారి వ్యాసం సాహితీవేత్తలందరికీ శిరోధార్యమే! తెలుగుజ్యోతి సంపాదకవర్గానికి మా హృదయపూర్వకాభినందనలు. వివరాలు మళ్ళీ వ్రాస్తాను... దీపావళి శుభాకాంక్షలతో..

**– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి, 20 నవంబరు, 1994.**

2-2-647/132-B, Central Excise Colony, Hyderabad -500 013, AP, India, Phone: 614668.

---

బుధవారం పొద్దుట బంగార్రాజు కళ్లు తుడుచుకుంటూ పేపరు
తెరవగానే మొదటి పేజీలో తాటికాయలంత అక్షరాలతో
కనిపించింది :
'ఫైర్ ఇన్సూరెన్స్ కంపెనీకి అగ్ని ప్రమాదం.'

Reddy Marriage Bureau

**MARRIAGE BUREAU FOR ALL TELUGU COMMUNITY**

**CALL NOW (908)7555123**

**WHY ?**

1 FOR BETTER AND WIDER CHOICE

2 YOU SAVE TIME, MONEY, &ENERGY

3 CONFIDENTIALITY, ASSISTANCE

WE HAVE PROFESSIONAL AND NON PROFESSIONALS WAITING FOR YOU. eg. DOCTERS, ENGINEERS,POST GRADS, AND BUSINESSMAN WE ARE HAPPY TO DO THE SERVICE FOR OUR COMMUNITY. WE HAVE VERY GOOD OFFER THAT WON'T BIT ANY OTHER SERVICES. WE GIVE FREE LIST FOR SIX MONTHS. ASK FOR MORE INFORMATION. SHASHI (908)7555123

# Dr. Nirmala Akkapeddi

## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

**TRI/STAR PHYSICAL THERAPY CENTER**
(201) 777-9595

**MAIN MEDICAL IMAGING CENTER**
(201) 777-6661

**CLIFTON MEDICAL CENTER**
(201) 777-9595

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases
- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine
- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**



INVESTMENT SERVICES

## DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS



**VAIKUNTA MURTY GULIVINDALA**
**VICE PRESIDENT**
**WESTMINSTER SECURITIES CORPORATION**
**MEMBER**
**NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC**
**19 Rector Street 11th floor**
**New York, NY 10006**
**1(800) 553-6428**
**1(212) 480-2503**
**Fax: (212) 480-2549**

<u>SERVICES INCLUDE:</u>

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

*Prepared by* Bharati Kalasapudi

## Ancient Greece

1. When was the Trojan war believed to take place ?
2. How many people, at least , had to be present to make a speech ?
3. Which was the only available sweetener at that time ? 4. Who discovered the Knossos palace ?
5. Which Century was the height of Ancient Greece? 6. What were the dresses that ancient Greeks wore called ?
7. What was a typical ancient greek's breakfast? 8. What was the use of sports other than fun?
9. What did destroy ancient Greek civilization ? 10. How many architectural styles the ancient Greeks created ?
11. What are the earliest greek literature known ? 12. What is the meaning of Philosophers ?
13. What is direct democracy ? 14. What is the name of the famous in Acropolis? 15. What is pentathlon ?
16. Who are Macedonians ? 17. Who is Dionysus ? 18. Where was the ancient Greece assembly located ?
19. How many people are needed to remove a politician from power in ancient Greece?
20 How long a removed politician be away from politics? [ANSWERS ON P. 39]

## క్రిస్ట్మస్

తే.గీ. పుత్తడికి తాను గంధమెత్తిట్లు
మార్గశీర్షసహిత ధనుర్మాసమిద్ది
భగవదంశ పునీతమే పర్వమిద్ది
భారతీయుల ప్రాచ్యుల పండుగ యిది!

సీ. ప్రాచీనమైనట్టి ప్రాశస్త్యమేకాదు
నవనాగరికతకు నాందికూడ
ఆర్షసంస్కృతికిది ఆదర్శమేకాదు
కొత్తశకానికి కొలతబద్ద
ప్రాచ్యదేశాల సద్భాగ్యమొక్కటెకాదు
పాశ్చాత్యదేశాల పండుగయును
క్రీస్తుశకారంభ కీర్తి కారకుడుగు
ఏసుక్రీస్తు జననమాసమిదయ

తే.గీ. ఆంగ్లమాస డిసెంబరుకంతముందు
రంగురంగుల బంగారు భంగిమలను
పంచవింశతి తేదీ ప్రపంచమంత
దీపకాంతుల తేజాలు దివికినెగయ
అందచందాల తేలదె సుందరముగ!

తే.గీ. బ్రతికియున్నదెనను లేక ప్రతిమకాని
క్రిష్టమసు వృక్షమొక్కటె గృహముననిడి
దీక్ష దీప సంరంభపు దీప్తితోడ
క్రీస్తుకిచ్చునివ్వాళి ప్రశస్తమిందు!

తే.గీ. అన్ని మొక్కలు బోడులైయున్న వేళ
ఆకుపచ్చని సూదుల ఆకులుండి
శంకుపోలిన క్రిష్టమస్ జాతియొకటె
క్రీస్తునర్చింప మిగిలిగా స్వస్తిపలుక!

తే.గీ. రంగురంగు సింగారాల హంగుతోడ
చెట్లునింటిముంగిట మిరిమిట్లుగొలుపు
పండ్లుకాయల మాటేమొ పండుకాంతి
విరులమాటేమొ కాంతుల విరులు కురియు

ఉ. విచ్చిన చిచ్చుబుడ్లు తమవెల్గు ప్రశస్తముగా ప్రదర్శనల్
బుచ్చినయట్లు,పింఛములు పూర్తిగవిప్పి మయూరముల్ ముదం
బిచ్చిన భంగి, రత్నములనేకము కుప్పగరాసిపోసినన్
వచ్చు విశేషకాంతివలె వర్ణమహార్ణవమయ్యెనయ్యెడన్.

తే.గీ. వింతవింతకాంతులతొ నత్యంత శోభ
నగరవాకిళ్ళు నాజూకు ధగధగలతొ
తెలుగు ఉర్దూలనెల్లవైన కలికితనము
రాత్రికాదిది పగలని భ్రాంతిగొలుపు!

తే.గీ. గమనసంకేత వర్ణాల గాఢమైన
అరుణహరితవర్ణస్ఫూర్తి మెరయుముందు
రంగురంగుల అంగాంగ భంగిమలతొ
పక్కపక్కల అంగళ్ళు పరచనింగి
ఎగిరి సొగసైన హరివిల్లు దిగెను భువికి!

తే.గీ. ఇదియు దీపావళేకాని ఇచ్చటేమొ
నరకువధకాదు క్రీస్తవతరణవలన
దేవతామూర్తి జననపు దివసమవగ
అసుర సంహరణ తరుణమయ్యెనది!

ఉ. ఎచ్చటలేని సందడి మహీస్థలి ఇచ్చటచేరినట్లుగా
ముచ్చటమీర కానుకల మోఘములైనవి తాపరస్పరం
బిచ్చుచు పుచ్చుకొందురిట, ఈ సమయాననై శాంతక్లాజునున్
మెచ్చిన పిల్లపాపల సమృద్ధిగా కానుకలిచ్చు ముచ్చటల్

తే.గీ. కొత్తసొగసుల న్యూయార్కు కులుకుచుండ
క్రిష్టమసు వృక్షశోభ సంతుష్టిచూడ
దేశమందలి క్రిష్టమస్ తీర్థజనము
బేర రాకుఫెల్లరు కేంద్ర శిఖరి
ఇసుకవేసిన రాలదు వసుధనపుడు!

— ఆచార్య క్షీరసాగర్
*Visakhapatnam, India*

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# అమెరికా వనిత – వంటా వార్పూ (2)

పరిణం లక్ష్మి ఎస్. రావు, West Nyack, NY

క్రిందటిసారి వంటింటి చిట్కాలు కొన్ని వ్రాశాను. ఈలోగా ఇండియాలో 'ప్లేగ్' రావడం – క్లీన్లినెస్ గురించి అనేక వ్యాఖ్యానాలు విన్నాం, చదివేం! నిజానికి మనందరికీ అందుబాటులోవుండి చవుకగా దొరికే బేకింగ్‌సోడా చేసే మేలు ఎవరూ చేయలేరు. ఈ తినేసోడా, పొంగేసోడా చెయ్యగలదు. ముఖ్యంగా దుర్వాసనలు పోగొట్టే పరిశుభ్రతకు బఫ్ఫరింగ్ ఏజెంట్, మైల్డ్ అబ్రేసివ్‌గా, చివరికి మన బజ్జీలు, పకోడీలు పొంగడానికి కుకింగ్ ఏజెంట్‌గా, చివరికి కడుపునొప్పికి దీనిని వాడడం మనందరకూ కొంతయినా తెలిసినవే! ఇవేగాక, తినేసోడా ఇంటింటా ప్రతిగదిలోనూ వాడవచ్చు పరిశుభ్రతకు.

1. రెఫ్రిజరేటర్, ఫ్రీజర్ వాసనలు క్షణంలో పోతాయి–ఓ బాక్స్ అందులో వుంచితే. మూడునెలల తరువాత డ్రెయిన్‌లో పడేస్తే గార్బేజీ డిస్పోజల్‌కూడా క్లీన్ అయికూర్చుంటుంది.

2. బేకింగ్‌సోడా గోరువెచ్చని నీటితో చేసిన పేస్టుతో డిన్నర్‌వేర్, అప్లయన్స్, కౌంటర్‌టాప్స్, స్టైన్‌లెస్ స్టీల్ సింక్స్, టైల్ తళతళా మెరిసేట్టలు చేయవచ్చును.

3. ఫైర్ ఎక్స్టింగ్విషర్ గా, ఐసీ సైడ్‌వాక్స్, కార్ బ్యాటరీ టర్మినల్స్ క్లీన్ చేయడానికి కూడా ఉపయోగించవచ్చు.

4. బట్టలు తెల్లగా జిగజిగలాడాలంటే ఓ అర్ధకప్పు బేకింగ్‌సోడాచాలు. పళ్ళు ఓ చెంచాడు బైకార్బొనేట్ సొల్యూషన్‌తో పుక్కిలిస్తే చాలు తెల్లగా అవుతాయి.2

ఇంతెందుకు బేకింగ్‌సోడా చెయ్యలేని పనంటూలేదు – తిండికి ఉల్లిలా, ఒంటికి ఆస్పిరినలా, ఇంటికి అమ్మలా – పరిశుభ్రతకు బైకార్బొనేట్ అలాగ! డిష్‌వాషర్‌లోనూ, కటింగ్‌బోర్డ్‌వాసనలు తొలగించడానికి, సిల్వర్‌వేర్ క్లీనింగ్‌కు, కాఫీ – టీ కెటిల్స్ మరకలు తొలగించడానికి, బాత్‌టబ్స్, టాయ్‌లెట్స్, ఏకింగ్ ఫీట్, డయపర్స్ – ఒకటేమిటి, ఇన్సెక్ట్‌బైట్ నుంచి కిడ్నీ డయాలసిస్‌దాకా వాడొచ్చు. చివరికి స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ క్లీనింగ్‌కూ, గ్రాఫిట్టీ తీయడానికి ఏం వాడేరనుకున్నారు? మన పొంగే తియ్యసోడానే.!!!!!

## 2. తెలుగు వెజ్జీ పీట్జా:

అమెరికాలో పీట్జా తినని అమెరికన్ ఆంధ్రుడు వుండడు. కానీ కొత్తగా ఈ దేశం వచ్చిన తెలుగులు ముఖ్యంగా 60 సంవత్సరాలకు పైబడ్డ తల్లిదండ్రులు – దాని చుట్టుప్రక్కలకు కూడా వెళ్ళరు. తిన్నా తిట్టుకుంటూ మరీ తింటారు– మరి గతీ, విధీలేక బయట ట్రిప్పులకు వెళ్ళినప్పుడు. ఇలాంటివాళ్ళకు మొదట ఇంటి పీట్జా క్రింద వ్రాసినట్లు చేసిపెడ్తే – సులువుగా బయటి అమెరికన్ పీట్జా ఎంజాయ్ చెయ్యవచ్చు. ఈ తెలుగు పీట్జా తిన్న తెలుగువాళ్ళు – ముఖ్యంగా యూత్ అంతా మెచ్చుకుని మరీతింటారు. మీరూ ట్రైచేసి చూడండి. యూ మే లైక్ యిట్!!!

a. Dought for the crust: 12 in round or 9 in x 13 in square. You purchase ready made crust or make it from the following ingredients: All purpose flour (3 cups), Yeast (1 packet), Salt (1 table spoon(ts)), Sugar ( 1 ts), Crisco (1 ts).

1. First mix in a cup yeast (1 ts) with a little warm water, Crisco (1 ts), sugar (1 ts) to a thick paste.

2. Put all purspose flour (3 cups) in a bowl, mix with a little water, yeast paste (as in 1 above), salt (1 ts) like a poori dough. Wait for 10 minutes for the dough to blow up, then cover it and leave for 1 - 2 hours at a warm place.

3. Roll the dough to the pan size and leave for an hour at warm place.

4. Place the pan in a preheated oven (at 425 degrees F) and leave it for 5-10 minutes. Emove the pan and keep outside.

b. Top Fillings: Sauce, Vegetables and Spices.

5. Chop the onions (a little garlic if you like) and fry them in a little corn oil, add Contess tomato sauce from 6 oz can. Add three can sizes of water by rinsing the can. Add about half ts of each - salt, sugar, chilli powder, oregano leaves, good season spice (1 packet) - mix and boil for 30 minutes while stirring. Let it cool down. It will become thick like spheghetti Sauce.

6. Pour the sauce on the crust and evenly distribute it.

7. Distripute the shredded cheese (Romano or Mozarella white cheese, 4 oz pakce and Cheddar (yellow) Cheese 4 oz paket) evenly on the top of the sauce along with

8. fine slics of bell pepper, onion, chopped green chillies, coriander leaves.

9. Place the pan in the preheated oven (425 deg F) for 15 - 20 minutes until cooked (Bottom of the Crust is brown and cheese is melted)

10. Cut into 8 slices, serve hot along with garlic bread/salad and Coke/Water for drink.

సరయిన రుచి లేకపోతే ఈ సారి మాయింటికి వచ్చినప్పుడు చేసిపెడతాము, సరేనా!

### వినిపించేటంత

"డాక్టర్! నాకీమధ్య సరిగా వినబడటంలేదు. చివరికి నా దగ్గు నాకే వినిపించనంత చెవుడు వచ్చేసింది."

"అయితే ఈ టాబ్లెట్స్ రోజుకు రెండు చొప్పున వాడండి"

"అప్పుడు సరిగా వినిపిస్తుందా డాక్టర్!"

"కాదు. మీకు వినిపించేటంతగా దగ్గు వస్తుంది."

– యామల సుహాసలక్ష్మి, బొబ్బిలి

"నా దగ్గర ఏడు వందలు ఖరీదుచేసే జపాన్ వాచీ వుంది. ఎవరైనా కొనేవాళ్ళుంటే చూడవోయ్" అని చెప్పాడు జగన్.

"బాగా తిరుగుతోందా" అని అనుమానంగా అడిగాడు రవీంద్ర.

"రిపేర్ షాపుకీ, నాకూ మధ్య బాగానే తిరుగుతోంది" అని అసలు విషయం చెప్పాడు జగన్.

తెలుగు కళాసమితి న్యూజెర్సీ – రాజ్యలక్ష్మి ఫౌండేషన్ వారి కథల పోటీలో బహుమతి పొందిన కథ.

# కనిపించే దేవత

"మా అమ్మాయికి అందం లేదా? చదువు లేదా? ఉద్యోగం లేదా? పోనీ మీరడిగిన కట్నం, కానుకలు ఇవ్వనన్నానా? లోపం ఎక్కడ వుందండీ" ఆవేదన నిండిన మనస్సుతో అడిగారు నారాయణరావుగారు.

"మీరు అడిగినవన్నీ వున్నాయి, నిజమేనండీ.... కానీ..." నీళ్ళు నమిలారు జగదీశ్వరయ్య.

"చెప్పండి... కానీ..." మళ్ళీ అడిగారు నారాయణరావుగారు.

"లోపం... మీ అబ్బాయే.." జగదీశ్వరయ్య చెప్పారు.

అంతే... జగదీశ్వరయ్య జవాబుకు తట్టుకోలేకపోయారు నారాయణరావుగారు. అవును వాడొక మానసిక వికలాంగుడిగా పుట్టడం లోపమే కావచ్చు. అందునా ఒక ఆడపిల్లకు తమ్ముడిగా పుట్టడం మరింత లోపం కావచ్చు. కానీ, ఆ పిల్ల చేసిన పాపం ఏమిటి? అలాంటి తమ్ముడికి అక్క కావడమా? పోనీ తన కొడుకు మాత్రం ఏం చేస్తాడు? తొంభై శాతం మెదడు దెబ్బతిన్న నిస్సహాయుడు వాడు. మాటలు రానివాడు. నిలబడలేడు. నడవలేడు. తనకేం కావాలో చెప్పలేడు. ఆహారం ఆకలిని బట్టి టైముకంత పెట్టాలి. అంతా పడకమీదే. అప్పుడప్పుడు బెడ్‌షీట్స్ మార్చాలి. జబ్బు చేసినా, చీమ, దోమ కుట్టినా... వాడి ఏడుపును బట్టి మనమే వాడి సమస్యను కనుక్కుని పరిష్కారం చెయ్యాలి. ఒక విధంగా చూస్తే వాడిని ఒక కంట చూసుకోవాలి ఎప్పుడూ. కానీ... అంతమాత్రాన వాడివల్ల అక్క పెళ్ళి జరగకూడదా? బాధ పడుతున్న నారాయణరావుగారే మళ్ళీ చెప్పారు. "అబ్బాయి దేముందండీ... వాడు మా వాడు. మాతోనే వుంటాడు, చివరిదాకా. అమ్మాయేగా మీ ఇంటికి వచ్చేది. మీకే భయమూ వద్దు... మావాడు... మా వాడు అంతే" అన్నారు.

"నిజమే సార్.. మీ వాడు మీ వాడే... కానీ రేపు మీ తర్వాత వాడికెవరు దారి చూపిస్తారు? పోనీ మీకు ఇంకా ఇద్దరు ముగ్గురు పిల్లలున్నారా అంటే అదీ లేదాయె. మీ తర్వాత, అబ్బాయిని ఏ వికలాంగుల సంక్షేమ కేంద్రంలో చేర్చినా, వాడి బాగోగులు చూసుకునే బాధ్యత అక్కగా ఆ అమ్మాయి చెయ్యక తప్పదు. మా వాడి ఉద్యోగం బదిలీ అయితే... అప్పుడు సమస్యలు తలెత్తుతాయి. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మంచిది నారాయణరావుగారూ... మీరు మరోలా అనుకోకుండా వేరే సంబంధం చూసుకోండి...." అని నిర్దాక్షిణ్యంగా చెప్పి వెళ్ళిపోయారు జగదీశ్వరయ్య.

కుప్పగా కూలిపోయారు నారాయణరావుగారు. జాలిగా తండ్రిని చూసింది నీరజ. ఎన్నోసార్లు తండ్రితో చెప్పింది నీరజ. "నాన్నా! నాకోసం సంబంధాలు వెతక్కు. అన్నీ వున్న ఆడపిల్లలకే వంకలు పెట్టే రోజుల్లో ఒక మానసిక వికలాంగుడి అక్కగా వుందంటే మరిన్ని వంకలు పెడ్తుందీ సమాజం. నా పెళ్ళి కన్నా నా తమ్ముడే నాకు ముఖ్యం. భర్తకు, అత్తగారు మామగార్లకు పరిచర్యలు చేయడం కన్నా ఒక మానసిక వికలాంగుడికి పరిచర్యలు చేయడంలో లభించే తృప్తి చాలు నాకు. సుఖమైనా, దుఃఖమైనా, మనం తీసుకునే విధానంలో వుంది... నా సుఖం నా తమ్ముడు... మరి సంబంధాలు వెతక్కు" అని.

కానీ, కన్నతండ్రి మనసు అలా కాదు. ఒక బిడ్డ వైకల్యం, మరో బిడ్డ సంతోషానికి అవరోధం కావడం ఆయన భరించలేకపోయారు. ఎలాగైనా కూతురి పెళ్ళి చేసి తన కొడుకుతో చివరిదాకా వుండి అంత్యకాలంలో వాడిని ఏ సంక్షేమ కేంద్రంలోనో చేర్చివేయాలనుకున్నారాయన. కానీ ఆడపిల్ల పెళ్ళి అన్నీ బాగున్నప్పుడే సమస్యగా వున్న రోజుల్లో, ఒక వికలాంగుడికి అక్క అయిన పిల్ల అంటే ఆ సమస్య మరింత పెద్దదైంది.

ఎన్నో సంబంధాలు రావడం... పోవడం జరిగాయి. ఈ తతంగాలు ఆగలేదు, నీరజ ఒప్పుకోకపోయినా. రెండు సంవత్సరాలు దొర్లాయి. నారాయణరావుగారు మానసిక క్షోభతో మంచం పట్టి పోయారు. ఆయన కన్నా ముందే భార్య పోయింది.

నీరజ... తమ్ముడు నరేష్ బరువు బాధ్యతలు స్వీకరించింది.

ఒక మానసిక వికలాంగుల సంక్షేమ కేంద్రంలో తమ్ముడితో బాటు తనూ చేరింది. అక్కడే స్పెషల్ ఎద్యుకేటర్‌గా పనిచేసేది. అటు తమ్ముడితో బాటూ ఆ కేంద్రంలోనే వుంటూ తన తమ్ముడిలాంటి మరికొందరు పిల్లలకు కూడా పరిచర్యలు చేస్తూ మానసిక తృప్తిని పొందేది.

జీవితం అంటే కేవలం జీవించడం కాదు. దానికొక సార్థకత కావాలి. ఒక మంచి గృహిణిగా, లేదా మంచి టీచరుగా, ఇంకా ఎన్నో రకాల ఉద్యోగ, వ్యాపకాల ద్వారా తమ జీవితాన్ని సార్థకం చేసుకుంటారు కొందరు. పరోపకారం చేస్తూ తృప్తిని పొందుతూ




● ఒకతను పరుగెత్తుకుంటూ డాక్టర్ దగ్గరకు వచ్చి 'సార్, మా ఆవిడకు నెప్పులు వస్తున్నాయి. కాన్పు కావడం లేదు. మీరు తొందరగా బయల్దేరాలి సార్" అంటూ ఒకటే తొందర పెట్టసాగాడు.

"ఆగవయ్యా, అంత తొందరైతే ఎలా"

"లేదు సార్! మీరు తొందరగా వచ్చి ఎక్స్‌ప్రెస్ డెలివరీ అయ్యేలా చూడాలి" పోస్ట్‌మాన్ అయిన అతను అన్నాడు. – ఎండి. ఇస్మాయిల్

ఉపద్రష్ట సాయి



జీవితాన్ని సార్థకం చేసుకుంటారు మరి కొందరు. ఒక మంచిని చేసినప్పుడు ఆ మనసు పొందే తృప్తి అమూల్యమైనది. ఆ మనసు అప్పుడు సార్థకత పొందుతుంది. నీరజ కూడా, తను జీవితంలో అందరిలా లేకపోయామనే బాధపడేది కాదు. తన జీవితం ఒక ఉత్తమ లక్ష్యాన్ని సాధిస్తూందని గర్వపడేది. తృప్తిపడేది.

కాలగమనంలో మరో ఆరు సంవత్సరాలు దొర్లిపోయాయి. తొంతై కాలం మెదడు దెబ్బతినడం వల్ల నరేష్‌కు 'ఫిట్స్' ఎక్కువగా వచ్చేవి. శ్వాస పీల్చడం, ముఖ్యంగా చలికాలంలో చాలా కష్టమయ్యేది. అలా ఆరోగ్యం కూడా బాగా దెబ్బతిన్న నరేష్ ఒక రాత్రి.... కన్నుమూశాడు.

ఎవరికోసం తన జీవితాన్ని త్యాగం చేసిందో ఆ వ్యక్తి కూడా లేకపోవడంతో నీరజ ఒంటరి మనిషైనా, మానసిక వికలాంగుల సంక్షేమ కేంద్రంలోని అందరు అబ్బాయిలూ తన తమ్ముళ్ళే అనుకునే భావన తెచ్చుకుంది.... మెల్లగా మరో రెండు సంవత్సరాలు దొర్లడం, నీరజ ఆ సంక్షేమ కేంద్రానికి డైరెక్టరు కావడం జరిగింది.

ఒక రోజు నీరజను చూడడానికి ఎవరో వచ్చారని పి.ఎ. చెప్పడంతో వాళ్ళను లోపలికి రమ్మనమని చెప్పింది నీరజ. మరో రెండు నిమిషాలలో లోపలికి వచ్చిన వారిని చూసి ఆశ్చర్యపోయింది కూడా. వచ్చిన వాళ్ళు కూడా నీరజను ఆ స్థానంలో చూసి ఆశ్చర్యపోయారు. మరికొద్ది సేపట్లో ఇద్దరూ తేరుకున్నారు. జగదీశ్వరయ్య తన మనమరాలిని నీరజకు చూపించి వివరంగా ఆ పిల్ల గురించి చెప్పాడు. జగదీశ్వరయ్య కొడుకు, కోడలు మౌనంగా నిల్చున్నారు. వాళ్ళను కూడా కూర్చోమని చెప్పిన నీరజ జగదీశ్వరయ్య మనమరాలిని దగ్గరకు తీసుకుని లాలనగా తల నిమిరి, "ఈ పిల్ల గురించి బాధపడకండి. దీని బాధ్యత మాది. మేము చూసుకుంటాం. హాస్టల్‌లో అడ్మిట్ చేసినా సరే... లేక రోజూ పంపించినా సరే.!'' అని ఆ సంక్షేమ కేంద్రం నిబంధనలు వివరించింది.

బరువెక్కిన గుండెలతో అక్కడికి వచ్చిన వాళ్ళకు... నీరజ ఆప్యాయత... అనురాగం.... ఎంతో ఉపశమనం కలిగించడమే కాదు. అంతవరకు సమస్య అనుకున్న తన మనమరాలికి ఒక పరిష్కారం దొరికిందన్న తృప్తి కూడా కలిగింది.

చెట్టంత జగదీశ్వరయ్య... నీరజ కాళ్ళకు దణ్ణం పెడుతూ....

"తల్లీ! నువ్వు వయస్సులో చిన్నదానివైనా ఎంతో ఎత్తు ఎదిగి, దైవసమానురాలివైపోయావు... నన్నూ... మా వాళ్ళనూ క్షమించి ఈ బిడ్డకొక దారి చూపించమ్మా!" అన్నారు.

నీరజ ఆ బిడ్డను దగ్గరకు తీసుకుని, "మీరు ఈ బిడ్డను నాకు ఇచ్చేశారు. దీని గురించి మరిచిపోండి..." అంది.

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______________________

Address ______________________

City ______________ State ________ Zip ________

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855



# జారుడు మెట్లు

దేవరకొండ
గంగాధర రామారావు

రామం సందిగ్ధావస్థలో పడ్డాడు. సందిగ్ధం క్రమంగా జీవిత సమస్యగా మారింది. సమస్య మానసిక పోరాటం అయింది. కొన్ని సాంప్రదాయాలకి, కట్టుబాట్లకి లోబడి నడిచిన రామం జీవితం తిరగబడుతోంది. కోరికల కొరడాలతో దండిస్తూంది. నిలువెత్తుగా ముందు నిలబడి ప్రశ్నిస్తోంది. కవ్విస్తోంది.

ఎం.ఎ. పరీక్షలకి చదువు కోసం వచ్చి ఈ చిన్న పెంకుటింటి గది అద్దెకు తీసుకున్నాడు. అదే అతన్ని చదువుకు దూరం చేసి కొత్త పరీక్షకు గురి చేసింది.

రామం జీవితాన్ని ఇంత బలంగా తల క్రిందులు చేసింది ఆ యింటివాళ్ళ అందమైన అమ్మాయి, రాగిణి. ఆమెలో యౌవనం పొంగులు వారుతూంది. ఆమెసోగ కన్నుల అంచుల నుండి సంగీతం వినిపిస్తోంది. ఆమె అందమైన వంపులు ఖజురాహో శిల్పాలను గుర్తు చేస్తున్నాయి. ఆమెబారెడు నల్లని జడ సుందర స్వప్నంలా, చీకటి తప్పలా మురిపిస్తోంది. ఆమెలోని స్త్రీత్వపు ఆకర్షణ అతని చుట్టూ విద్యుద్వలయంలా ఆవరిస్తోంది. ఇది ప్రకృతి శక్తి! రామం చదువు, నియమాలు, ఆదర్శాలు గాజు తలుపుల్లా ముక్కలు కావడానికి సిద్ధంగా వున్నాయి.

కాలేజిలో చదువుకునే రోజుల్లో రామం ఆడపిల్లలు కనబడితే తల వంచుకు నడిచేవాడు. 'రామం మంచి పిల్లవాడు. బుద్ధిగా వుండును' అని ఓ పెద్ద మనిషి బోర్డు మెడకు కట్టుకు తిరిగాడు. అందువలన కాలేజిలో ఆడపిల్ల లెవరూ అతడిని పట్టించుకోలేదు. కనీసం అతని వైపు ఓర చూపులైనా విసరలేదు. విసిరినా అవి అతని వంచిన తల మీద నుంచి దూసుకు పోయాయి. అతని కాలేజి జీవితం మర్యాదగా ముగిసింది.

రామానికి ఆడపిల్లలంటే ఇష్టం లేకకాదు. అతని గుండెలలోనూ కోరికల అగ్నిపర్వతాలున్నాయి. చెలియలి కట్టలు దాటి ముంచెత్తే ఉద్విగ్న సముద్రాలున్నాయి. కాని అతను పెరిగిన ఇంటి వాతావరణం, సంస్కారం అతనికి కొన్ని బాధ్యతలు నేర్పింది. కొన్ని పరిధులు గీసింది. విచ్చల విడితనంలో వినోదం వుందని తెలుసు. కాని దాని వెనుక దాగి వున్న విషాదాన్ని కూడా గమనించాలి. ఈ అవగాహనే రామాన్ని కళ్ళెం పట్టుకు లాగుతూంది.

ఒకరోజు రామం స్నేహితుడు మధుమూర్తి రామం గదికి వచ్చాడు. అతని జీవితపుటవగాహనే వేరు. జీవితంలో అందం, ఆనందం ఆఖరి చుక్క వరకు ఆస్వాదించాలన్నదే అతని సిద్ధాంతం. ఈ శృంగారాన్వేషణలో ఎవరుఎంత మూల్యం చెల్లించాలి అన్న ప్రశ్నలు అతనికి అప్రస్తుతం. మధుమూర్తి ఇంటి వాళ్ళమ్మాయి రాగిణిని చూసి ముగ్ధుడై పోయాడు. రామాన్ని సందలిస్తూ అన్నాడు.

"ఇంత అందాల గనిని

ఇంత సమీపంలో పెట్టుకుని నువ్వు ఏం సాధించినట్టు? నీకు రాత్రులు నిద్ర పడుతోందా? అయితే నువ్వసలు మనిషివే కావు!"

రామం సిగ్గు పడ్డాడు. తనను వేధిస్తున్న సమస్య వివరించాడు. "చూడు మధూ, ఆమెను నేను భార్యగా స్వీకరించలేను. మా మధ్య అంతస్తుల తేడాలున్నాయి. ఆమెతో వివాహం మా తల్లిదండ్రులు హర్షించరు. ఆమెను వివాహం చేసుకునే ధైర్యం లేని నేను ఇప్పుడు ఆమెతో ఏ ముఖం పెట్టుకుని శృంగార లీలలు సాగించమంటావ్?"

మధుమూర్తి విరగబడి నవ్వాడు. రామం దగ్గర నుంచి ఇలాంటి సమాధానమే వస్తుందని అతను ముందే ఊహించాడు. "చూడు రామం, ఆదర్శం పిరికితనానికి మరో పేరు! కోరికల ప్రమాదాల నుండి జీవితం భీమా చేసుకుంటే వందేళ్ళ జీవితం సైడుకాలవలో కలిసిపోతుంది. జీవితంలో కొత్తదనం కావాలి. సాహసం కావాలి. శృంగారాన్ని నీతిశతకాల్లోనూ, పెళ్ళి మంత్రాలలోనూ, పాతివ్రత్యపు ఇనుప కచ్చడాల్లోనూ బిగించకు. నీ చుట్టూ ప్రపంచం మారింది. ఒక్కసారి కళ్ళుతెరచి చూడు. రేపొకసారి నా గదికిరా!" అని చెప్పి మధుమూర్తి వెళ్ళిపోయాడు.

మధుమూర్తి ఉపదేశం రామాన్ని కలవరపెట్టింది. అతను నిలబడిన నేల బీటలు వారినట్టనిపించింది.మధుమూర్తి మాటలు భయపెడుతూనే ఊరించాయి. రామానికి కొత్త ఉత్సాహాన్నిచ్చాయి. ఆ సాయంత్రం రామం అలా షికారుగా వెళ్ళాడు.

రోజూ చూసే రోడ్లూ, బజారు, షాపులు అన్నీ కొత్తగా కనిపించాయి. ఈ ప్రపంచం అందరికీ అన్నీ ఇస్తుంది. కాని ఎవరిక్కావలసింది వాళ్ళు గుర్తు పట్టాలి.ఇన్నాళ్ళూరామం పట్టించుకోనివి, తప్పకు తిరిగినవి ఇవాళ కావాలని చూస్తున్నాడు. హోటల్లో కాఫీ తాగి వచ్చి సిగరెట్టంటించాడు. ఎప్పుడో వదిలేసిన అలవాటు బాల్య మిత్రుడిలా పలకరించింది. ఆ కొట్టులో వేలాడే అనేక పత్రికలు, ఫోటోలు అతణ్ణి ఆకర్షించాయి. ఓ కొత్త ధైర్యంతో వాటిని పరిశీలించాడు. ఓ పత్రిక ముఖచిత్రం చాలా ఆకర్షణీయంగా వుంది. అర్ధనగ్న భంగిమలో ఓ సినీతార చిత్రం. ఆ పత్రికలో యువతరాన్ని మురిపించి, కవ్వించే శీర్షికలు చాలా వుంటాయని రామానికి తెలుసు. అది కొని ఇంటికి నడిచాడు.

రామం గదికి వెళ్ళి, మరో సిగరెట్టంటించి, పత్రిక తెరచి ఉత్కంఠతో చదవడం ప్రారంభించాడు. అతనికి కావలసిన మసాలా అంతా వుంది. ప్రశ్నలూ, సమాధానాలు, డాక్టరు సలహాలు, తారల ప్రేమ పురాణాలు, ఇలా అనేక రూపాల్లో, ముసుగులలో నరాలు వేడెక్కించే రచనలతో నిండి వుంది. బహుళ ప్రాచుర్యం పొందిన ఓ శీర్షికలో కథ చదవడం ప్రారంభించాడు.

ఒక గృహిణి. పాతికేళ్ళుంటాయి. భర్త ఉద్యోగరీత్యా ఇంటి పట్టున ఉండక ఊళ్ళు తిరుగుతుంటాడు. ఆమె విరహంతో వేగి పోతుంటుంది. ఇంటికొచ్చిన ఒక పరిచయస్తుణ్ణి ఆకర్షిస్తుంది. అతడిని తన పడక గదికి ఆహ్వానిస్తుంది. ఇద్దరూ గదిలోకి వెళ్ళి తలుపులు బిగిస్తారు. లైటార్పుతారు. ఆ తర్వాత? రచయిత పాఠకుడి ఊహకు వదలకుండా ఆ ప్రేమికుల ప్రతి కదలికనీ వర్ణిస్తాడు. "...వభిన్ నవలానొకానొక మరున్నారీ శిరోరత్నముః అంటూ నాభి వరకు మాత్రం వర్ణించ సాహసించిన పెద్దన్నను దద్దమ్మముచేసి ఆ రచయిత సెక్సుని ఎక్స్‌రేలో చూపించాడు.

కథ చదివిన రామం నరాలు వేడెక్కిపోయాయి. వివేకం నశించింది. కిటికీలోంచి పెరట్లోకి చూశాడు.

రాగిణి మొక్కలకు నీళ్ళు పోస్తోంది. మోకాళ్ళ పై వరకు చీర దోపుకుంది. నీరెండలో ఆమెకాళ్ళు బంగారు ఛాయతో మెరుస్తున్నాయి. పమిట జారి వుంది.రామం ఇంతకు ముందుచూడని సౌందర్యం ఎదుట బడి ముగ్ధుణ్ణి చేసింది. ఉన్మత్తంగా రామం తన గదిలోంచి బయటకు వచ్చి ఆమెను సమీపించబోయాడు. తనవైపు వస్తున్న రామం చూపులు ఆమెను భయపెట్టాయి. ఆమె ఒక్క గంతులో ఇంటిలోకి పోయి గదియ వేసుకుంది. రామం హతాశుడై వెనక్కు మరలాడు. ఆ రాత్రంతా తన తొందరపాటును నిందించుకున్నాడు. మరో వారం రోజులైనా రాగిణి అతని కంటబడలేదు.

ఒకరోజు రామం మధుమూర్తి గదికి వెళ్ళాడు. మధుమూర్తి మధువు సేవించడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుని కార్యక్రమం ప్రారంభించబోతున్నాడు. రామంరాక అతనికి మరింత ఉత్సాహాన్నిచ్చింది. మరో గ్లాసులో విస్కీ సోడాపోసి రామానికందించాడు. రామం కాదనలేకపోయాడు. ఓ కొత్త సాహసం, అవగాహన రామంలో పురి విప్పుకుంటున్నట్లుంది. మంటగా, మత్తుగా జీవితానికి ఓ కొత్త రుచి చూపిస్తూ గొంతులోకి జారింది మధువు. ఆ తర్వాత మరో గ్లాసు! మొదటిది మొదలు పెట్టడం కష్టం,ఆ తర్వాత ఆపడం కష్టం.

రామం తను చేసిన సాహసం, అంతలోనే ఎదురైన పరాభవం, నిరాశా మధుమూర్తికి చెప్పాడు. మధుమూర్తి రామానికి ధైర్యం చెప్పాడు. "ఫలితం కన్నా ప్రయత్నం గొప్పది. ఏ ఆడదీ తనకు తానుగా వచ్చి నీ వళ్ళో వాలదు. ప్రయత్నం మానకు.ఆమె నీకు తప్పక వశమౌతుంది. ఇది ప్రకృతి సహజం. మనం కట్టుకున్న నాగరికత అడ్డు తెరలుజారిపడిపోతాయి. జీవితంలో ఆనందమంతా కలిసి 'ఎక్స్' అనుకుంటే ఆ 'ఎక్స్' ఈజీక్వల్ టు 'సెక్స్' అని సమాధానం వస్తుంది. ఇది మధుమూర్తి మతిలేని సిద్ధాంతం కాదు. నీ చుట్టూ చూడు. ప్రపంచం అంతా అదే ఘోషిస్తూంది. మకు సాగిపో! విజయం నీది!" మధుర్తి ఉత్సాహంగా సాగనంపాడు రామాన్ని.

రామం ఊగుతూ, తూగుతూ నగర వీధుల్లో నడుస్తూన్నాడు. దీపాల కాంతిలో వీధులు కళకళలాడుతున్నాయి. ఆ వెలుగులో సినిమా పోస్టర్‌లలో చిత్రాలు కోరికల కోరల్లా గుచ్చుతున్నాయి. అర్ధనగ్న జఘనుల వొంపులువింత, వింత కోణాల్లో దర్శనమిస్తున్నాయి. స్త్రీ పురుషుల కౌగిళుల రహస్యాలను వివరించే భంగిమలు, మరో ప్రక్క నుంచి వారి పరిష్వంగాలలో నలిగిన గులాబీల, మల్లెల మూలుగుల కలస్వనాలు వినిపిస్తూ గీతాలు. కసి, కసిగా రాసిన గీతాలు. వాటికి భాష్యం చెప్పే సంగీతాలు! మహాకవుల కలాల్లోంచి, మహానుభావుల గళాల్లోంచి వెలువడుతున్న వింత సందేశాలు. యువతకు మార్గదర్శకాలు. సర్కారు వారి సమ్మతిని, సెన్సార్‌వారి ఆమోదం, ఆశీర్వాదాలతో దారికి ఇటూ, అటూ ఆడియో, విజ్యు అల్ సెక్స్ ఎడ్యుకేషన్!

ఒక్కొక్క చిత్రం ఒక్కొక్క పెగ్.
ఒక్కొక్క పాట ఒక్కొక్క ఊపు!

ఇప్పుడు తెలిసింది రామానికి తన చుట్టూ ప్రపంచం ఎటువెళ్ళమని హెచ్చరిస్తోందో. ఆ రాత్రి ఇంటికి చేరిన రామం కొత్త మనిషి!

అతడిని ఇన్నాళ్ళూ పీడించిన శంకలూ, భయాలు పటాపంచలైపోయాయి. తనక్కావలిసింది, తను చేయవలసింది దృఢంగా నిశ్చయించుకున్నాడు. రామానికి రాగిణి కావాలి. ఇంకా నిజాయితీగా, పచ్చిగా చెప్పాలంటే రామానికి ఓ స్త్రీ కావాలి! అతని మనసు మీద, శరీరం మీద పడుతున్న ఒత్తిడిని ఇక భరించలేదు.

'రామానికా, ఇంత దారుణమైన ఆలోచనా' అని అతని అంతరాత్మ ఎక్కడో మూలిగింది. ఈ రామం దేవుడు కాదు. ఓ వంద త్రిశూలాలు గుచ్చుకుంటుంటే భరించగల ధీరుడు కాదు రామం. పత్రికలు, సినిమాలు, పాటలు పిచ్చెక్కిస్తుంటే నిలబడలేదురామం. రామం వాటి బరువుకి కూలి పోయాడు.

ఆ రాత్రంతా రామానికి నిద్రలేదు. రాత్రంతా సిగరెట్లు కాలుస్తూ కూర్చున్నాడు. ఓరాత్రివేళ ఇంటివాళ్ళ వాటా నుండి ఏవో వాదనలూ, ఘర్షణలూ వినిపిస్తున్నాయి. మధ్యమధ్యఇంటావిడ ఏడుపూ, మధ్య, మధ్య రాగిణి వెక్కి, వెక్కి ఏడవడం స్పష్టంగా వినిపించింది. ఎప్పుడూ ప్రశాంతంగా వుండే ఈ ఇంట్లో యివాళ యింత రాద్ధాంతం, ఏడుపులూ ఎందుకో రామానికి అర్థం కాలేదు.అలా ఆలోచనలతో ఎప్పటికో రామానికి నిద్ర పట్టింది.

ఎవరివో అరుపులకి రామం ఉలిక్కిపడి లేచాడు. తెల తెలవారుతూంది.ఇంటావిడ గొంతు చించుకు అరుస్తోంది. ''అమ్మాయి నూతిలోపడింది బాబూ. రండి నాయనా, రక్షించండి'' ఆమె అరుపులు రామం గుండెలను చీల్చినట్టయింది. లేచి ఒక్క దుముకులో పెరట్లోకి వెళ్ళాడు. 'రాగిణి నూతిలో పడింది బాబూ, రక్షించు నాయనా, నీ కాళ్ళు పట్టుఖుంటాను!" ఆమె మాటలు పూర్తవకుండానే రామం వెళ్ళి నూతిలోకి దూకాడు.

రాగిణి అప్పటికే మునకలువేస్తూంది. రామం, నూతి ఒరలకి కాళ్ళుతొక్కి పెట్టి రాగిణిని బలంగా ఎత్తి బుజాన వేసుకున్నాడు. ఇంతలో చుట్టుపక్కలవాళ్ళు చేరి నూతిలోకి నిచ్చెన దింపారు. జారిపోతున్న ఆమెను బలంగా అదిమి పట్టుకుని రామం పైకి వచ్చాడు. రాగిణికి ప్రథమ చికిత్స చేశారు. బ్రతికే వుంది. అక్కడకు చేరిన జనం రామంచూపిన చొరవకూ, త్యాగానికీ వేనోళ్ళ ప్రశంసించారు. మరి కాసేపటికి రాగిణిని ఆసుపత్రికి తీసుకెళ్ళారు. రామంకూడా వెళ్ళాడు.

రామం మర్నాడుదయం మళ్ళీ రాగిణిని చూడ్డానికి ఆసుపత్రికి వెళ్ళాడు. కాని రాగిణిని మరోవార్డుకు మార్చారనీ,ఎవరూ ఇప్పుడామెను చూడకూడదని చెప్పారు. రామం, విషయం అర్థంకాక ఇంటికి తిరిగి వెళ్ళబోతుంటే రాగిణి తల్లి ఎదురైంది. రామాన్ని పక్కగా తీసుకెళ్ళి గుడ్ల నీరు కుక్కుకుంటూ చెప్పింది. "అందరూ నీ లాంటి మంచి వాళ్ళే వుంటారా బాబూ! నీ ముందర ఆ గదిలో ఓ పోకిరి వెధవ దిగాడు. వయసులో వున్నపిల్ల ! ఏం మాయమాటలు చెప్పాడో ఏమో దాని జీవితం కాస్తా నాశనం చేశాడు. అది నెల తప్పిందని మొన్న రాత్రే తెలిసింది. మేం తిట్టి పోశామనీ ఈ అఘాయిత్యం తల పెట్టింది. ఆ గర్భం కాస్తా పోయింది. పీడ విరగడైంది. అదీ మన మంచికే. మనిషంటూ దక్కింది. నీ మేలు జన్మలో మరిచిపోం బాబూ' అని వెళ్ళిపోబోతూ వెనక్కు తిరిగి పొంగివస్తూన్న దుఃఖాన్ని ఆపుకుంటూ అంది. 'బతికిందని సంతోషమేగాని, ఇక ఈ జన్మలో దాని పెళ్ళవుతుందా? మా పరువు, మర్యాదా గంగలో కలిశాక మేం బతికేం లాభం నాయనా" అని కళ్ళు ఒత్తుకుంటూ వెళ్ళిపోయింది.

ఈ వార్త విన్న రామం శిలలా మారిపోయాడు. కొద్ది క్షణాల వరకు అతనికి చైతన్యం రాలేదు. "ఎవడో దుర్మార్గుడు రాగిణి జీవితంతో ఆడుకుని వెళ్ళిపోయాడా! వాణ్ణి హతమార్చాలి!" రామం ఆవేశంతోకంపించి పోతూ గదికి చేరుకున్నాడు.'అయినా ముద్దరాలనుకున్నరాగిణి ఇంత నాటక మాడిందా? తల్లి దండ్రుల నింత బాధ పెట్టిందా? ఛీ!' రామం తలలో నరాలు తెగిపోతున్నట్టనిపించింది. గదిలో ఒక్కసారి కుప్పగా కూలిపోయాడు రామం.

మరి కొద్ది నిముషాలకి తేరుకున్నాడు. ఆవేశం తగ్గింది. ఆలోచన మొదలైంది. ఎవరో రాగిణిని మోసం చేశారని ఎందుకూ ఉద్రేకపడటం? తను చేయబోయిందీ, చేయాలనుకున్నదీ అదేగా? ఆ పాపం తనకి చుట్టుకోకపోవటం కేవలం యాదృచ్ఛికం. ఏ పరిసరాలు తనని రెచ్చగొట్టాయో, వాటి ప్రభావానికి రాగిణి, ఆమె ప్రియుడూ లొంగిపోయారు.పురుషాధిక్య సమాజం కనుక ముందుగా రాగిణి జీవితం బలైపోయింది. కాని పురుషుడూదీనికి ఎప్పుడో మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ఈ దిగజారిపోయే విలువలని రక్షించే సంస్కర్త ఎవరూ మన మధ్యలేదు!

యువత అంతా ఈ పాకుడు మెట్ల మీద నిలుచుంది. ఎవరికి వారే అప్రమత్తులై,ఆత్మశక్తితో గట్టు చేరాలి! లేదా, యీ జారుడు మెట్ల మీద నుండి ఎంత అధోగతి పాలవుతామో ఎవరికి తెలుసు?

రాగిణి ప్రాణం నిలబెట్టాడు. మరి ఆమెజీవితాన్ని కూడా నిలబెట్టగలడా? రామం తనని తను ప్రశ్నించుకున్నాడు. అంతటి సాహసం చేయగలిగినవాడే తిరిగి ఆమె ముఖం చూడగలడు. అంత "వరకు ఆమెకు దూరంగా వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నాడు.

రామం గది ఖాళీ చేసి వెళ్ళిపోయాడు. ◆

## చిత్రణ

గుట్ట బోడితలమీద మొలిచిన చెట్టు పోచల్లా
బుర్రలో మరుగుజ్జు కదలికలు.
మగత సా[illegible]కడుపులో కాళ్లూ చేతులూ ముడేసుకుని
మౌనావధా: చేస్తున్న నయన శిశువులు.
ఆకాశం పొదుగును చేతనైనంత పిండుకుని
చుక్కలు చుక్కలుగా బతుకుతున్న స్తన్యజీవులు.
పగిలిన అద్దంలో ముక్కలుగా పరుచుకున్న ప్రతిబింబం
వేళ్లనాళాల్లోంచి పిచ్చిరంగులు పుక్కిలించి నట్టుంది.
మృగాల సంతలో ఎలుగ్గొడ్లు వెల్లకిలా పడుకుని
ఎగిరెగిరి పడుతున్నట్టుంది.
వేరును భూమి పొరలో పాతిపెట్టి
వృక్షం మోకాళ్లమీద కవాతు చేస్తున్నట్టుంది.
అరాజకం అంగుళీచ్ఛాయలో అరికాళ్లూ ముఖాలూ
ప్రత్యేక వాహనాలమీద ఊరేగుతున్నట్టుంది.
అదేమిటో ఆ అక్షరాలు కాగితం నేలమీద
అరంగుళం పైన ఈదుతున్నాయి నగ్నంగా.
మట్టిమీదికి దిగితే వాటి ఒంటి చుట్టూ
మర్యాదల దుస్తులు మొలుస్తాయని భయమా?
విచ్ఛిత్తికి దారితీసే వికృతి స్వచ్ఛమైన ఆకృతి కాదు.
సమ దర్శనం లోపించిన ప్రకృతి సమగ్రసృష్టి అనిపించుకోదు.
ఉన్మాదం సీసాలో దింపి బిరడా బిగించిన
మూడుతలల భూతం కాదు జీవితం.
అగాధ స్వప్నం సాచే లోయల బాహువుల్లో
అర్థరహితంగా మూల్గే ఆలాపన కాదు జీవితం.
రెండు గట్లనూ నీటి కౌగిట్లో పొదుగుకుని
దివారాత్రులు సాగిపోయే ప్రవాహం జీవితం.
చలి కోస్తున్నప్పుడు అలల దుప్పట్లు కప్పుకుని
ఎండ కాస్తున్నప్పుడు నురగల గొడుగులు పట్టుకుని
లయలా పయనించే ప్రవాహాన్ని చిత్రించు –
అదే జీవితమయిపోతుంది అక్షరాలా.

– డా. సి.నారాయణరెడ్డి

### ◇ పార్ట్‌టైమ్..

ఒకామె ఫ్యాన్సీ షాపు యజమానితో కంప్లెయింట్ చేస్తోంది:
"గాజులు సెలెక్ట్ చేసుకుని తొడగమంటే అరచేతులు, మోచేతులు, భుజాల దాకా తాకుతాడేమిటి మీ కుర్రాడు?"
"సారీ మేడమ్... మా వాడు పార్ట్‌టైమ్ టైపిస్ట్. చకచకా వేళ్ళు కదిలించడం అలవాటై పోయింది... సారీ సారీ...!" అన్నాడు యజమాని.

# CALL INDIA NOW !0.59¢/MINUTE TO ANY NUMBER

**0.59¢/MINUTE (WEEKENDS) 0.59¢/MINUTE**

* Do you call India mostly weekends ?
* Do you pay more than $125.00 more or less/month on India calls ?
* Are you paying more than 0.59¢/Minute to India ?

Hai! No Need to change your current carrier!
Hai! No telephone required and 6 second billing

>>>>>>>>>If the answer is **YES !** <<<<<<<

This is the right time for you to call us and learn how you can save money on India calls with our **SURESAVER** Pre paid calling card. For More details,

PLEASE CALL: **Srinivas Polavarapu at : 201-882-9083**

# MEDICAL COLLEGE SEATS

**ADMISSIONS ARE OPEN !!!!!**

Admissions are open for the 6 (SIX) year BS/MD program in KHATMANDU/NEPAL

(BS/MD DEGREE WILL BE AWARDED BY KHATMANDU UNIVERSITY, NEPAL on successful completion of the program.)

**ACADEMIC CRITERIA:** In India : 10+2(Intermediate) In USA : High School

Please call : **Srinivas Polavarapu at : 201-882-9083**

# OWN YOUR OWN BUSINESS

**If you have the interest in business and money to invest, at the same time when you don't have the time to look after or experience to run, our expertise will help you manage your business. Please give us a call to find out more details about lines available with us and about our "CONTRACT CAPITAL MANAGEMENT SERVICES". If you are not ready to invest, you can give us dollars againest our Indian Rupees or Properties in India.**

**Estd.1988**

**PACIFIC CONTRACTS, INC.**

Manufacturers, Importers/Exporters, Wholesale Distributors
434 Ridgedale Ave #11-108, East Hanover, NJ 07936 USA
PHONE: 201-882-9083 FAX: 201-882-4286

# US Telugus keep in touch

By CK

It is heartening to see non-resident Telugus in the United States are taking active interest to promote culture and art in their home State.

Sonti Foundation of Chicago and Usha Kidambi Foundation of New Jersey have asked the Vamsee Art Theatres International of Hyderabad to conduct a classical music programme on their behalf while the Telugu Kala Samithi of New Jersey have been arranging Telugu drama programmes with the cooperation of the Vamsee Art Theatres.

The programme of mythological dramas held on September 21 at Ravindra Bharati by Vamsee Art Theatres was an experiment aimed at providing a variety as explained by Vamsee Ramaraju, founder-chairman of the Vamsee Cultural and Education Trust and the Vamsee Art Theatres International.

It was a presentation of three scenes from three popular Telugu mythological plays, each one a famous episode in itself very much looked forward to by pauranic Telugu drama enthusiasts.

The first one was a *Mayasabha* monologue from the plaay *Kurukshetra*, written by Tirupathi Venkata Kavulu. B Narayana Rao as Duryodhan delivered his quick-fire lines with the appropriate modulations.

The next was the *Krishna-Karna Samvadam* from the same play, in which Krishna tries to persuade Karna, the sheet anchor



The play Daiwasasanam presented by Vamsee Art Theatres

DECCAN CHRONICLE, FRIDAY, SEPTEMBER 23, 1994

of the Kaurava Army and the most trusted supporter by Duryodhana, to the side of Pandavas by tempting him with inducements like making him the king and even suggesting that he could share Panchali with the other five Pandavas.

But Karna, a steadfast friend of Duryodhana, spurns Krishna's offer and opts to stay with his trusting benefactor and refuses to cross sides. B Kanakambaram as Krishna rendered his verses with a good impact while Warrier as Karna did justice to his role.

The last and the most appealing one was the *Kati Seenu* (scene at the burial ground) from the immortal play, *Satya Harischandra* by K Venkatarao. This touching scene is a compulsive tearjerker every time it is witnessed and Venkatarao measured upto the demanding role showing admirable understanding.

His rendering of the memorable verses like *Kalavariyindla* describing the dark night, *Kabolunidi* describing the corpses burning in the ghat, *Mayameyajagambe*, a household verse on the same theme, *Itchotanekada Satkavindruni* and others was touching. The play was written by the late Balijepalli Lakshmikantha Kavi but the late Jashua is credited with having written some verses with the same brilliant poetic excellence as his illustrious predecessor.

Vamsee R Ramakrishna said that the organisation had been presenting these plays from February 1993 without any interruption and the 18 plays presented so far are equally divided between pauranic and social. While the pauranic plays included famous ones like *Srikrishna Tulabharam*, *Sakkubai*, *Srinivasa Kalyanam*, *Rayabaram* and others, the social genre included *Kamayanam*, *Trivarna Patakam*, *Sandhya-Chhaya* and *Aswathama Hatah*.

The montly music programmes which started from September 1993 included those of seniors like Hyderabad Sisters, Malati Padmanabha Rao, Hyderabad Brothers (Raghavachari and Seshachari) and Kalluri Muralikrishna among others. Juniors like Lavanyalata and Nityasri Santhoshi were also featured with a view to encouraging young talent. Vamsee has also introduced a yearly season ticket scheme so as to encourage the habit of viewing dramas and other cultural programmes only on buying tickets.


## Send Flowers to Hyderabad in India

Do you want to express your Love, Well wishes, etc., to your dear ones in Hyderabad?

We are glad to offer this service starting at just $19.99. You can send Flower bouquets, Cakes, Fruit baskets, etc through us.

**The Service Include:**

* Delivery of fresh flowers bouquet, etc to your dear ones on date specified by you.
* Discount rates for occasions like New Year, Deewali, Dushera, etc .....
* 100% customer satisfaction guarenteed. Complete refund if you are not satisfied.

**How To Order:**

* To place an order, please call us at (317)453-3872. If no answer, leave a message.
* Make sure that your order reaches us atleast 4 days in advance.
* Payment is in the form of personal checks made out to "Mahesh Bagade".
* If you have access to email, you can send queries to "bz340@po.cwru.edu".

**Our Address:**

* Heart To Heart Services :: 420, Rainbow Circle :: Kokomo, IN 46902 :: (317)453-3872

# CULTURAL PRIDE

**- V.R. Penta, Mahwah, NJ**

(Sri Venkata Ramarao Penta sent the following extracts from various sources describibg Indian contributions to science and mathematics. This information is intended to show that Indian culture is as great as that of so called advanced countries like US, UK, Germany, and Japan.
Historically India made several contributions to the world. Today, our doctors, engineers and other scientists continue to contribute to the knowledge. They occupy high positions and bear the testimony of our great cultural heritage. Also, we should be proud of some of our students who are very bright in the schools and universities.)

## WORLD's FIRST UNIVERSITIES

Around 700 B.C. there existed a giant university at Taxila(Takshashila) located in the Northwest region of India. Not only Indians but students from as far as Babylonia, Greece, Syria, Arabia and China came to study. A wide range of subjects were taught by experienced masters, including Vedas, language, grammer, philosophy, medicine, surgery, archery, politics, warfare, astronomy, astrology, accounts, commerce, futurology, documentation, occult, music, dance, the art of discovering the hidden treasures, etc..

University of Nalanda functioned from 500 A.D. to 1300 A.D. until it was destroyed by invaders.

Faculties and facilities: Experts from Japan, China, Korea and other lands came to copy and study the hand-written manuscripts of important knowledge. The 300 lecture halls with stone benches for sitting, laboratories and other facilities were available.

## MATHEMATICS

### Numbers and Pre-mechanical Calculating

From the beginning of human interaction, tools have been devised to aid in the process of calculating, record keeping and information sharing. At some point it became useful and necessary for humans to communicate numbers. How many? How big? How much? How far? How long? How often? Thousands of years passed before a really simple way of expressing numbers was developed.

India: A new number system, with a concept of place-value notation the ZERO and DECIMAL FRACTIONS originated in INDIA and reached the Islamic World in the 8th century.

From the new numerals, 1 2 3 4 5 6 7 8 9 and 0 (originated in India) called Hindu-Arabic numerals, travelled to the West reaching Europe around the year 1000 AD. Thus the ten symbols which we call numerals are now a universal language used globally by all people to process and record quanitity. They are abstract and portable, simple to learn and use, re-combinable and recognisable whatever the style of presentation or typeface.
(From IBM Corp., Armonk, NY)

### The Zero Concept

The world owes much to Indian mathemetics, which (knowledge) was conveyed to the Arab and Greek worlds. The concept of ZERO (SUNYA), abstract concept of numbers, algebra, the decimal system, all
owe their origin to the ancient Hindus.
(Abstract from an Introduction to Hinduism)

The Hindus developed the concept of zero independently, though the Maya Indians of Central America are believed to have invented the concept of Zero. The idea was spread from India and was adopted in Europe during the late 1400s. The word ZERO probably came from Ziphirum, a Latinized form of the Arabic word SIFR. Sifr is a translation of the Hindu word Sunya, which means void or empty.
(From the World Book Encyclopedia)

Zero-the most powerful mathematical tool:
It is impossible to imagine computers without the invention of zero, because they are based on the Binary system that uses 1 and 0. India has been recognized as the country which invented the zero. The earlier recorded date, an inscription of Zero on Sankheda copper plate was found in Gujarat, India 585-586 A.D. In Brahma-Phuta-Sidhanta of BrahmaGupta (7th century AD) the zero is lucidly explained which was rendered into Arabic books around 770 A.D. From these it was carried to Europe in the 8th century A.D. However the concept of zero is referred to as SHUNYA in the early Sanscrit texts and explained in the Pingala's Chandah Sutra of the 2nd century.

### The Decimal System

This is also called the Hindu Arbic System. It was developed by Hindu mathematecians in India more than 2,000 years ago. Arabs learned this system after conquering parts of India in 700 AD. They spread the knowledge of the system throughout their empire including the Middle East, Northern Africa and Spain. (World Book Encyclopedia)

The decimal system had flourished in India 100 BC. It was India that gave us the ingenious methods of expressing all numbers by means of ten symbols (decimal system) a profound and important idea which appears so simple .. but its very simplicity, the great ease which it has lent to all computations, puts our arithmatic in the first rank of useful inventions.

### Pythagoras or Baudhayana Theorem

The so called Pythogaras Theorem- The sqare on the hypotenuse of a right-angled triangle equals the sum of the square of the two sides, was worked out hundred years earlier by the Indian mathematicians Boudhayana in Boudhayana

Sulabha Sutra, a treatise dated 6th century B.C. He describes: "The area produced by the diagonal of a rectangle is equal to the sum of areas produced by it on two sides."

**SCIENCE**

In science too, the debt of europe to India has been considerable. There is in the first place, the great fact that Indians invented the numerical figures used all over the world. The influence of the decimal system not only on mathematics but also on the progress of civilization in general, can hardly be overestimated. During the eigth and ninth centuries the Indians became the teachers in arithmatics and algebra of the Arabs and through them of the nations of the west. Thus, though we call the latter science by an Arab name it is a gift that we all owe to India.
- By Prof. A.A. Macdonell

**Discovery of the Law of Gravity**

The law of gravity was known to the ancient Indian astronomer Bhaskaracharya. In this "Surya siddhanta" he notes objects fall on the earth due to a force of attraction by the earth. Therefore, the earth, the planets, constellations, moon and sun are held in orbit due to the attraction. It was not until 1687 (1200 years later), that Sir Isaac Newton discovered (rediscovered) the law of gravity.

**Discoveries in Astronomy**

Indian astronomers have been mapping the skies for more than 3500 years. Their discoveries are phenominal.

1000 years before Copernicus: Copernicus published his theory of revolution of the earth in 1543 A.D. A thousand years before him, Aryabhatta in 5th century stated that the earth revolves round the sun in these specific words. "Just as a person travelling in a boat feels that the trees on the bank are moving, people on the earth feel that the sun is moving" In this treatise "Aryabhateeam" he clearly states that the earth is round, it rotates on its axis, orbits the sun and is suspended in space, and explains that Lunar and Solar eclipses occur by the interplay of the shadows of the sun, the moon and the earth.

**Measurement of time**

In "Sury siddhanta" Bhaskaracharya calculates the time taken for the earth to orbit the sun to 9 decimal places.
Bhaskaracharya: 365.258756484
Modern accepted measurement: 365.2596

Between Bhaskaracharya's ancient measurement 1500 years ago and the modern measurement, the difference is only 0.00085 days (only 0.0002%)

**Medicine and surgery**

The surgery of the ancient Indian pysicians was bold and skillful. They conducted amputation, practiced lithotomy, performed operations in the abdomen and uterus, cured hernia Fistula and piles, and set broken bones and dislocations. A special branch of surgery was developed to rhinoplasty or operation for improving deformed ears, noses and forming new ones, which european surgeons have now borrowed, the ancient Indian surgeons also mention a cure for neuralgia.
- Sir William Hunter

**India Developed Medicine Before 1000 BC**

The fourth book of Vedic literature, the Atharva Veda contains passages devoted to medicine. It gave birth to Ayurveda traditional system of Indian medicine which means "The science of long life". It aims to cure disease protect health and prolong life through natural herbs. Ayurveda developed between 1000 B.C. to 500 B.C. almost 3000 years ago and so comprehensive is the system that it is still used today.

**Charaka, the World's First Physician**

Well before Hippocrates (460-377 B.C.), the Greek physician was born, Maharshi Charaka had written a "Handbook of a physician". It deals with the anatomy of the human body, notes on pathology, diagnosis, treatment of various diseases and recipes for remedies. He is said to have known the charecteristics of over 100000 different herbs.

**125 Types of Surgical Instruments**

The Hindus(Indians) were so advanced in surgery that their instruments could cut a hair longitudinally. - Mrs. Plunket

Shusruta worked with 125 kinds of surgical instruments which included scalpels, lancets, needles, rectal speculams etc.
Charaka describes the functions of the heart and the circulatory system 2000 years before the English physician Dr. Harvey who is said to have discovered the system in the 16th century in Europe.

(From the booklets supplied at the Festival of India Exhibition held in June 1991 at Edison, New Jersey).

* * *



"I'm sorry, you'll have to wait...Our computer is down."

# LOW-TECH, BUT RICH!

- Murty P. Bhavaraju
Parsippany, NJ

"Wish I had this when I was a kid," I thought after installing the CD-ROM and the sound card on my PC at home and played with the encyclopedia. It was a great educational tool with color pictures, video, and stereo sound. No doubt, this is hi-tech!

After turning off the PC, my thoughts went back in time to my childhood days and the education process then. Because of problems with the local elementary school, I stayed home with private tutoring to complete up to fifth grade. The teacher was a draftsman in the university applied physics lab and he loved teaching children. He used the traditional text books, but went beyond them. He narrated interesting true-life stories. He took me to the town for practical demonstration on making pottery, weaving baskets, growing rice, repairing bicycles, and brick-laying using lime mortar for house construction. I learnt much more than the basic math and science. The learning wasn't hi-tech, but certainly very valuable.

Thoughts continued further to the period I was between ages 10 and 12. TV and computers were not around. I spent this period with my grandfather when my father was in UK and could not take our big family with him. I studied in a school in Rajahmundry. (When my children were young, I told them that in Rajahmundry I used to walk to the school two miles each way barefoot in ten inches of snow, uphill both ways).

Being the oldest grandson, I received a special treatment from my grandfather. Grandparents are special in the sense that they show less authority, spoil you a little, but provide a valuable link to our roots. In contrast, the parents show some authority to discipline you and they have less time to talk philosophy. My story proves that a grandparent could be a valuable asset. Don't ignore grandparents wherever they are, living with you in the same house, in the same town, or far away.

Coming back to my story, my grandfather made me responsible for many little jobs around the house (we call it authority and accountability in the corporate world today). I used to accompany him when he visited his patients at their houses in the morning (he was an old time doctor). He chatted with patients whether he visited them or they visited him in his clinic. He introduced me to his patients and other important friends too, and used to praise me a lot.

I used to accompany my grandfather on his morning walks too. These appear like simple fun activities, but what was significant was the interaction we used to have. He shared his life's experiences with me. He told me with excitement about his friends like Sri Adavi Bapiraju and Sri Viswanatha Satyannarayana. He described the books he read by famous Indian and English philosophers (but he didn't believe in the ritual of going to the temple for praying).

He described the great musicians from both Hindustani and Carnatic schools. Saturday nights, he made me listen to the All India Radio national programs given by these musicians. Today after 40 years, my thorough enjoyment of both Hindustani and Carnatic classical music must have something to do with the childhood exposure.

My grandfather was a writer, a hobby which he acquired from his father who was a poet in Telugu. This gave me an exposure to Telugu literature also. (Perhaps too much exposure! At 12, I wanted to publish a magazine and contacted a press and a magazine shop for distribution. The two gentlemen didn't laugh at me, but tactfully discouraged me from the idea. Eventually my wish was fulfilled, when I published a manuscript magazine during the summer holidays for five years while I was in college).

I continued my visits to my grandfather during the summer vacations as I grew up and went to Engineering college. We had many interesting conversations about people, problems, and solutions. In the beginning he hesitated to talk about these issues, but he rationalized that I should be exposed to the realities of life as I grew up.

You are probably thinking that I got too much exposure to serious issues too early in life. Perhaps it was true. But I didn't miss any childhood. I played outdoor like other kids. I went to cinemas. I joked and laughed a lot (still do). I had friends (limited, but good). I day dreamed a lot.

In short, the learning process wasn't exactly hi-tech for my generation, but it was very rich. This was possible because of our cultural heritage which involved grandparents and other close families in bringing up children.

* * *



# అమెరికాలో తెలుగు భాషాపోషణ

పెమ్మరాజు వేణుగోపాలరావు (అట్లాంటా, యు.ఎస్.ఎ.)

(గత అక్టోబరు 7,8,9 తేదీలలో విజయవాడలో నవ్య సాహితీ సమితి ఆధ్వర్యంలో అఖిల భారత తెలుగు రచయితల సమ్మేళనం జరిగింది. ఆ సందర్భంలో వెలువడిన ప్రత్యేక సంచికలో ప్రచురించబడిన సమీక్షాపూర్వక వ్యాసం ఇది. నవ్య సాహితీ సమితి వారి అనుమతితో కొద్ది సవరణలతో ఉత్తర అమెరికా వాసుల సౌకర్యార్థం దీన్ని పునర్ముద్రిస్తున్నాము – ఎడిటర్)

ప్రవాసాంధ్రులు ఎక్కడున్నా తమ భాషా సంస్కృతులని మరచిపోరు అన్నమాట వాస్తవం. ఆంధ్రదేశపు సరిహద్దులు దాటి భారతదేశంలో ఇతర రాష్ట్రాలలో స్థిరపడిన ఆంధ్రుల జీవిత కార్యక్రమాలని పరిశీలిస్తే ఈ మాట తేటతెల్లమవుతుంది. పదివేలు మైళ్లు వెళ్లి స్థిరపడిన అమెరికాలో ఆంధ్రులుకూడా తెలుగుదనం పోగొట్టుకోలేదు. సరికదా తెలుగు భాష, సంస్కృతులపై మమకారం ఏమాత్రం తగ్గించుకోలేదు. అంటే ప్రతి యింట అమెరికాలో తెలుగుపూదండలు తోరణాలుగా వేలాడుతున్నాయని కాదు. చాలమంది కుటుంబాలలో తెలుగు మాట్లాడడమే అరుదు. పిల్లలు, ఏదో పట్టుపలున్న తల్లిదండ్రులుంటే తప్ప, తెలుగు భాష ముక్కు మొహం తెలియని వారనే చెప్పాలి. చాలా చిన్న వయస్సులో యింటి గడపదాటి వెళ్లని రోజుల్లో నేర్చుకున్న తెలుగు ముక్కలు తప్ప, పెద్దయిన తర్వాత వాళ్ల వాడుక భాష యింగ్లీషే.

ఇంక భాషాభిమానం ఎవరిలో ఉంది అంటే పెద్దవారిలో, వయసు ముదిరి పెద్దవుతున్న వారిలో. 1960 లలో వచ్చి స్థిరపడినవారు 1970 లనాటికి కొంచం ఈ భాషా సంస్కృతుల పోషణకై ఆలోచనలు ప్రారంభించారు. 1971 లో ప్రారంభమయి అయిదు సంవత్సరాలపాటు నేను, గవరసాన సత్యనారాయణ, పరిమి కృష్ణయ్య, రావిపూడి సుబ్బారావు – నలుగురం కలిసి నడిపిన ``తెలుగు భాషా పత్రిక'' ఇటువంటి కృషికి నాంది పలికింది. ఈ పత్రిక మొదట్లో వ్రాత పత్రిక గా ప్రారంభమయి, తర్వాత మద్రాసులో యమ్. శేషాచలం కంపెనీ వారి (ముఖ్యంగా యమ్.యన్.రావు గారి) సహాయంతో అచ్చువేయబడింది. ఇందులో రచనలు చాలవరకు శాస్త్రీయవిజ్ఞానం సరఫరా చేయటానికి. తెలుగు భాషలోకి ప్రపంచంలోని ఆధునిక విజ్ఞానం అంతా దిగుమతి చెయ్యాలని ఈ రచయితల ఆశ. ఈ పత్రికలో రచనలు ప్రారంభించినవారు ఇంకా ఇప్పటికీ తెలుగులో రాస్తున్నారు, భాషా సేవ చేస్తున్నారు. ఇందులో కొందరు పుస్తకాలు రాసి ప్రచురించారు కూడా. తెలుగులో రచనాభిలాష వీరికి తెలుగు భాషాపత్రిక కలిగించిందని కాదు. వీరికి ఈ సరదా, అభిమానం, ఉత్సాహం పుట్టుకతోనే వచ్చి వుండాలి.

సుమారు 1977-82 లమధ్య ``తెలుగు అమెరికా'' అని 'వార్తాపత్రిక' ఒకటి చికాగోనుంచి దండమూడి రామమోహనరావు నడిపించారు.వీరికి ఇండియానుంచి పురాణం సుబ్రహ్మణ్యశర్మగారు సహాయంచేశారు. ఈ పత్రికలో వార్తలే కాకుండా ఆంధ్రదేశంలో రచయితల రచనలు కూడా ప్రచురితమయ్యేవి. కొన్ని మంచి రచనలు ఈ పత్రిక మూలంగా అమెరికా ఆంధ్రులకి అందాయి అనవచ్చును. ఇండియాలో ఉన్నరోజుల్లో ఆంధ్రజ్యోతి లాంటి వారపత్రికలు చదువుకునే అలవాటున్నవారికి ఈ పత్రిక కొంత స్వదేశపుసరుకు సరఫరా చేసింది. అమెరికా ఆంధ్రుల రచనలెక్కువగా కనపడవు ఈ పాతసంచికలు తిరగేస్తే. వ్రాతలిపి, అచ్చులిపి కలిపి తయారు చేసిన పత్రిక ఇది.

చికాగో తెలుగు సంఘంవారు నడుపుతున్న ``తెలుగు వెలుగు'' అనే మాసపత్రిక వి.ఆర్.వేలూరి గారి సంపాదకత్వంలో నడచిన రోజుల్లో(1983-1985) సాహిత్య సేవ బాగా చేసిందని చెప్పాలి. ప్రఖ్యాత తెలుగు రచయితలగురించి చాలా రచనలు వచ్చాయి ఇందులో. అమెరికా ఆంధ్రుల ఒరిజినల్ రచనలు ప్రచురిత మయ్యాయి.

ప్రస్తుతం ప్రతిపెద్ద మహానగరంలోనూ తెలుగు కమ్యూనిటీ ఆర్గనైజేషన్ల ప్రోత్సాహంతో పత్రికలు నడుస్తున్నాయి. హ్యూస్టన్‌లో ``మధురవాణి'', సాన్‌ఫ్రాన్సిస్కో ప్రాంతంలో ``లహరి'', న్యూజెర్సీలో ``తెలుగు జ్యోతి'',అట్లాంటాలో ``మనవూరి మాట'' ఈ తరహాకి చేరినవే. 1976-81 లమధ్య వంగూరి చిట్టెంరాజు గారి సంపాదకత్వంలో తెలుగు భాషకి, తెలుగు తనానికి ``మధురవాణి'' మంచి ప్రాముఖ్యతనిచ్చింది. కడాంబి రఘునాథ్ గారి సంపాదకత్వంలో నడుస్తున్న ``తెలుగుజ్యోతి'' ప్రస్తుతం ఒరిజినల్ రచనలకి వాహనంగా ఉపయోగపడుతోంది. ఈ పత్రికలన్నీ పెద్దపెట్టుబడితో ప్రారంభమయినవి కావు. పైగా లోకల్‌ఆర్గనైజేషన్ల నాయకుల పెరసనల్ రాజకీయాలతో ముడిపడిపోయి ముందడుగు వెయ్యటానికి బదులు వెనుకడుగు వేస్తూంటాయి ఒకొకసారి. ఇవి కాక తానా, ఆటా (నేషనల్ తెలుగు కమ్యూనిటీ ఆర్గనైజేషన్లు) ప్రచురించే న్యూస్‌లెటర్లలో (తానా పత్రిక, తెలుగు భారతి) కొన్ని రచనలకి చోటు దొరుకుతోంది. ప్రస్తుతం తానాపత్రిక కొత్త సంపాదకత్వంలో సాహిత్యానికి గౌరవస్థానం లభిస్తోందని చెప్పాలి. రెండేళ్లకొకసారి జరిగే ఉత్తర అమెరికా ఆంధ్రుల కన్వెన్షన్ల సందర్భంలో ప్రచురితమయ్యే సోవినీర్లలో కూడాకొన్ని సృజనాత్మక రచనలు వెలవడ్డాయి. ఈ కన్వెన్షన్లు 1978లో ప్రారంభమయ్యాయి. ఇక ముందు ప్రతియేట ఒకటి జరగవచ్చును – ఇప్పుడు రెండు నేషనల్ ఆర్గనేజేషన్లున్నాయి కాబట్టి.

ప్రత్యేకంగా అమెరికాలోను తదితర దేశాలలోనూ ఉన్న ప్రవాసాంధ్రులకోసం అంటూ పత్రికలు ప్రచురించటానికి ఇదివరలో ఆంధ్రదేశంలోనే ప్రయత్నాలు జరిగాయి కాని ఫలించలేదు. ఈ మధ్యన ``రచన'' అనే పత్రిక ప్రతినెలా ఇండియాలో అచ్చువేయబడి అమెరికను ప్రవాసాంధ్రుల సహకారంతో (ముఖ్యంగా సి.యస్.మురళి ప్రోత్సాహంవల్ల) తెలుగు దేశపు రచయితల రచనలతో వెలువడుతోంది. ఆర్థిక స్తోమత లేకపోతే ఈ ప్రయత్నం కూడా కుంటుపడవచ్చును. సహృదయులు దీన్ని అన్నివిధాల సపోర్టు చెయ్యాలి. అన్ని ఆర్భాటాలతో సంస్కృతి నిలబెట్టాలంటూ కబుర్లు చెప్పేవాళ్లేగాని, అవసరమైన ఆర్థిక సహాయం చెయ్యవలసిన సమయం వచ్చే సరికి చాలమంది చిన్న చూపు చూసేవాళ్లే.

1993 సంవత్సరం వేసవిలో న్యూయార్కులో జరిగిన ప్రపంచ మహాసభల సందర్భంలో తెలుగు అస్సొసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారు చేసిన మంచి పనులలో చెప్పుకోవలసిన దొకటి ఉంది. ``మచ్చుతునకలు'' (సంపాదకులు: పెమ్మరాజు వేణు గోపాలరావు) అనే ఒక కవితా సంకలనం, ``మేజ్ ఆఫ్ ఇమేజెస్''(సంపాదకులు: పెమ్మరాజు వేణుగోపాలరావు) అనే కొన్ని ఆరుద్ర కవితలకి ఆంగ్లానువాదం, ``తెలుగు కథ'' (సంపాదకులు: ఎ.యస్. మూర్తి) అనే ఒక కథల సంపుటి -- మూడు గ్రంథాలు పబ్లిషు చేశారు. అమెరికా ప్రవాసాంధ్రుల సాహిత్యాభిమానానికి ఇది ఒక చక్కని ప్రమాణం.

ఇంతకీ చెప్పవచ్చే దేమిటి అంటే అమెరికా ఆంధ్రులకి తెలుగు భాషమీద గల మమకారం పెల్లుబికి వరదలై ప్రవహించక పోయినా వారిజీవితంలో ఒక

స్థానం సంపాదించుకుంది. తెలుగులో రచనలు, నాటక ప్రదర్శనలు, కవి సమ్మేళనాలు జరుగుతున్నాయి వీటిపయి ఆసక్తి గల కొద్ది మంది సహకారంతో. ఈ వ్యాసంగాలన్నీ మొదటి జెనరేషన్ వారికి పరిమితమైనవే. అమెరికాలో స్థిరపడినా తెలుగులో రచనలు సాగిస్తున్న వీరందరూ తెలుగు భాషలో మమకారమే కాదు, భాషలో చక్కని ప్రవేశం ఉన్న వారు. వీరిలో కొందరు ఎక్కువగా రచనలు సాగిస్తున్నారు. కొందరు అప్పుడప్పుడు రాస్తూ ఉంటారు. ఉదాహరణకి గత మూడు సంవత్సరాలలో తెలుగు జ్యోతిలో ప్రచురితమైన వాటిని పరిశీలిస్తే ఎవరు ఎక్కువ కృషిచేస్తున్నారో తెలుస్తుంది.

ఎప్పళ్ల సూర్యప్రకాశరావు అప్పుడప్పుడు రాసే గేయాలే కాకుండా సుమారు అరడజను కథలు (అరకాసులో తిరకాసు, నామీద కంప్లెయింట్, జైలుపక్షి, అమెరికా అప్పుల అప్పారావు, అనాథుని అండన, లేమికే తెలివి వస్తే, ప్రవాసాంధ్రుల పోలిటిక్స్, తప్పులెన్నువారు, పెసిమిష్ట్, అమెరికాలో కథ) తెలుగు జ్యోతిలో ప్రచురించారు. విజయశ్రీవ్రాసిన సుమారు పది కథలు ( జీవిత పంజరం, చీలిన సరళరేఖలు, రియూనియన్, విడిపోతున్న సంబంధాలు, కొత్తకాపురం, సన్నిహిత సంబంధాలు, పిల్లలకోసం, క్రీ.శ. 2092, మహాస్వప్నం, కిష్కింధలో రజతోత్సవం, దాంపత్యానికి అనుబంధం) తెలుగు జ్యోతిలోనే ప్రచురితమయ్యాయి. కలశపూడి వసుంధర రాసిన కథలు - మూడు ఆరు, యూరోపియన్ స్టయిల్, కులసంస్కారం, గిరీశం ఇన్ వైట్ హౌస్ - కూడా ఈ పత్రికలోనే ప్రచురితమయ్యాయి. కనకప్రసాద్ ఈ మధ్యన ప్రతి తెలుగుజ్యోతి సంచికలోనూ ఒక గేయం వ్రాశాడు. ఈయన గేయాలు `రచన`లో కూడా ప్రచురితమయ్యాయి. పూడిపెద్ది శేషశర్మ ఈ మధ్యన అమెరికాలో స్థిరపడిన వారి కుటుంబాలలో తటస్థపడే పరిస్థితులు, వారి మనస్తత్వాలగురించి వ్రాసిన రచనలు- దృక్పథం, కుక్కతోక, లోభి, ఉగాది పచ్చడి, తెలుగుజ్యోతిలోనే మొదటిసారిగా ప్రచురింపబడ్డాయి. వచన కవిత వ్రాసేవారి లిష్టు పెద్దదే. అంటే `తెలుగుజ్యోతి` లాంటి పత్రికలు రచయితల సృజనాత్మకశక్తికి చోటు యివ్వడమే కాకుండా దోహదాన్ని యిస్తున్నాయన్నమాట. `రచన` లో అమెరికా ఆంధ్రుల రచనలెక్కువ కనిపించవు. కాని `రచన` భారతీయ ఆంధ్రుల రచనలని ప్రవాసాంధ్రులకి అందజేసే కార్యక్రమంలో చక్కని కృషి చేస్తోంది అనాలి. ఉత్సాహంతో అందరూ సహాయం చెయ్యవలసిన కృషి ``రచన`` చేస్తోంది.

పుసక్తరూపంగా తమ రచనలని ప్రచురించు కున్న వారిలో పేర్కొనవలసిన వారున్నారు: మాచిరాజు సావిత్రి (అంతర్జాతీయం), రాఘవేంద్రప్రసాద్ సూద్నగుంట (కవితా కళ్యాణి), తూములూరి ప్రసాద్ (అక్షరాకాశం), ఇందిర(జీవితకోణాలు), పెమ్మరాజు వేణుగోపాలరావు (కాస్మిక్ కవిత, లోకానికి చాటింపు), కె.సరోజ (స్వర్గంలో మొగ్గలు, మంచుపూలు). వి.వేమూరి( కంప్యూటర్లు, జీవరహస్యం, రసగంధాయ రసాయనం) వెల్చేరు నారాయణరావు(తెలుగు జ్యోతిలో కవితా విప్లవాల స్వరూపం) వారణాసి దుర్గాప్రసాద్ (మాధవశతకం) తిరుమల కృష్ణదేశికాచార్యులు (ఋతుసంహారం) కోటసుందరరామశర్మ(శతరుద్రీయాను నమక శతకం) వంగూరి చిట్టెన్‌రాజు (ఆరున్నొక్క హాస్యనాటికలు) ఇవన్ని(ఒకటి రెండు తప్ప) భారతదేశంలో చాలవరకు స్వంత ఖర్చులతో ప్రచురించుకున్న బాపతే.

భాషా సంస్కృతులను రెండూ సమ్మిళితంచేసే నాటికలు కూడా అమెరికాలోనే రచించబడి ప్రదర్శించడంకూడా జరుగుతోంది. గురజాడ అప్పారావుగారి కన్యాశుల్కం నాటకాన్ని ఒకగంట వ్యవధిలో ప్రదర్శించటానికి వీలుగా ఎడాప్ట్‌చేసి అమెరికాలో మొదటిసారిగా అట్లాంటాలో వేశారు పదేళ్లక్రితం 1982లో. పెమ్మరాజు వేణుగోపాలరావు ఎడిట్ చేసిన ఈ సంక్షిప్త ``కన్యాశుల్కం`` తెలుగు జ్యోతిలో క్రిందటి సంవత్సరం పబ్లిషయింది.

వంగూరి చిట్టెంరాజు వ్రాసిన నాటికలు బాగా రసికుల హృదయాన్ని ఆకర్షించాయి. ఈ నాటికలు అమెరికా నగరాలలోనే కాదు, లండనులోనూ, ఇండియాలోనూ కూడా ప్రదర్శించబడ్డాయి. మరువాడరాజేశ్వర్రావు రాసిన నాటికలు, యర్రగుంట్ల రఘునాధరావు ఉత్సాహంతో ప్రదర్శించే నాటకాలు, గుమ్మలూరి శాస్త్రి ప్రయత్నాలు ఈ కోవకు చెందినవే. కొన్ని నగరాల్లో నాటిక ప్రదర్శన పోటీలు కూడా జరురుతున్నాయి, కథల రచన పోటీలతో పాటు.

సంస్కృతిగురించి మాట్లాడడం మొదలు పెట్టాక మరువకూడని మరొక విషయం ఉంది. కూచిపూడి సాంప్రదాయ నృత్యం అమెరికను తెలుగు సెకండ్ జెనరేషన్‌లో ఎక్కువగా పోషించబడుతోంది. ముఖ్యంగా వెంపటి చినసత్యంగారి శిష్యులు రత్నకుమార్(హూస్టన్), శశికళ(అట్లాంటా), అనురాధ(వాషింగ్టన్), కమల(పిట్స్‌బర్గ్) మొదలైనవారు తమస్కూళ్లలో నేర్పుతున్న పిల్లందరికి ఇండైరెక్ట్‌గా తెలుగుభాషాపరిచయం కూడా అవుతోంది.

కథలు, కవితలు, నాటికలు, వ్యాసాలు- ఈ రచనలన్నీ కూలంకషంగా పరిశీలించి విలువ కట్టవలసిన సమయం కాదిది. చోటు లేదు. నాకు తెలియనివారు ఇంకావుండవచ్చును. వీరి సాహిత్యాభిలాష మెచ్చుకో దగ్గ విషయం. అది పెంపొందించి వృద్ధిచేయటానికి మన సంఘ సంస్థలు చెయ్యగలిగిన కృషి ఏమాత్రమూ వృధాకాదు. వీరి సృజనాత్మక కృషిఫలం వీరి సన్నిహితులకే కాక తెలుగు వారందరికి కూడా అందుబాటులోకి తేవటానికి మన సంఘసంస్థలు పనికట్టుకోవాలి. ప్రవాసాంధ్రుల కృషి భారతంలోని ఆంధ్రుల కృషితో సమతూగ గలిగినదే. వారి ఉత్సాహమూ గణనీయమే.

అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో కొన్నిచోట్ల తెలుగు భాషా బోధన, తెలుగు భాషపై పరిశోధన కూడా జరుగుతోంది. పి.యల్.480 ఫండ్స్ సహకారంతో తెలుగు పుస్తకాలు కొని తమ లైబ్రరీలలో ఉంచిన అమెరికన్ విశ్వవిద్యాలయాలున్నాయి. ఊదాహారణకి మేడిసన్, చికాగో, బెర్క్‌లీ, ఫిలడెల్ఫియాలలోని విశ్వవిద్యాలయ గ్రంథాలయాల్లో చాలా తెలుగు పుస్తకాలున్నాయి. అవసరానికి వీటిని మనవారు ఉపయోగించుకోవచ్చును.

భాషా సంస్కృతులు అవిచ్ఛిన్నంగా స్రవించటానికి ప్రతి తరం వారు కృషి చెయ్యాలి. ఈ కర్తవ్యం ప్రపంచంలో ఏ మూల ఉన్నా మన బాధ్యతలలో ఒకటి. వ్యక్తి తన సృజనాత్మక శక్తిని కళగా రూపకల్పనచేసిన వెంటనే అది వికసించి పరిమళించటానికి సంఘం తోడుపడాలి. సంఘం అంటే దగ్గరలోనున్న స్నేహబృందం కావొచ్చును లేదా దేశంలోని ప్రభుత్వం కావొచ్చును. స్వదేశంలో ఉన్న అనేక సంస్థలు పరదేశంలో అనువుగాఉండవు కదా. అందుచేత మన బాధ్యత మరింత పెరుగుతుంది. ఈ దశాబ్దంలో కలిగిన సాంకేతికాభివృద్ధి మనకి కొరతలు కొన్ని తగ్గరిచిందనవచ్చును. డెస్కుటాప్ పబ్లిషింగ్ ఫెసిలిటీస్, తెలుగులిపి కంప్యూటరు సాఫ్ట్‌వేర్, ఫాక్స్ మెషిన్స్ -- వీటన్నిటితో తెలుగు వ్రాయటం, తెలుగులో ప్రచురించటం తేలిక అవుతున్నాయి. ప్రవాసాంధ్రులకికూడా స్వదేశాంధ్రులకున్నన్ని సదుపాయాలూ ఉంటున్నాయి. ఇవన్నీ సాహిత్యసేవకి చేయూతనిస్తాయనే ఆశిద్దాం.

ఉత్తర అమెరికాలో నివసిస్తూ తెలుగు రచనల అభిలాష, కుతూహలం ఉన్నవారి పేర్లు సేకరించి ఈ వ్యాసానికి అనుబంధంగా సమకూరుస్తున్నాను. వీరందరూ నిత్యం తెలుగు రచనలు సాగిస్తున్నారని కాదు. ఎప్పుడో వ్రాసినవారూ, తరచూ వ్రాసేవారూ అందరి పేర్లూ ఉన్నాయి. ఈ సేకరణకి బాధ్యత వంగూరి చిట్టెన్ రాజు గారిది. వారికి నా కృతజ్ఞత.

---

## — ఉత్తర అమెరికాలో తెలుగు రచయితలు

(సేకరణ - వంగూరి చిట్టెన్ రాజు )

ఎ.సుబ్బారావు (రేసైన్, విస్కాన్సిన్)
అహోబిల మురళి (వెబ్‌స్టర్, టెక్సాస్)
ఆకెళ్ల జగన్నాథం(లివర్‌మూర్, కాలిఫోర్నియా)
ఆకుండి నరసింహమూర్తి (గ్రాంబ్లింగ్, లూసియానా)
ఆకుండి సుమతి (ఆర్లింగ్టన్, టెక్సాస్)
అల్లాడి రామచంద్రన్ (బేటన్‌రూజ్,లూసియానా)
అల్లం సంజీవరావు (కింగ్‌వుడ్, టెక్సాస్)
అప్పల విఠల్‌కుమార్ (లాప్లాస్,లూసియానా)
ఆరి సీతారామయ్య(ఫిలడెల్ఫియా, పెన్సిల్వేనియా)
అయిసోల మణి (లాస్‌ఏంజెలిస్,కాలిఫోర్నియా)
బచోటి శ్రీధరరావు (రాక్విల్, మేరీలాండ్)
బంగారు స్వరూప (రాచెష్టర్, న్యూయార్క్)
భండారు రాధాకృష్ణమూర్తి
(న్యూఆర్లియన్స్,లూసియానా)
భండారు సులోచన (న్యూఆర్లియన్స్,లూసియానా)
భావరాజు మూర్తి(న్యూ జెర్సీ)
బుద్ధిరాజు విజయకుమార్ (సెంట్‌లూయిస్, ముస్సోరి)

చల్లూరి జగన్మోహన రెడ్డి (చికాగో, ఇల్లినాయ్)
చలువాది హేమలత ( బ్రిడ్జ్‌విల్, పెన్సిల్వేనియా)
చారుగుండ్ల తిరుపతి రెడ్డి(ఫ్లింట్, మిషిగన్)
చావలి రామసోమయాజులు (హ్యూస్టన్, టెక్సాస్)
చిట్టి రామకృష్ణమూర్తి (న్యూయార్క్)
చెరుకుపల్లి నెహ్రూ (లెవిటౌన్,న్యూయార్క్)
చింతం రాణీసంయుక్త (చికాగో, ఇల్లినాయ్)
చూడూరి స్వర్ణ (లాస్‌ఏంజెలిస్,కాలిఫోర్నియా)
చుండూరి మురలి(క్లేర్మాంట్,కాలిఫోర్నియా)
కోర్బీ చంద్రకాంత (హ్యూస్టన్, టెక్సాస్)
డి. విజయలక్ష్మి (మేన్‌హటన్, కేన్సస్)
దగ్గుబాటి శ్రీరామమూర్తి (కెనడా,కాలిఫోర్నియా)
దామరాజు లక్ష్మి (షాంమబర్గ్, ఇల్లినాయ్)
దామరాజు సచ్చిదానందమూర్తి (షాంమబర్గ్,
ఇల్లినాయ్)
దేవులపల్లి కృష్ణ (గ్లెన్‌డేల్‌హైట్స్,ఇల్లినాయ్)
దువ్వూరి ఎ.ఎ.ఎస్. రావు (హ్యూస్టన్, టెక్సాస్)
దువ్వూరి సత్య (రివర్‌సైడ్,కాలిఫోర్నియా)
ఏల్చూరి విజయ రాఘవరావు (బర్క్,వర్జీనియా)
ఏలేశ్వరపు నాగరాజు (సుగర్‌లాండ్,టెక్సాస్)
జి. రాజేశ్వరరావు (ట్రాయ్, మిషిగన్)
గల్లా అరుణ (వెస్ట్‌మాంట్, ఇల్లినాయ్)
గండికోట వెంకటరావు (సెంట్‌లూయిస్, మిస్సోరి)
గుమ్ములూరి శాస్త్రి (లానహామ్, మేరీలాండ్)
గునుపూడి అపర్ణ (శాంతాక్లారా,కాలిఫోర్నియా)
ఇందిర, (సఫెర్న్, న్యూయార్క్)
జంపాల చౌదరి (బీవర్‌క్రీక్, ఒహాయో)
జనమంచి అనిల్‌కుమార్ (హ్యూస్టన్, టెక్సాస్)
జనమంచి రత్నకుమార్ (హ్యూస్టన్, టెక్సాస్)
జయంతి వెంకట సుబ్బారావు (పీటన్, ఇల్లినాయ్)
జయరామన్ శ్యామల (హిన్స్‌డేల్, న్యూజెర్సీ)
కమల చిమట (ఇల్లినాయ్)
కె. శకుంతల ( బ్రాంక్స్‌విల్,ఒహాయో)
కలపతపు వి. ఆర్. (కేటి, టెక్సాస్)
కలశపూడి శ్రీనివాసరావు (బ్రాంక్స్,న్యూయార్క్)
కలశపూడి వసుంధర (బ్రాంక్స్, న్యూయార్క్)
కాశీనాధుని సాంబశివరావు (సెంట్‌లూయిస్, మిస్సోరి)
కిడాంబి రఘునాథ్ (పిస్కాటవే,న్యూజెర్సీ)
కొచ్చెర్లకోట కృష్ణ (హోల్‌డేల్,న్యూజెర్సీ)
కొలగొట్ల సూర్యప్రకాశరావు (ఫ్లషింగ్, న్యూయార్క్)
కోలపాటి సాంబశివరావు(కోల్మర్, పెన్సిల్వేనియా)
కోలవెన్ను కృష్ణయ్య (గ్లెన్‌వుడ్,ఇల్లినాయ్)
కోసూరి ఉమాభారతి (హ్యూస్టన్, టెక్సాస్)
కోట సుందర రామ శర్మ (లివర్‌మూర్,
కాలిఫోర్నియా)
కూరెళ్ల త్ర్యయంబక శర్మ (ట్రాయ్, మిషిగన్)
లక్కరాజు శివరామకృష్ణరావు (అరోరా, ఇల్లినాయ్)
మాచిరాజు సావిత్రి (కూపర్టినో, కాలిఫోర్నియా)
మాచిబుత్తజ వెంకటరత్నం(పిట్స్‌బర్గ్, పెన్సిల్వేనియా)
మల్లాది నరసింహసిద్ధాంతి (ఆబర్న్, అలబామా)
మల్లాది శ్యామల(న్యూఆర్లియన్స్,లూసియానా)

మండపాటి సత్యం ( ఆస్టిన్,టెక్సాస్)
మంతెన కృష్ణంరాజు (మాంచెస్టర్, మిస్సోరి)
మరువాడ రాజేశ్వరరావు (సోమర్‌డేల్, న్యూజెర్సీ)
మరువాడ ఉమామహేశ్వరరావు (కార్పస్
క్రిస్టీ,టెక్సాస్)
మీర్ అబ్దుల్లా(వాషింగ్టన్, డి.సి.)
మేకా రామారావు (వెస్ట్‌పోయింట్, జార్జియా)
మీనన్ సరళ(హ్యూస్టన్, టెక్సాస్)
మిడ్డిపాటి వివేకానందరావు(కెన్నర్,లూసియానా)
మిథున (సెంట్‌లూయిస్, మిస్సోరి)
ముత్యాల ఇందిర (టెంపుల్,టెక్సాస్)
ముత్యాల సీత (హ్యూస్టన్, టెక్సాస్)
ఎన్.ఎస్.ఎన్.మూర్తి (ఎవరెట్, మెసాచుసెట్స్)
నందగిరి శౌరి(సుగర్‌లాండ్,టెక్సాస్)
నోరి అనిల్ (ఫ్రీమాంట్,కాలిఫోర్నియా)
నోరి గోపాల కృష్ణమూర్తి (ప్లాంటేషన్, ఫ్లారిడా)
నోరి రాధిక (టల్లహాసీ, ఫ్లారిడా)
ఓరుగంటి శ్యామలా శర్మ (ఎడ్మంటన్, కెనడా)
పరిణం శ్రీనివాసరావు (న్యూజెర్సీ)
పూడిపెద్ది శేషుశర్మ (అట్లాంటా, జార్జియా)
పెమ్మరాజు వేణుగోపాలరావు(అట్లాంటా, జార్జియా)
పి.శ్రీనివాసన్ (వాషింగ్టన్, డి.సి.)
పాలడుగు వెంకటేశ్వరరావు (లొలిటా,కాలిఫోర్నియా)
పప్పు సూర్యకాంతం (ఆక్స్‌ఫర్డ్, ఒహాయో)
పట్టిసపు రామజోగి గంగాధరం(చికాగో, ఇల్లినాయ్)
పట్టిసపు శకుంతల (చికాగో, ఇల్లినాయ్)
పిల్లలమర్రి శివరామకృష్ణ (బెల్ ఎయిర్, మేరీలాండ్)
పిప్పిళ్ల సూర్యప్రకాశరావు (మోర్గన్‌టౌన్,
వెస్ట్‌వర్జీనియా)
పిష్కా ఉపేంద్ర (వాప్డింగ్ రివర్,న్యూయార్క్)
పోగుల లక్ష్మీనారాయణశర్మ (నైల్స్, ఇల్లినాయ్)
పొలని జానకిరామయ్య (హ్యూస్టన్, టెక్సాస్)
పొలని కల్యాణి (హ్యూస్టన్, టెక్సాస్)
పొన్నలూరి పార్వతి (వేశనిక్,న్యూజెర్సీ)
పులిజల జగ్‌జీవన్ (సుగర్‌లాండ్,టెక్సాస్)
పులిజల కుముదిని(హ్యూస్టన్, టెక్సాస్)
పుచ్చా అన్నపూర్ణ (యోర్బలిండా, కాలిఫోర్నియా)
పుచ్చా వసంత లక్ష్మి (హ్యూస్టన్, టెక్సాస్)
రాజు ఉష (డెట్రాయిట్, మిషిగన్)
రామకృష్ణన్ విజయలక్ష్మి (రేపిడ్‌సటీ, అయోవా)
రామానుజం ఉమ
రావిపూడి యోగేశ్వర
శర్మ(లాస్‌ఏంజెలిస్,కాలిఫోర్నియా)
రాయసం నాగకృష్ణశర్మ (కూపర్టినో,కాలిఫోర్నియా)
సముద్రాల బాబూరావు(ఢిల్లీ, న్యూయార్క్)
సత్య ప్రభ బొల్లం (హ్యూస్టన్, టెక్సాస్)
సతిర్రాజు సూర్యప్రసాద్ (మేరీలాండ్)
ఎస్. వాసుదేవమూర్తి (యూటా)
ఎస్.వి. రామారావు (చికాగో, ఇల్లినాయ్)
సామ రామి రెడ్డి (లెక్సింగ్టన్, కెంటకీ)
శాస్త్రి రాధిక (రండాల్ఫ్, న్యూజెర్సీ)

శేషా అప్పారావు (టొరంటో, కెనడా)
సుశీలా సుబ్బారావు (కెనడా)
శిష్టా కృష్ణమూర్తి (సుగర్‌లాండ్,టెక్సాస్)
శిష్టా విజయ (సుగర్‌లాండ్,టెక్సాస్)
శొంఠి శారదాపూర్ణ (ఫ్లాస్‌మూర్, ఇల్లినాయ్)
శొంఠి శ్రీరామ్ (ఫ్లాస్‌మూర్, ఇల్లినాయ్)
శ్రీనివాస్ (రాక్ ఐలండ్, న్యూయార్క్)
శ్రీనాగేష్ (వర్జీనియా)
శ్రీనివాసన్ జయప్రభ (డైమండ్, కాలిఫోర్నియా)
సుధేష్ణ (వాల్డార్ఫ్, మేరీలాండ్)
ఎస్. రాఘవేంద్రప్రసాద్ (లాస్‌ఏంజెలిస్,కాలిఫోర్నియా)
ఎస్. కనకప్రసాద్ (గెయిన్స్‌విల్, ఫ్లారిడా)
సుసర్ల వి. (ఎల్జిన్, ఇల్లినాయ్)
శ్యామల జనగల (న్యూజెర్సీ)
తడికిమళ్ల సత్యనారాయణ గుప్త ( పిట్స్‌బర్గ్)
తమ్మర శేషగిరిరావు (మేరీలాండ్)
తంగిరాల లక్ష్మీనారాయణ ( ఈస్ట్‌బ్రన్స్‌విక్,
న్యూజెర్సీ)
తూములూరి ప్రసాద్ (కొలంబస్, ఒహాయో)
తూములూరి విద్యాసాగర్(కార్మెల్,ఇల్లినాయ్)
ఉపాధ్యాయుల సత్యనారాయణ
(నార్త్‌రిడ్జ్,కాలిఫోర్నియా)
ఉపద్రష్ట సత్యనారాయణ (న్యూయార్క్)
వి. లక్ష్మీకాంతం (ఆర్లింగ్టన్,టెక్సాస్)
వాడ్రేవు సుబ్బారావు (చికాగో, ఇల్లినాయ్)
వంగూరి చిట్టెంరాజు (హ్యూస్టన్, టెక్సాస్)
వంగూరి ప్రసాద్ హరిహర (కేరీ, నార్త్ కెరొలైనా)
వారణాసి దుర్గాప్రసాద్ (స్టోనీబ్రూక్, న్యూయార్క్)
వావిలాల కృష్ణశాస్త్రి (హ్యూస్టన్, టెక్సాస్)
వెల్చేరు నారాయణరావు (మాడిసన్, విస్కాన్సిన్)
వేమూరి వెంకట రామనాథం (పిస్కాటవే, న్యూజెర్సీ)
వేలూరి వెంకటేశ్వరరావు (డేరేన్, ఇల్లినాయ్)
వేమూరి వెంకటేశ్వర రావు (ప్లెజంటన్,కాలిఫోర్నియా)
విశ్వనాథ అచ్యుత
దేవరాయలు(లాస్‌ఏంజెలిస్,కాలిఫోర్నియా)
వితల జానకిరామ శాస్త్రి (మిషిగన్)
పూటుకూరు అనంతరామారావు (చికాగో, ఇల్లినాయ్)
యల్లాప్రగడ కృష్ణ(మేరీలాండ్)
యడవల్లి రమణమూర్తి (చికాగో, ఇల్లినాయ్)
యడవల్లి సోమయాజులు (మిషిగన్)
యలవర్తి రామరాజభూషణుడు (ఇల్లినాయ్)
యార్లగడ్డ కిమీర (మేరీలాండ్)

---



# ప్రవాసాంధ్రులం

వంగూరి చిట్టెన్‌రాజు
హ్యూస్టన్, టెక్సాస్

ఇంటగెలువలేక రచ్చగెలుద్దాం
అనుకున్న ఆశావాదులం కొందరం
ఇంటగెలిచినాకూడా, రచ్చకూడా గెలుద్దాం
అనుకున్న నిస్సంతోషులం మరికొందరం
అన్నగారో, అప్పగారో
అమెరికాలో ఉన్నారు కాబట్టి,
అని వచ్చిన పర్నాఖుక్కులం కొందరం
పై చదువుల మిషతో ఈ రాక్షస కక్ష్యనుంచి
పారిపోయి వచ్చినవాళ్ళం మరికొందరం
దూరపుకొండలు నునుపు కాదని తెలియక
చిక్కుకు పోయినవాళ్ళం కొందరం
అంతులేని డబ్బు అమెరికా చెట్లకే కాస్తుందనుకుని
ఆర్నెల్లలోనే అప్పులలో మునిగిన వాళ్ళంకొందరం
డాలర్ల పచ్చదనాన్ని,
పచ్చకాయితాల్లోకి
మార్చుకుందామనుకున్న
పచ్చకామెర్ల కామర్స్ వేత్తలం కొందరం
కొన్నాళ్లక్కడ, కొన్నేళ్లిక్కడ ఉంటూ
త్రిశంకు స్వర్గంలో వేళ్లాడే
కంప్యూటర్ కళాకారుల్లాంటి
వాళ్లం మరికొందరం
ప్రేమావకాశాల్ని అర్జంటుగా
జుర్రుకోవచ్చు అనుకుని,
వెర్రి కుదరగానే వెకిలివేషాలు మానిన
మంచి సంసారులం కొందరం
ఆధునిక పరిజ్ఞానాన్ని
అమెరికాలో ఎంచుకుందామనుకునే
విద్యాధికులం మరికొందరం
ఇందుకైతేనేం, అందుకైతేనేం అక్కడికి పరిగెత్తిన
ఈ అమ్మ బిడ్డలం మేంఅందరం
మెట్టినింట పుట్టినింటిని మర్చిపోలేని
మీప్రేమాభిలాషులం
అమెరికా ప్రవాసాంధ్రులం
మేం అందరం.

(అక్టోబరు 1994లో విజయవాడలో జరిగిన
అఖిల భారత తెలుగు రచయితల సమావేశంలో
కవిసమ్మేళనంలో చదివిన కవిత)

# సాగర్ శిల్పం

విన్నకోట రవిశంకర్

కదిలే కథ మధ్య
కదలకుండా నిలిచేదానా!
కదలని మనసుల్ని కూడా
కదిలించేదానా!
పొలంగట్టున పొరపాటున
మొలిచినట్టున్న గులాబీ మొక్కా!
ఎంత వయారంగా విరబూసావు నువ్వు!
అయినా, ఈ సన్యసించిన వాడి కథలో
నువ్వెలా ఇమడగలిగేవు?

రాళ్ళ మధ్య రెక్కలార్చిన రాజహంసా!
నువ్వు విడదీసేది ఘట్టాల్ని కాదు;
కథనుంచి దాని అసలు సారాన్నే
అవలీలగా వేరు చేస్తున్నావు.

అడవికి బయల్దేరిన గౌతముడు
నిన్ను చూడగానే ఎందుకు ఆగిపోలేదో!
నీకు శోకంలేదు, మృత్యువు లేదు,
ముసలితనం లేదు:
శతాబ్దాల తరబడి చెరగని రూపంతో
మెరిసే శిల్పమా!
ఏ సిద్ధార్థుడు నిన్ను ఎందుకు గుర్తించలేదు?

వేదన ప్రక్కనువ్వు: వైరాగ్యం ప్రక్కనువ్వు:
వెలిగే జ్ఞానం ప్రక్క నువ్వు
-చిరునవ్వువై, నండే కోరికవై,
మహత్తరమైన అందానివై కనిపిస్తావు
జీవితంలో వైరుధ్యాలన్నిటికి
నువ్వేసరన భాష్యంగా అని పిస్తావు.

నువ్వు మా జీవితపు విలువల పునాదుల్ని
తుదకంటా కదలించే ప్రశ్నవి.
మేం ప్రదర్శించే నిర్లిప్తవదనాల మీద
అందమైన మచ్చవి.

(విన్నకోట రవిశంకర్ 1993 ఫిబ్రవరిలో ప్రచురించిన ``కుండీలో మర్రిచెట్టు'' అనే కవితాసంకలనం లోంచి సంగ్రహించిన కవిత యిది. దీనికి పరిచయవాక్యాలు వ్రాస్తూ ఇస్మాయిల్ అన్నారు, ``జీవితానుభవమూ, హృదయానుభూతీ - ఈ రెండు ధృవాల్నీ కలిపి కవిత్వ విద్యుచ్ఛక్తిని సృష్టించాడు కవి, విద్యుత్ ఇంజనీరూ ఐన రవిశంకర్. ఇటువంటి కవులు అరుదుగా వుంటారు'' ---P.V.G.)

# సమీక్ష:

విజయవాడలో

## అఖిలభారత తెలుగు రచయితల సమ్మేళనం

అక్టోబరు 7,8,9 1994

నవ్య సాహితీసమితి ఆధ్వర్యాన విజయవాడలో హనుమంతరాయ గ్రంథాలయంలో అక్టోబరు 7,8,9 తారీకులలో అఖిలభారత తెలుగు రచయితల సమావేశం దిగ్విజయంగా,వైభవంగా జరిగింది.

ప్రారంభసభలో ప్రముఖ రచయిత్రి డాక్టరు తెన్నేటి హేమలత ప్రసంగిస్తూ ఇలా అన్నారు `` రాజాస్థానాలు, ఆకాడమీలు కాలగతిలో కలసిపోయినా నేటి రోజులలో రచయితలు బతికేందుకు పత్రికలని ఆశ్రయించడం తప్పనిసరి. అయితే పత్రికలలో రచనలు పడేందుకు రచయితలు దిగజారుతనానికి ఒడికట్టరాదు. ....సమాజాన్ని మంచివైపు నడిపించే బాధ్యత రచయితలపై మరింత పెరిగింది.''

ఆంధ్రప్రభ వారపత్రిక సంపాదకులు శ్రీవాకాటి పాండురంగరావు మాట్లాడుతూ, రచయితలు ఆలోచన మానేస్తే జాతి చచ్చిపోతుందని అన్నారు. రచయిత ఆలోచనతో ఏదయినా నిర్భయంగా చెప్పలిగేవాడుగా ఉండాలని అయితే నేటి రచయితలు శాలువలకు, చప్పట్లకు, బిరుదులకు అమ్ముడుపోయి రచనలు సాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్య అతిథి విశాలాంధ్ర దినపత్రిక సంపాదకుడు సి. రాఘవాచారి మాట్లాడుతూ, రచన ప్రక్రియ ఏదైనా సమర్థవంతంగా చెప్పగలిగితేనే అది నిలుస్తుందని అన్నారు.

కార్యక్రమానికి ఆహ్వాన సంఘాధ్యక్షుడు డాక్టరు వంగూరి చిట్టెన్‌రాజు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి కాలనాదభట్ట వీరభద్రశాస్త్రి నివేదిక సమర్పించారు.

శ్రీ వాకాటి ఈ సభల సందర్భంగా ప్రచురించబడిన సోవినీర్‌ను ఆవిష్కరించారు.

లోకసభ సభ్యుడు శ్రీ శోభనాద్రీశ్వర్రావు ముగ్గురు రచయితల (గోవిందరాజు సీతాదేవి, వేలూరి రేణుకాదేవి, నిడమర్తి రామప్రసాద్) గ్రంథాలను ఆవిష్కరించారు.

**-- (ఆంధ్రప్రభ విజయవాడ అక్టోబరు 8 , 94 నుంచి)**

ముగింపు సభలకి ఆదివారంనాడు ముఖ్యఅతిథిగా వచ్చిన తెలుగు విశ్వ విద్యాలయ సంఘాధ్యక్షుడు డాక్టర్ పేర్వారం జగన్నాధం ఉత్తమ సమాజ నిర్మాణానికి సాహిత్యం తోడ్పడాలని అందుకు రచయితలు కృషిచేయాలని అన్నారు. మంచి రచనలు భవిష్యత్ తరాలవారికి ఆదర్శం కావాలని, రచనల్లో భారతీయత ప్రతిధ్వనించాలని అన్నారు.

ఈ సభలలో ప్రముఖనటుడు శ్రీ గొల్లపూడి మారుతీరావు అమెరికా రచయితల గ్రంధాలు నాలుగు ఆవిష్కరించారు: డాక్టరు వంగూరి చిట్టెన్‌రాజు గారి ``ఆరున్నొక్క హాస్యనాటికలు'', డాకరు పెమ్మరాజు వేణుగోపాలరావుగారి ``కాస్మిక్ కవిత'', డాక్టరు వేమూరి వెంకటేశ్వరరావు గారి `` రసగంధరసాయనం'', తూములూరి వరప్రసాద్ గారి ``అక్షరాకాశం''.

ఆ సందర్భంలోనే ఆహ్వాన సంఘాధ్యక్షుడు వంగూరి చిట్టెన్‌రాజు గారిని ఘనంగా సన్మానించారు.

``సాహిత్యసంస్థలు-సాధకబాధకాలు'', భక్తకవులు- గేయ సాహిత్యం'', ``తెలుగు సాహిత్యం-హాస్యం'' మొదలగు విషయాలపై సదస్సులు జరిగాయి. ప్రముఖ రచయిత లనేకులు ఈ సదస్సులలో పాల్గొని ప్రసంగించారు.

**-- (ఆంధ్రజ్యోతి విజయవాడఅక్టోబరు 10,94 నుంచి)**

అఖిల భారత తెలుగు రచయితల సమ్మేళనంలో అమెరికాలోని తెలుగు రచయితలకి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడింది. రెండురోజులు గత దశాబ్దంలో తెలుగు కవిత, కథ, నవల, హాస్యం, నాటికలు మొదలైన అంశాలపై ప్రశంసనీయమైన చర్చలు, సింహావలోకనాలు జరిగాయి. అమెరికా రచయితల నాలుగు పుస్తకాలని సినీనటుడు శ్రీ గొల్లపూడి మారుతి రావు గారు ఆవిష్కరించారు.

ఈ సమ్మేళనాన్ని నిర్వహించిన నవ్య సాహితీసమితి వారే వంగూరి చిట్టెన్‌రాజుగారి ``ఆరున్నొక్క హాస్యనాటికలు'' ఆనే సంకలనాన్ని పబ్లిషు చేశారు.

ఈసభల సందర్భంలో జరిగిన బుక్ ఎగ్జిబిషన్‌లో అమెరికాలో వెలువడుతున్న మాసపత్రికలు - తెలుగు జ్యోతి (టి.ఎఫ్.ఎ.సి. న్యూజెర్సీ), తానా పత్రిక (తానా), అమెరికి భారతి (ఆటా), వేమూరిగారు సంకలనంచేసిన తెలుగు-ఇంగ్లీషు శాస్త్ర, సాంకేతిక డిక్షనరీ -- అమెరికాలో తెలుగు భాషాసేవకి చిహ్నంగా ప్రదర్శించబడ్డాయి.

ఆఖరిరోజున అమెరికా తెలుగు రచయితల తరఫున శ్రీబాలాంత్రపు రజనీకాంతరావుగారికి ఘనసన్మానం జరిగింది. అమెరికా తెలుగువారి ప్రోత్సాహంతో జరిగిన మొదటి సాంస్కృతిక సమావేశంగా ఈ మహాసభలు పరిగణించబడ్డాయని మన వార్తాపత్రికల అభిప్రాయం.

ఈ మూడురోజుల్లోనూ జరిగిన సభల్లో సుప్రసిద్ధ రచయితలు - అక్కిరాజు రమాపతిరావు, సి. పూర్ణానంద్, పాలగుమ్మి విశ్వనాథం, కొమ్మూరి వేణుగోపాలరావు, పురాణపండ రంగనాథ్, పోతుకూచి సాంబశివరావు, కప్పగంతుల మల్లికార్జునరావు, నందివాడ అనంతలక్ష్మి, వాసా ప్రభావతి, పోలాప్రగడ సత్యనారాయణమూర్తి, వేదుల శకుంతల, గోవిందరాజు సీతాదేవి, నల్లూరి వెంకటేశ్వరరావు, నండూరి కృష్ణమాచార్య, పెద్దిభొట్ల సుబ్బరామయ్య, ఎస్.నిర్మలాదేవి, సుధామ, పోరంకి దక్షిణామూర్తి ,మొదలగువారు - సదస్సులని విజయవంతంగా నిర్వహించారు.

**--(ఆకాశవాణి విజయవాడ కేంద్రంనుంచి మైత్రేయి గారి సమీక్ష నుంచి**

* * * * * *

## Sri Kailasagiri Mallikharjuna Swami Devasthanam

[Welfare Committee (Regd. No. 1603/94), Kapra Municipality - RangaReddy District, A.P.]

*Office Address:* H. No. 5-12-1, Mangapuram Colony, Meerpet, Moula Ali, Hyderabad 500 040, A.P., INDIA.

*Phone:* 622093 (PP), 622456, 620769, 624127.

### APPEAL

With the blessings of His Holiness Jagadguru Sankaracharya of Kanchi Kamakoti Peetam, Sri Sri Sri Jayendra Saraswati Swamiji and Sri Sri Sri Vijayendra Saraswati Swamiji, devotees residing in Meerpet and Mallapuram within the municipal limits of KAPRA have taken up on hand the renovation and construction of temples for lord Mallikharjuna Swami, Ganapathi, Subrahmanya Swami, Ayyappa Swami, Bhramarambha and Kanyaka Parameswari along with a beautiful Kalyana Mandapam, Veda Patasala etc., on the hillock, "KAILASAGIRI" which is near the Andhra Pradesh housing board colony, Moula Ali. The devotees have formed "Sri Kailasagiri Mallikharjuna Swami Devasthanam Committee" with Sri Bandura Raja Reddy (Ex. Chairman, Kapra Municipality) as patron, Sri GangiReddy Venkata Rama Reddy as Chairman and 27 members. Many religious leaders who visited this Kailasagiri were attracted by the scenic surroundings and the serene atmosphere and felt this will one day become a pilgrimage center and will attract countless devotees. They advised that the temple complex should be completed at the earliest for which Sri Kanchi Kama Koti Peetadhipathulu have given their divine blessings. This magnificent task involves heavy expenditure and can take shape only with the help and cooperation of distinguished personalities in different walks of life like business, industry, Government Service etc. We appeal to benevolent public to kindly contribute their mite and make this project a grand success. This not only helps to preserve and nourish our ancient Bharatiya spiritual culture but also be a beacon light to the generations for leading a happy, spiritual and peaceful life. The donors will be honored as **"Maha Rajadhi Raja Poshakulu"** for the donation of worth Rs. 50,000/- and above; **"Maha Raja Poshakulu"** for Rs. 25,000/- and above; **"Rajadhi Raja Poshakulu"** for an amount of Rs. 15,000/- and above; **"Raja Poshakulu"** for devotees donating Rs. 5000/- and above. The names of such donors are permanently installed in Temple Complex. If any devotee is willing to construct a single temple of their choice costing about Rs. 2,50,000 to 3,00,000/- or the common mantapam covering the temples of Sri Mallikharjuna, Sri Bhramarambha and Sri Ganapathi costing about Rs. 5,00,000/- such a temple or mantapam will be built in the name of the devotee or his/her family members. May we once again request you to be a partner in this spiritual venture and thereby receive the blessings of the supreme Lord for everlasting happiness. The cheque or Demand Draft may be sent to the office address, duly crossed in favor of **"Sri Kailasagiri Mallikharjuna Swami Devasthanam Welfare Committee"**, payable at State Bank of Hyderabad, Moula Ali Branch, Hyderabad.

*Yours in service of the Lord,*
*Devasthanam Committee Members.*

**Chairman:** G. Venkata Rama Reddy
**Gen. Secretary:** V. V. Rama Murthy

## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue, Edison, NJ 08820
(908) 396-4860
(908) 530-9312
25 Mechanic Street, Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

**F94126801:** Friends invite correspondence from professionals for Telugu PadmashaliGirl, medical doctor, 23 yrs, 5'3", slim, fair, and good looking. Working now as house surgeon in India. Pl.w.r. to Muralidhar Bethi, 72 Oregon Ave. #B, Bronxville, NY 10708, Phone: (914) 961-4318

**M94105003:** Andhra Vaidiki Brahmin Engr., 39 yrs, 5'5", invites at USA seeks non-Harithasa fair, good-looking, post graduate brahmin girlsm green card/student/working. Pl.w.r.to Seetha Devi, 10-3-294/1, Humayun Nagar, Hyerabad - 500 028 A.P.

**M94125101:** Brother seeks correspondence for sister in N.J., 30, 5'4", completing MS, attractive, trained in carnatic music, from Telugu brahmin, vegetarian gentlemen. Pl. Call (908) 975-9894.

Address for Correspondence: 1 Wood Lake Drive, Piscataway, NJ 09954. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request themembers not to insert on behalf of not-immediate family.** **Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**

*****************************************************







# మార్గదర్శి

సీ. మట్టిలోన నున్న మాణిక్యములదీసి
మెరిపింపజేయగా మేటి యితడు
పర్వతమ్ముల నల్లబండతో దేవతా
శిల్పాల జిత్రించుశిల్పి యితడు
పనికిరాని మట్టి పట్టించి సారెపై
కుండగామార్చు ఓ కుమ్మరితడు
సర్వజీవులయందు సాక్షాత్కరించెడి
పరమాత్మ నేచూపు పరమయోగి

తే.గీ. లోకరీతిని దెలిపి మాలోననున్న
చెడును తొలగించి ప్రేమతో చేరదీయు
గొప్ప వేదాంతి గురువుకే గుర్తుగాను
మార్గదర్శికి కైత సన్మానమిదిగో!

ఉ. నాకమువీడి వచ్చియును నా గురువున్నటువంటి పంక్తిలో
శ్రీకర చంద్రశేఖర, వశీకరకామపితామహుండు నీ
లోకమునందు నిల్చిన విలోకన జేసియు దేల్చిముందుగా
నీ కరపద్మముల్ గురునీప్సితమీయ నమస్కరించునే!

ఉ. దేశ మహాధినాయకుడు, ధీరుడు, సౌమ్యుడు, చోరుడున్, ధనా
ధీశుడు, కావ్యకర్తయును, తీయనిపాటలగాయకుండు నా
వేశము గల్గు విప్లవరవీంద్రుడుగాని మరెవ్వడైన తా
నాశయ సిద్ధిలో గురువునాశ్రయమొందక తప్పదెప్పుడున్.

కం. గురువుకు సాటిగ విద్యా
సిరులెవ్వరు నివ్వలేరు చివరకు గురువే
తెరిపించును మన కన్నుల
మురిపించును ఆత్మలోన మోక్షముగనగన్.

చం. గురుచరణార విందములగొల్చి మదీయ హృదంతరంగమే
పరవశమొంది, భవ్యజలపాతమురీతి భవిష్యమార్గసత్
స్ఫురణ, విధేయతా, వినయ, భోగయశస్సుల పొందియుంటినా
హరిహర బ్రహ్మరూపియు, మహామహుడా గురుదీవనందగన్.

— మాడుగుల భాస్కరశర్మ

*Kaleswaram, India*

BURGDORFF
REALTORS
MOUNTAIN LAKES/PARSIPPANY OFFICE

TRIVENI GURIKAR, CRS, GRI
REALTOR®/BROKER SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990, 92, 93

101 ROUTE 46 WEST ■ MOUNTAIN LAKES, NJ 07046
(201) 335-2698 Fax (201) 335-9832

# కలియుగాంతమెప్పుడు?

1942లో కలియుగాంతమన్నారు- కాలేదు.

మళ్ళీ యిప్పుడు 1999లో 'కలియుగాంతం' అని పుస్తకములు ప్రచురించి, బహు ప్రచారము చేస్తున్నారు. ఇది ఎంత వరకు నిజమో? అబద్ధమో తెలిసికొనే నిమిత్తం, ప్రజాదృష్టికి తెచ్చి, యథార్థ కాలమానము రీత్యా కలియుగాంతమును సరిగా లెక్కకట్టి చూపిస్తున్నాము.

భారతదేశ మానవ కాలమానమును 'ఆరు' కనురెప్ప పాట్లను ఒక విఘడియ అని, 'అరవై' విఘడియలు ఒక ఘడియ అని, ఏడున్నర ఘడియలు ఒక ఝాము అని, 'ఎనిమిది' ఝాములు ఒక రోజని, ఏడు రోజులు ఒక వారం అని, పదిహేను రోజులు ఒక పక్షమని, రెండు పక్షములు ఒక నెలనీ, రెండు నెలలు ఒక ఋతువని, మూడు ఋతువులు ఒక ఆయనమని, రెండు ఆయనములు ఒక సంవత్సరమని, ఐదు సంవత్సరములు ఒక యుగమని, అరవై తెలుగు సంవత్సరములు ఒక మహాయుగమని, యింకనూ దేవ, మానవ వాడుకలో ప్రధానముగా 1. కృతయుగము, 2. త్రేతాయుగము, 3. ద్వాపర యుగము, 4. కలియుగము క్రమముగా ఈ మహాయుగములు కాలచక్రములో గడుస్తూ (తిరు గుతూ) వుంటాయి.

సూర్యుని సంచారరీత్యా మేషాది పన్నెండు రాశులు అనగా 0 నుండి 360 తిరిగి వచ్చేసరికి సూర్యునికి 365 రోజులు పడుతుంది. ఇది మానవులకు ఒక సంవత్సరము. కాని దేవతలకు ఈ సూర్యభ్రమణ కాలము ఒక రోజుగా పరిగణింపబడుతుంది. 360 రోజులు దేవతలకు ఒక రోజు అవుతుంది. దేవమానములో కలియుగ ప్రమాణము 1200 సంవత్సరములు.

దేవతల 1 రోజు కాలము మనకు 1 సంవత్సరము, కనుక కలియుగ ప్రమాణము 4,32,000 సంవత్సరములగును. దీనికి రెట్టింపు అనగా 8,64,000 సంవత్సరములు ద్వాపరయుగ ప్రమాణము, మూడు రెట్లు అనగా 12,96,000 సం.లు. త్రేతా యుగ ప్రమాణము, నాలుగు రెట్లు అనగా 17,28,000 సంవత్సరములు కృతయుగ ప్రమాణముగా నిర్ణయించారు. ఈ నాల్గు యుగముల మొత్తము కలసి 43,20,000 సంవత్సరములు అగును. కాలక్రమంలో కృత, త్రేతా, ద్వాపర, కలియుగములు వరుసగా ఒక దాని తరువాత మరొకటి వస్తూ, కాల చక్రములో యివే తిరుగుతూ వుంటాయి.




–ఎం.రామబ్రహ్మాచారి,
కె.వి.ఎస్.శర్మ

కాళిదాసు జ్యోతిర్విధాభరణములో ప్రస్తుత కలియుగంలో 1. యుధిష్ఠరశకము 3,044 సం.లు, 2. విక్రమ శకము 135 సం.లు, 3. శాలివాహన శకము 18,000 సం.లు, 4. విజయాభినంద శకము 10,000

సం.లు, 5. నాగార్జున శకము 400,000, 6. బలి శకము 821 సంవత్సరములు. మొత్తం ఈ ఆరుగురి శకకర్తల కాలము 4,32,000 సంవత్సరములుతో కలియుగ ప్రమాణము పూర్తిఅగును. ఇది సత్యమైన (నిజమైన) నిదర్శనము. కాని కొందరు కలి యుగ ప్రమాణమును 5,100 సం.లుగా భావించి, తప్పడు లెక్కల త్రోవను పట్టి 1999లో కలియుగాంతమనుట చాలా ఆశ్చ ర్యకరమైన విషయమని బోధపడుచున్నది.

ప్రస్తుతం జరుగుచున్న కలియుగ గతము, వర్తమానము, భవిష్యత్కాలము లెక్కింపు చేసికొనుటకు ఆధునికముగా అన్ని దేశ ములవారికీ అందుబాటులోయున్న, బహు ప్రచా రములోయున్న క్రీస్తుశకము ననుస రించి, సరియైన లెక్క కట్టినట్లయితే కలి యుగారంభ, సమాప్తి కాలము తెలుస్తుంది.

క్రీ.పూ. 3101లో శ్రీకృష్ణ నిర్యాణము, ద్వాపర యుగ అంతమూ, కలియుగ ప్రారం భము జరిగినది. యుదిష్ఠర శకము 3044 సంవత్సరములు, విక్రమాదిత్యుని శక సంవ త్సరములు 57 మొత్తం కలిపి 3101 సంవత్సరములు అయినది. ఈ 3101 సంవత్సరముననే క్రీస్తు శకమారంభమైనది. క్రీ.శ 78లో శాలివాహన శకారంభము, విక్ర మశక 135 సంవత్సరములగుట, కలియుగ సంవత్సరములు 3179 అవుట జరిగినది.

**కలియుగ కాలగమన పట్టిక**

| వరుస సంఖ్య | క్రీ.శ | శాలివాహన శకము | విక్రమ శకము | కలియుగ సం.లు |
|---|---|---|---|---|
| 1 | 0 | – | 57 | 3101 |
| 2 | 1 | – | 58 | 3102 |
| 3 | 78 | 0 | 135 | 3179 |
| 4 | 80 | 2 | 137 | 3181 |
| 5 | 100 | 22 | 157 | 3201 |
| 6 | 1000 | 922 | 1057 | 4101 |
| 7 | 1900 | 1822 | 1957 | 5001 |
| 8* | 1942 | 1864 | 1999 | 5043 |
| 9 | 1992 | 1914 | 2049 (1914–135) | 5093 |
| 10* | 1999 | 1921 | 2056 | 5100 |
| 11* | 428899 | 428821 | 428956 | 432000 |

క్రీ.శ. 428899లో కలియుగాం తమై, కృతయుగ ప్రారంభము కూడా ది. 1.1.428900వ తేదీన జరుగును. కావున 1999లో కలియుగాంతము కాదని స్పష్టముగా ఋజువగుచున్నది.

ఇంకనూ వ్యాసమహర్షి, కాళిదాసు, పోతు లూరి వీరబ్రహ్మాగారి కాలజ్ఞాన భవిష్యద్వాక్య ములు కొన్ని యిప్పటికి జరిగినవి. కొన్ని జరగబోతున్నవి. వ్యాస భవిష్యత్పురాణములో చెప్పబడినట్లుగా కలియుగ సం.లు 3000 దాటాక విక్రమాదిత్యపాలన, విక్రమ శకారం భము జరుగునని చెప్పిన మాట నిజమైనది. కాళిదాసు జ్యోతిర్విధాభరణములో వ్రాసిన ట్లుగా యుధిష్ఠర, విక్రమ, శాలివాహన పాల నలు జరుగుట, శకములు ఆరంభ మగుట జరిగినది. ప్రస్తుతము శాలివాహన శకము జరుగుచున్నది. ఇంకనూ విజయాభి నందన, నాగార్జున, బలిశకకర్తల కాలము జరుగవల సియున్నది. వీరబ్రహ్మంగారి కాలజ్ఞాన రీత్యా కొన్ని సంఘటనలు వారు చెప్పినవి జరిగినవి. ఇంకా కొన్ని ప్రళయములు జరుగవలసినవి యున్నవి.

కావున '1999లో కలియుగాంతము' అనేది వట్టి బూటకపు మాట, తప్పడు లెక్కల బాట. కనుక సర్వజనులూ నిశ్చిం తగా సుఖ, ఆనందములతో కాలము గడుపు కోవచ్చునని మేము అనగా (శ్రీ గాయత్రి జ్యోతిషాలయంవారు 1. డాక్టర్ ఎం.రామ బ్రహ్మాచారి, జ్యోతిష వాస్తుపండిత, 2. దైవజ్ఞ కాకరాల వెంకటసుబ్రహ్మణ్య శర్మ) ప్రజా శ్రేయస్సు కోరి తెలియజేస్తున్నాము. ■





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

## Excel Photography

***Memorable Portraits (Studio/Home)***
Personal, Family, Children

***Professional Studio with***
Changing room, Make up/ hair stylist

***Photographic coverage of***
Dance Arangetrams, Cultural Programs

***Please call***
Samuel Christudas (201) 368-8400

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: ____________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ____________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

____________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ____________________

ADDRESS: ____________________
No. Street

____________________
City State/Zip Code

PHONE: ____________________
Home Office

OCCUPATION: ____________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. **Children above 18, working and living away from home should seek membership separately.**

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

********************************************

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code____________________

## O WHAT IS THAT SOUND

O what is that sound which so thrills the ear
  Down in the valley drumming, drumming ?
Only the scarlet soldiers, dear,
  The soldiers coming.

O what is that light I see flashing so clear
  Over the distance brightly, brightly ?
Only the sun on their weapons, dear,
  As they step lightly.

O what are they doing with all that gear,
  What are they doing this morning, this morning ?
Only the usual manoeuvres, dear,
  Or perhaps a warning.

O why have they left the road down there,
  Why are they suddenly wheeling, wheeling ?
Perhaps a change in their orders, dear,
  Why are you kneeling ?

O haven't they stopped for the doctor's care,
  Haven't they reined their horses, their horses ?
Why, they are none of them wounded, dear,
  None of these forces.

O is it the parson they want with white hair,
  Is it the parson, is it, is it ?
No, they are passing his gateway, dear,
  Without a visit.

O it must be the farmer who lives so near.
  It must be the farmer so cunning, so cunning ?
They have passed the farmyard already, dear,
  And now they are running.

O where are you going ? Stay with me here !
  Were the vows you swore deceiving, deceiving
No, I promised to love you, dear,
  But I must be leaving.

O it's broken the lock and splintered the door,
  O it's the gate where they're turning, turning ;
Their feet are heavy on the floor
  And their eyes are burning.

WYSTAN HUGH AUDEN




## బాజాలు

దిగులు దిగులుగా ఆ డప్పులేమిటి దేవీ
  దిగువ లోయనిండా చప్పుళ్ళు? చప్పుళ్ళు?
ఎర్రదండు సిపాయిలే ప్రభూ
  సిపాయిల కవాతు.

జిగ్గున మెరిసే ఆ వెలుగులేమిటి దేవీ
  అగ్గిబరాటాలా ఆ మెరుపులు? మెరుపులు?
తుపాకులపై నీరెండ వెలుగులే ప్రభూ
  ఎర్రదండు తుపాకుల తళుకులు.

పొద్దున్నే సిపాయిల తండాలేమిటి దేవీ
  పోరుకి దండెత్తినట్టు సందళ్ళు? సందళ్ళు?
రోజూ ఉండే కవాలతులేగా ప్రభూ
  దండువారి దినసరి బందోబస్తు!

బాట వదలి కోటకేసి మళ్ళేరేం దేవీ
  మన రాచకోట వైపా ఆ కవాతు? కవాతు?
సేనాపతి ఆనమేర విన్యాసం కాబోలు
  తమరెందుకు ప్రభూ అలా వణికేరు?

పూటకూళ్ళ దానింట ఆగుతారుగా దేవీ
  గుర్రాలకి గుగ్గిళ్ళో? స్నానాలో? పానాలో?
డస్సినట్టులేరు ప్రభూ దప్పినట్టూ లేరు
  మజిలీకి కాదుసుమా ఈ మలుపు.

ఓహో, షావుకార్ల గిడ్డంగులు కొల్లేటందుకు కాబోలు
  పెదబజారు దోచేందుకు కాబోలు! కాబోలు!
పెదబజారు దాటిపోయి పది కోసులు వచ్చేరు
  ఆగేలా లేరు ప్రభూ సిపాయిలు.

ఓహో మంత్రియిల్లు ముడతారో, సేనానిని పడతారో
  చిన్నకోట వైపా ఆ ముట్టడి? ముట్టడి?
చిన్నకోట దాటేరు, మైదానం దాటేరు
  పరుగులు తీస్తున్నారు ప్రభూ దండు.

అరె నీవెక్కడికే ఆ ఉరుకులు పరుగులు దేవీ
  నీ ప్రేమబాసలో? మరి మన వలపులో? వలపులో?
ప్రేమించినమాట నిజం, పెళ్ళాడిందీ నిజమే, కాని
  శెలవు నేడు నేనుపోవాలి.

అమ్మో! కోటతలపు పగిలినట్టు కోటగొంతులురిమినట్టు
  ఎవరక్కడ ఏమిటి ఈ బేజారు? బేజారు?
నడవలలో బూడీసులు దడదడదడమంటున్నవి
  రాచవారి చావుకివా బాజాలు? బాజాలు?

**మూలం:** *O What is that sound?*
*by W.H. Auden*
*Thanks for Dr. PVG for critique*

— కనక ప్రసాద్
*Gainesville, FL*

# గ్రీన్ కార్డు

— శశి, Fairlawn, NJ

'అబ్బా, మమ్మీ నీకిది వందోసారి చెప్పటం, ఎవరో ముక్కూ మొహం తెలియని వాణ్ణి ఐదు, పదినిముషాలు చూచి మహా అయితే అరగంట మాట్లాడి పెళ్ళిచేసుకుని జీవితాంతం కలసివుండటం నాకు చేతకాదు. I can't bear that thought.. మా ఫ్రెండ్స్ అందురూ ఎంత టీజ్ చేస్తారో తెలుసా. అది బార్బేరియస్ అంటారు.' దివ్య గొంతు హైపిచ్‌లో వినిపిస్తోంది.

'ఏవిటే మీ ఫ్రెండ్స్ హేళన చేసేది? రేప్పొద్దున నీ మేరేజ్ ఏదైనా అయితే ఎవరు నిన్ను సపోర్ట్ చేసేది? నీ ఫ్రెండ్ లీసాకు ఏమైంది? సెకండ్ యియర్‌లో చదువు ఆపేసి పెళ్ళిచేసుకుంది. రెండేళ్ళు పూర్తికాకుండానే డివోర్స్. కేరన్ మటుకు 'హర్ మేరేజ్ ఈజ్ అన్ ది రాక్స్' అంటుంది. 'అంటీ అవర్ మేరేజ్ మైట్ బ్రేకప్. ఈ ఇద్దరు పిల్లలతో ఏం చేయాలో తెలియటంలేదు' అంటూ ఒకటే ఏడుపు. మరి వాళ్ళందరూ హైస్కూలు స్వీట్‌హార్ట్స్. సంవత్సరాలతరబడి డేట్సు మీద వెళ్ళి లివ్‌యిన్‌లు చేసి అభిప్రాయాలు కలిశాయి. ఒకళ్ళనొకళ్ళు ఎంతో అర్థం చేసుకున్నాం అనుకుంటారు. మరి ఆ మేరేజెస్ ఎందుకు బ్రేక్ అవుతున్నాయి?'

'అదే మంచిది కదా మమ్మీ! పడకపోతే విడిపోవటమే. ఇండియన్ మేరేజెస్‌లో హిపోక్రసీ ఎక్కువ. నువ్వు డాడీ చూడు. ఎప్పుడూ పోట్లాడుకుంటూనే వుంటారు. మళ్ళా ఎక్కడకైనా వెళ్ళినపుడు ఐడియల్ కపుల్‌లా ఉంటారు.' మెడికల్ జర్నల్ తిరగేస్తున్న వసంతరావు వులిక్కిపడ్డాడామాటలకు.

'దివ్యా! నువ్వు ఈ మధ్య అస్సలు ఆలోచనలేకుండా మాట్లాడుతున్నావు. ఎవరికే పడేది? నా కడుపు చించుకుని పుట్టి, నా చేతులమీదుగా, నా అభిప్రాయాలతో పెరిగావు. మనిద్దరికీ పడుతుందా? నీ తమ్ముడు, నువ్వూ ఒక రక్తం పంచుకుని పుట్టి, ఒకే యింట్లో ఒకే రకమైన పద్ధతులలో పెరిగారు. మీ యిద్దరికీ పడుతుందా చెప్పు. ప్రొద్దున లేస్తే యిద్దరూ ప్రతిదానికీ ఆర్గ్యూ చేసుకుంటారు. అంతమాత్రాన నాకు నువ్వంటే యిష్టంలేదా? నీ తమ్ముడంటే నీకు ప్రేమేకదా! డాడీ, నేనూ వేరువేరు యిళ్ళల్లో వేరువేరు పద్ధతులూ, ఆచారాలతో పెరిగినవాళ్లం. పెళ్ళయేసరికి ఒకరకమైన వ్యక్తిత్వం ఏర్పరచుకున్నవాళ్లం. ఒకే యింట్లో వుంటూ పనులు, బాధ్యతలు పంచుకున్నప్పుడు అభిప్రాయభేదాలు రావటం సహజం. అంతమాత్రాన విడిపోవటమేనా? చూడూ అదే మీకూ మాకూ తేడా. పడకపోతే విడిపోదాం అని మీరు ఎంత తేలిగ్గా అనుకుంటారో, వివాహం అనేది ఒకేసారి, అభిప్రాయభేదాలు వచ్చినా సర్దుకుపోవాలి అనే బలమైన భావంతో పెరుగుతాం మేము. ఏదివున్నా లేకపోయినా మా జీవితాల్లో సెక్యూరిటీ అనేది ఉంది. ప్రొద్దున్న లేస్తే ఎక్కడ నా భార్య నన్ను విడచిపోతుందో, ఎక్కడ భర్త నాకు డివోర్సు యిస్తాడోనన్న భయంలేదు. పాపా నీకు తెలియదు. డివోర్సు అనేది ఎంత పైన్‌ఫుల్ ప్రొసీజరో. మళ్ళీ స్టార్టు ఆలోవర్ అని యింకో పార్ట్‌నర్‌ను చూచుకోవాలి. డేట్సు అన్నీ అయినతరువాత మేరేజ్. బట్ దేరీజ్ నో గ్యారంటీ. అప్పుడు మటుకు అభిప్రాయభేదాలు రావని గ్యారంటీ ఏమిటి? అయితే అప్పుడు విడిపోవటమేనా? లేక సర్దుకుపోవటమా? విడిపోవడమైతే ఎన్ని సార్లు యిలా? సర్దుకుపోవటమయితే మొదట్లోనే సర్దుకుపోవచ్చుకదా! దానికే మేము కట్టుబడి వుండేది. అదీకాక పిల్లలుంటే వాళ్ళ సంగతి ఆలోచించు. వాళ్లు స్టెప్ పేరెంట్స్‌ని అక్సెప్ట్ చేస్తారో లేదో తెలియదు. వచ్చే క్రొత్తవ్యక్తికి పిల్లలంటే యిష్టం వుంటుందో లేదో తెలియదు....' వింటున్న వసంతరావు భారతి గొంతులోని ఆవేశం గుర్తించాడు. మా ఆవిడకు ప్రెషర్ ఎక్కువవుతోంది. అనకట్టవేయించాలనుకుంటూ 'భారతీ' అని పిలుస్తూ బెడ్‌రూములోకి నడిచాడు.

ఎం.ఎస్. పూర్తిచేసివచ్చిన కూతురు జాబ్‌లో జాయిన్ అయి పూర్తిగా స్వతంత్రురాలు కాకముందే పెళ్ళిచేయాలని భారతి అభిప్రాయం. ఎప్పటికప్పుడు యిండియన్ కల్చరల్ ప్రోగ్రాములకు, గుళ్ళకు వస్తూ చెప్పినమాటవిని బుద్ధిగా ఎం.ఎస్. పూర్తిచేసిన దివ్యతో యిటువంటి ప్రాబ్లం వస్తుందనుకోలేదు. ఆ ధైర్యంతోనే ఇండియాలో వున్న బావగార్లకు, అన్నలకు వుత్తరాలు వ్రాసింది మాచెస్ చూడమని. మోస్ట్ ప్రిఫరబుల్ డాక్టర్ అని వ్రాసింది. అందుకోసమే ఎదురుచూస్తున్నట్లు వాళ్లందరూ తిరుగుటపాలో ఫోటో, బయోడేటాలతో సహా పంపించేశారు. తీరాచూస్తే యిదేమో యిపుడు అరేంజ్‌డ్ మేరేజెస్ ససేమిరా అంటోంది. దాని ఫలితమే తరచూ యిటువంటి ఆర్గ్యుమెంట్స్ ఈ మధ్య. 'నాన్నగారు పిలుస్తున్నారు. కాస్త అవి కట్ చేస్తోండు. వస్తాను.' అంటూ గదిలోకి నడిచింది.

'భారతీ, ఎందుకు దివ్యతో అలా ఆర్గ్యూ చేస్తావు? దానివల్ల తనను నువ్వు కన్విన్స్ చేయటంలేదు సరికదా, అది తనను డిఫెండు చేసుకునేదానికి వాదించి తన అభిప్రాయాలను బలపరచుకుంటుంది. ఎలానూ యిండియా వెళ్తుంది కదా. కాస్త రెండుమూడు నెలలు ఎక్కువ ఉండి రమ్మందాం. తన కజిన్సు వాళ్ళను చూసి ఏమైనా మారుతుందేమో చూద్దాం. నువ్వూరికే హైరానా పడి దాన్ని కన్‌ఫ్యూజ్ చేయకు' అని అన్నారు. భారతికి కూడా అదే నిజమనిపించింది. 'సరేలెండి' అంటూ బయటకు నడిచింది.

********

రెండువారాల తర్వాత హైదరాబాదులో దిగిన దివ్యకు యిండియా ఎంతో మారిపోయినట్లు కనిపించింది. ఐదేళ్ళక్రితం తాతాగారివూరిలో అందరూ కలుసుకొని నెలరోజులు అక్కడే గడిపారు. ఆ పల్లెటూరి వాతావరణం, పెళ్ళిళ్లు, ఆడవాళ్ళు ప్రొద్దస్తమానం వంటింట్లో గడపడం, మగవాళ్లు యిష్టమొచ్చినటైముకు చెప్పాపెట్టకుండా బయటకువెళ్ళటం, రావటం ఇవేమీనచ్చలేదు. కానీ యిప్పుడు యిక్కడ తన కజిన్స్ పద్ధతి వేరుగావుంది. తన ఈడువాళ్ళే అయినా వాళ్ళల్లో ఇద్దరు ముగ్గురికి పెళ్ళిళ్లయ్యాయి. ప్రొద్దున ఎవరిదారిన వాళ్ళు పనులకు వెళ్ళినా సాయంత్రం ఆఫీసులనుండి వచ్చినతరువాత కొద్దిసేపు ఏ పార్కుకో, ఛాట్‌హౌస్‌కో వెళ్ళివస్తూండేవాళ్లు. వాళ్ళందరూ ఎంతో ప్రశాంతంగా జీవితం గడుపుతున్నట్లుండేది. వాళ్ళకి అరేంజ్‌డ్ మేరేజెస్ అయినా ఆనందంగావున్నారు. ఒకటి మాత్రం నిజం. మమ్మీ డాడీల లైఫులో వున్నంత స్ట్రెస్, బిజీ యిక్కడలేవు అనుకుంది. మొత్తానికి మారిన యిండియాలైఫును చూసైతేనేమి, కజిన్స్‌ను చూసయితేనేమిగాని నెల రోజుల తరువాత పెళ్లిచూపులకు వప్పుకుంది.

మొదటగా పెళ్ళిచూపులకు వచ్చింది బావ సుధాకర్ ఫ్రెండ్, క్లాసుమేట్ వినయ్. వినయ్ చూడ్డానికి పర్వాలేదు. దివ్య తలిదండ్రులుకోరుకునే డిగ్రీ అన్ని వున్నాయి కాబట్టి ఈ సంబంధం 100అనుకున్నారు. కానీ దివ్య మాత్రం వినయ్‌ను చూసిన తరువాత ఏమీ అనలేదు. తరువాత వరుసగా యింకా కొన్నిచూశారు కానీ దివ్య దేనికీ అవునూ కాదూ అనలేదు. చివరకు తన తిరుగుప్రయాణం

దగ్గఅ పడుతుంది అనగా అడిగారు యింట్లోవాళ్ళు. ' దివ్యా! నీ అభిప్రాయం ఏమిటో చెబుతే వాళ్ళకు తెలియజేస్తేమంచిది. ఛాయిస్ మనదికదా అని వాళ్ళకు ఏదీ చెప్పకుండా వెయిట్ చేయమనటం బాగోదు కదా' అని. ఏమనుకుందో ఏమోకానీ వినయ్‌తో పర్సనల్‌గా మాట్లడాలి అంది.

********

సుధాకర్ యిద్దరికి పార్కుదగ్గర డ్రాప్ చేసి కొద్దిసేపటిలో తిరిగి వస్తానని వెళ్ళాడు. కీచెయిన్ త్రిప్పుతూ నిలబడ్డ దివ్యను 'కూర్చోండి' అన్నాడు బెంచ్ చూపిస్తూ. ' థాంక్స్' అని కూర్చుంటూ అంది, 'చూడండి, I have no objection to marry you. నేను మీకు నచ్చానని సుధ చెప్పాడు. May I know the reason why you liked me!'. 'ఎందుకంటే'... తడబడ్డాడు వినయ్...'నచ్చకపోవటానికి ఏమీ లేదు కనుక.' పకపకానవ్వింది దివ్య, 'I know the reason. Any way thank God, I am glad that you are able to make your own decisions. You know ఒక మ్యాచ్ – అతనికి నేను నచ్చానట. కానీ వాళ్ళ పేరెంట్స్ ఓపీనియన్ ఏమిటో తెలుసుకోవాలి అన్నాడు. గ్రోన్ అప్ అయ్యుండి యింత చదువు చదివి తను ఎవర్ని చేసుకోవాలో పేరెంట్స్‌ని అడగాలట. ఇంకోతను తను పెద్దకొడుకట. తన సిస్టర్స్ బాధ్యత తనదట. I don't understand these attachments. Why can't they lead their own lives. అసలు అందరికీ అమ్మాయి మీదకంటే గ్రీన్‌కార్డు గురించి కాకపోతే నన్ను ఎందుకు చేసుకుంటున్నారు చెప్పండి!'

'చూడండి' దివ్య వాక్ప్రవాహానికి అడ్డుపడుతూ అన్నాడు వినయ్. 'చిన్నప్పటినుండి పెంచి పెద్దచేసి, చదివించి యింతవాళ్ళను చేసారు మా తలిదండ్రులు మమ్మల్ని. యిప్పటివరకు ఒక్కరూపాయ కావాలంటే వాళ్ళమీద ఆధారపడ్డాము. యింతవరకూ వాళ్ళమీద ఆధారపడినవాళ్ళం పెళ్ళికి వచ్చేసరికి స్వతంత్రులం పెద్దవాళ్ళం అయిపోయామా? అది తనకు తను నిర్ణయం తీసుకోలేని చేతగానితనంకాదు. పెద్దలకు గౌరవం యివ్వటమే. రెండవది యిక్కడ కొన్ని కుటుంబాలలో వున్నదంతా అమ్మి, అప్పులుచేసి చదివిస్తారు పిల్లల్ని. ఎందుకంటే మీ కంట్రీలోలా చదివించలేకపోతే హైస్కూలుతోనే మానిపించి ఏ వుద్యోగమో చేసుకుని చదవమనటానికి మాకు యిక్కడ ఆ చదువులకు ఉద్యోగాలు దొరకవు. యూనివర్సిటీకి వెళ్తే గ్రాంట్స్ వుండవు. అటువంటప్పుడు మిగిలిన వాళ్ళకు సహాయం చేయాలనుకోవటం తప్పా? వాళ్ళదారిన వాళ్లను వదిలేయటం ఇన్‌హ్యూమన్ కాదా?

ఇక ఆఖరుగా మీరు అన్నారే గ్రీన్‌కార్డ్ గురించే చేసుకుంటారు అని. ప్రతివాళ్లు ఎదుటివారిలో ఏదో ఒకటిచూసే పెళ్ళిచేసుకుంటారు. నేను గ్రీన్‌కార్డ్‌కోసం అవుతే యింకొకరు చదువు, డబ్బు, అందం, హోదా యిలా ఏదో ఒకటి. మనదేశంలో లేని అవకాశం, ఫెసిలిటీస్ అక్కడ ఉన్నాయి కనుక, మా చదువులు యింకా అభివృద్ధిచేసుకోవాలని, జీవితంలో యింకా వృద్ధిలోకి రావాలని మేము అక్కడకు రావాలనుకుంటున్నాం. కానీ, మీరు కేవలం డబ్బుకోసమేకదా డాక్టరు కావాలనుకుంటున్నారు. మీరు మాత్రం ఏమీ ఆశించకపోతే అదిగో అక్కడవున్న రిక్షా అబ్బాయినో, ఆటోడ్రైవరునో ఎందుకు చేసుకోరు? Anyway మనం పెళ్ళిచేసుకున్నా యితను నన్ను గ్రీన్‌కార్డ్ గురించి మాత్రమే చేసుకున్నాడు అన్నభావం మీ మనస్సులో ఎప్పుడూవుంటుంది. దానివల్ల సమస్యలుకూడా తలెత్తవచ్చు. It is not good for both of us. Sorry, good bye!' చెప్పివెళ్తున్న వినయ్‌ని అవాక్కయి చూస్తుండిపోయింది దివ్య..........*****

# పరమాత్ముడు

గగనమంతా మెరుపులే అనంతంగా...అసంఖ్యాకంగా...
మందుతూ కొన్ని... మరిగిపోతూ కొన్ని.
ప్రతి మెరుపూ చురుక్కుమంటుంది.
ప్రతి విరుపూ తళుక్కుమంటుంది.
మెరుపులోనే విరిగిపోయేమీ..మెరిసి కనుమరుగైపోయేవే అన్నీ
శక్తిగామారి లోకాలను శాశ్వత విద్యుద్దీప్తం చేయగలవెన్ని?

నింగినిండా మబ్బులే ముసురుకుంటూ...కసురుకుంటూ...
గర్జిస్తూ కొన్ని... గర్జిస్తూ కొన్ని.
ప్రతి మబ్బూ సందడిపడిపోతుంది
చినుకై రాలి జన్మసార్థక్యం పొందాలని
వాయుగుండాల వేగాన్ని తట్టుకుని
మనవాళిపై పన్నీటి జల్లుకురిసేవెన్ని?

నదీనదాలనిండా తరంగాలే శరవేగంగా...గంభీరంగా...
ఉరకలేస్తూ కొన్ని... పరుగుతీస్తూ కొన్ని.
ప్రతి తరగా మిడిసిపడుతుంది. ఎగసి ఎగసి పడుతుంది.
సగం తోవలో ఇంకిపోయేవీ సాగరాలలో కలిసిపోయేవే అన్నీ
సుడిగుండాలకు గుండెలెదురొడ్డి నిలిచి
దాహతప్తహృదయాలను సంతృప్తం చేయగలిగేవెన్ని?

తోటతోటంతా పూవులే తలలూపుతూ...కలలు రేపుతూ...
పలకరిస్తూ కొన్ని...పరిమళిస్తూ కొన్ని.
ప్రతిపువ్వూ ఆశపడుతుంది. తొలినవ్వై రేకువిడుతుంది.
గాడ్పు వేడిగి వాడేవీ గాలితాకిడికి రాలేవే అన్నీ.
భక్తితో తరించి పరమేశుని పాదాల పరవశించేవెన్ని?

మాటలు. అన్నీ మాటలే! అర్థాలతోనూ...అనర్థాలతోనూ...
నాదాలుగా కొన్ని...శుష్కవాదాలుగా కొన్ని.
ప్రతిమాటకీ తాపత్రయమే.
విశ్వశ్రేయోకావ్యమై మానవాళిని సంస్కరించాలని.
వేదమంత్రాలై, అపార్థాలకతీతంగా మారుమ్రోగేవెన్ని?

పర్వతాలు. శిఖరాల శిరస్సులెత్తి. నిబ్బరంగా...నిర్భయంగా...
బోరవిరుచుకుంటూ కొన్ని...మేరువును తలుచుకుంటూ కొన్ని.
ఉన్నదానితో తృప్తిపడేవీ ఔన్నత్యానికి పొంగిపోయేవే అన్నీ.
మంచితనం పంచడానికి మంచుకొండలై నిలిచేవెన్ని?

మనుషులు. అందరూ మనుషులే. పరుగులడుతూ...పడిలేస్తూ...
అహంకరిస్తూ హర్షులూ...హుంకరిస్తూ అశోకులూ...
అరనిమిషమైనా యావత్ప్రపంచమూ సొంతం కావాలని.
కాని,
కూల్చే భూకంపాలు తట్టుకుని
కూలే గగనాలను ఎత్తిపట్టుకుని
సారపుధర్మమూ విమలసత్యమూ గమ్యంగా పెట్టుకుని
మానవాళి చేయిపట్టుకుని
మహోన్నతపథంలో నడిపించగల మహనీయులెందరు?
యుగేయుగే ఏ ఒక్కరో
అతడూ మానవుడే...మనలోనే మహాత్ముడు.
మానవతా హిమశిఖరాలపై వెలసిన పరమాత్ముడు.

– దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*

# చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకుంటే లాభం!

ప్రొ. ముదిగొండ శివప్రసాద్, Hyderabad, AP

పాలకొల్లు చుట్టు ప్రక్కల బత్తాయి తోటలున్నాయి. వాటికే 'పాలకొల్లు బత్తాయి' అని పేరు. వడ్లపూడి పూడి చుట్టు ప్రక్కల నారింజ తోటలుండేవి. వాటికి 'వడ్లపూడి నారింజ' అని పేరు. చిత్తూరులో స్థానికంగా పండిన పండ్లకు విలువ ఉండదు. అందుకని వాళ్ళు తమ పండ్లను 'పాలకొల్లు బత్తాయి', 'వడ్లపూడి నారింజ' అని చెప్పి అమ్ముకుంటారు. దీనినే చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకోవడం అంటారు. ఇది నేడు రాజకాయవేత్తలకు తెలిసినంతగా మిగిలిన వారికి తెలియదు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఎన్నికలకు ప్రాధాన్యం ఉంది. గెలవాలంటే ఓట్లు రావాలి. అందుకు కులం, మతం, ప్రాంతం, భాష, ఏవి అవసరమైతే వాటిని వాడుకోక తప్పదు. వీటి విష ఫలితాలు ప్రజా స్వామ్య వ్యవస్థనే ఎలా కలుషితం చేశాయో ఇవాళ మనం చూస్తున్నాము. వీటితో పాటు చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకునే ధోరణి కూడా బాగా పెరిగింది.

భారత జాతీయ కాంగ్రెస్:

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టింది. అప్పటికది ఒక సామాజిక సంస్థ. 1947 తరువాత దానిని రద్దు చేయవలసిందిగా మహాత్మా గాంధీ కోరారు. అందుకు ఆనాటి నాయకులు ఒప్పుకోలేదు, ఎందుకంటే, ఎందరో మహాత్ముల త్యాగ ఫలంగా రూపొందిన ఆ సంస్థ పేరు ఎన్నికలలో తమకు ఘనమైన డివిడెండ్‌లను తెచ్చి పెడుతుందని వారి ఆశయం. అది నిజంగా ఫలించింది కూడా గాంధీగారి నాటి కాంగ్రెస్‌కు, నెహ్రూగారి కాంగ్రెస్‌కు ఏమి సంబంధం లేదు. గాంధీగారిది గ్రామ స్వరాజ్యమైతే, నెహ్రూగారిది సోషలిస్టిక్ పాట్రన్ ఆఫ్ సొసైటి. ఇందిరా గాంధీ తరం వచ్చే సరికి అసలు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనే పేరే మారిపోయింది. ఆ పార్టి పేరు కాంగ్రెస్(ఐ)గా మారింది. అయినా సరే 1994 లో కూడా 'మాది 110 ఏళ్ళ చరిత్ర గల పార్టీ' అని నాయకులు చెప్పుకోవడం ఎలా అంటే చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకోవడమే. గాంధీగారి ఆర్థిక విధానానికి, నెహ్రూగారి సోషలిజానికి, మన్మోహన్ సింగ్ సరళీకృత నూతన విధానాలకు ఏమైనా పొత్తు ఉందా? అయినా సరే ఇది గాంధీగారి పార్టీయే! అంతే కాదు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ గార్ల పేర్లను కూడా ఎన్నికల కోసం వాడుకోక తప్పడం లేదు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ సాటిలేని స్వచ్ఛమైన మహా పురుషుడు. ఆయన జాతీయ భావాలకు బెంగాల్ లోని ఫార్వర్డ్ బ్లాక్‌కు నేడు ఎట్టి సంబంధము లేదు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో నేతాజీని 'హిట్లరు బూట్లు నాకే కుక్కగా' కమ్యూనిస్టులు అభివర్ణించారు. ఫార్వర్డ్ బ్లాకు రాజకీయ లబ్ధికోసం నేడు ఆ పార్టీతోనే ఎన్నికల పొత్తు పెట్టుకొని నేతాజీ పేరును మాత్రం ఉపయోగించుకుంటున్నది. చెట్టుపేరు చెప్పి సామెత అంటే ఇదే.

శివసేన:

మహారాష్ట్రలో ఛత్రపతి శివాజి పేరు మీద ఎన్నో సంస్థలు వెలిసాయి . శివాజి పేరు మీద యధా శక్తి బోంచేసారు. నేటి శివసేన శివాజి పేరును ఉపయోగించుకుంటున్నది. నిజానికి శివాజి కోరింది పరి మిత మహారాష్ట్ర ప్రభుత్వం కాదు, మొగలాయి నుండి మొత్తం భారత దేశాన్ని విముక్తం చేయడం.కా ని నిన్నటి వరకు శివసేనకు దక్షిణాది వారు ముఖ్యంగా తమిళులు, బొంబాయిలో బలపడడం ఇష్టం లేదు. ఏ.వి.మెయ్యప్పన్ చెట్టియార్ ఆర్థికంగా శివసేనను సంతృప్తి పరిస్తేనే తప్ప తన సినిమా 'దో కలియా' బొంబాయిలో విడుదల చేసుకో లేక పోయాడు.

యూనివర్శిటి పేరు మార్పు:

మరాఠ్‌వాడా విశ్వ విద్యాలయం చాలాకాలంగా ఉంది. దానికి అంబేద్కర్ పేరు పెట్టాలని 1975 లోనే ఒక ప్రతిపాదన వచ్చింది. దానిని అప్పటి కాంగ్రెస్ నాయకులతో సహా చాలామంది వ్యతిరేకించారు. ఆ తీర్మానం అమలు జరగలేదు. మరాఠా పరాక్రమానికి ఆ పేరు సంకేతంగా ప్రతిష్టాకరంగా మరాఠ్వాడా వారు భావించారు. అయితే దానికి అంబేద్కర్ పేరు పెట్టినట్లయితే రాజకీయ లబ్ధి పొందచ్చుననే ఆలోచన తరువాత వచ్చింది. అంబేద్కర్ మరాఠ్వాడా ప్రాంతంలో అభివృద్ధికి కూడా ఎంతో సేవ చేసారు. ఆయన పేరున దేశంమంతా ఎన్నో విగ్రహాలు నెలకొల్ప బడ్డాయి. దళితులకు ఆయన చేసిన సేవలకు గుర్తింపు లభించింది.

హైదరాబాదులోని ఓపెన్ యూనివర్శిటి వంటివి ఎన్నో ఆయన పేరున పిలవ బడుతున్నాయి. అయితే మరాఠ్వాడా పేరును మార్చడంలో అంబేద్కర్ మీద ప్రేమ, గౌరవం కన్నా ఓట్లను దండుకోవాలనే తపనే కాంగ్రెస్ వారిలో ఎక్కువగా ఉంది. దీనిని వ్యతిరేకించిన శివసేనలో కూడా అదే పవృత్తి గోచరిస్తున్నది. అగ్రకులాల ఓటు బ్యాంకును పదిల పరుచుకోవడం కోసం బాల్ థాకరే ప్రయత్నిస్తుంటే, నిమ్న కులాల ఓట్లు ఉత్తర ప్రదేశ్‌లోలాగ చేజారిపోకూడదని శరాద్ పవార్ ఆలోచన. ఈ రోజకీయ చదరంగంలోకి వారు అంబేద్కర్‌ను ఈడ్చారు. గుడిని మ్రింగేవాడికి గుళ్ళో లింగం ఒక లెక్కా, అనే సామెత లాగ శివాజీని, గాంధీని వాడుకునే వారికి అంబేత్కర్ పేరును వివాదంలోకి దింపడం ఒక లెక్కా ఏమిటి? యూనివర్శిటికి ఆ పేరు పెట్టడం వల్లకనీసం ఒక ధ ళితుడి గుడిసె కూడా బాగామారదు. అద్వానీగారి రామనామం దేశానికి చాలా అపకారం చేసిందని విమ ర్శ వచ్చింది. అయితే ఓవైసీ, ఇమామ్ బుఖారీలు వల్లించే 'అల్లా' నామం దేశ సమైక్యతకు ఎలా దోహదం చేస్తున్నది? లల్లూ ప్రసాద్‌యాదవ్‌లు, కాన్షీంరామ్‌లు, కత్తి పద్మారావులు సామాజాన్ని కులప్రాతి పదికపై నిలువునా చీల్చడం దేశానికి తక్కువ ప్రమాదకరం ఏమిటీ? షెకు, షెజా అనే చెట్లు. వీరికి కాయలమ్ముకోవడానికి సహాయ పడుతున్నాయి (షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు). తెలుగు దేశం అధికారంలోకి వచ్చినప్పుడు 'తెలుగు వారి ఆత్మగౌరవం' అనే వినాదాన్ని వాడుకున్నారు. కరుణానిధి కాని, జయలలిత కాని 'ద్రవిడ దర్పం' అనే నినాదం ఆధారంగానే రాజకీయలబ్ధి పొందుతున్నారు. ఉన్నవాళ్ళు, లేనివాళ్ళు అనే విభజనతో సమాజాన్ని నిలువునా చీల్చి వర్గ సంఘర్షణను ప్రేరేపించి జ్యోతి బసులు లాభం పొందుతున్నారు. జ్యోతి బసు నేడు ఏ వర్గానికి చెందినవాడు? ఆయన కొడుకు చందనదాసుకున్న ఆస్తులు బంగ్లాదేశ్‌కు కూడా విస్తరించాయి. నిరు పేదల కన్నీళ్ళను వ్యాపారపు ముడిసరుకుగా వాడుకున్న స్వార్థ రాజకీయంలో ఇవ్వాళ మార్క్స్ పేరు, పుచ్చల పల్లి సుందరయ్య పేర్లు సరిగ్గా చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకునే దశకు వచ్చారు. డెబ్భై ఏళ్ళు పార్టీకి జీవితం ధారపోసిన గౌరియమ్మను ఇవ్వాళ 'అధికార దాహం' అనే ముద్ర వేసి కేరళలో తరిమి వేశారు.

అకాలీ రజకీయాలు:

మొగలాయిల దురాక్రమణ నుండి భారత జాతిని రక్షించడానికి సిక్కు మతం పుట్టింది. కేవలం జపమాల త్రిప్పుకుంటూ కూర్చునే శిష్యులను కత్తితో కదనరంగానికి నడిపించడం కోసం అకాలీ ధర్మం ఉద్భవించింది. ఇది ఏవిధంగా చూచినప్పటికీ హిందూ ధర్మానికి వ్యతిరేకం కాదు. ఈ శతాబ్దం ప్రారంభంలో కూడా రాముడు, కృష్ణుడు, దుర్గ వంటి విగ్రహాలు అమృత్‌సర్ గురుద్వారాలో ఉండేవి. అకాలీలు రాజకీయ మతం పుచ్చుకోగానే ప్రాంతీయ దురభిమానంతో సిక్కు గురువుల పేర ఓట్లు దండుకోవడం మొదలు పెట్టారు. తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు నేడు విచ్చల విడిగా స్వదేశీయులపైనే హత్యా రాజకీయాలు సాగిస్తున్ననారు. గురుగోవింద్ సింగ్ ఎప్పుడైనా స్వతంత్ర సిక్కు దేశం కోరాడా? రంజిత్ సింగ్ నాటి పంజాబు కావాలంటే దానికి రాజధాని లాహోరులో ఉంది. అకాలీలు పాకిస్తాన్‌పై దండయాత్ర చేసి ఆ భూభాగాలను ఆక్రమిస్తారా?

రగులుతున్న ఈశాన్యం:

జేసుదాసు గొప్పగాయకుడు. ఆయన అయ్యప్ప కీర్తనలను పాడినందుకు చర్చి వెలివేసింది. కేరళ లోని క్రైస్తవులకు ప్రాతినిధ్యం వహించే కేరళ కాంగ్రెసు పార్టీ మిజోరమ్ వంటి ప్రాంతాలలోని క్రైస్తవ సంస్థలు నిజంగా ఈ నాడు క్రీస్తు బోధలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయా? ఈ చెంప కొడితే ఆ చెంప చూపించమన్నాడు జీసస్. ఈశాన్య భారతాన్ని రగిలిస్తున్న వారిలో క్రైస్తవుల సంఖ్య తక్కువేమి కాదు. వీరంతా జీసస్ పేరు మీదనే రాజకీయాలు నడుపుతున్నారు!

మానవ మహీతిహాసంలో ఎందరో మహనీయులు జన్మించారు. రాముడు, కృష్ణుడు, మహమ్మదు, జీసను, అందరూ రక్త మాంసాలతోనే ఈ మనుష్యుల మధ్య సంచరించారు. అలా తిరిగి మనుష్యుల ఏకాత్మతను బోధించారు. కాని ఇప్పుడు జరుగుతున్నదేమిటి? వాళ్ళ పేరు మీదనే మారణ హోమం! అలాంటి దివ్య పురుషులకే ఈ గతి పట్టినప్పుడు నేతాజీ, గాంధీజీ, శివాజీ, అంబేద్కర్‌ల వంటి జాతీయ నాయకులు వీళ్ళకొక లెక్కా? పరిణతి లేని పార్లమెంటరీ ప్రజా స్వామ్యంలో చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకోవడం అవిభాజ్యమైన అంగం అయింది. అందుకు ఎనభై కోట్లమంది భారతీయులు శిక్ష అనుభవించక తప్పదు. అందంగా చెప్పాలంటే ప్రజాస్వామ్యం ఒక ముళ్ళ గులాబీ! ముళ్ళు లేని గులాబీ గగన 'కుసుమం'. ●

## నిర్వృతి

రామనామమును తలచవె, మనసా,
రాముడువెవరని ఆరాఅడగకు !

!!రామనామము!!

సౌమ్యాతిసౌమ్యము, శ్యామనామము
రమ్యాతిరమ్యము రామశబ్దము!
శివుడోవిష్ణుడో శిపివిష్టుడోమరి,
సిగమానికమే సీతారాముడు !
నేరిచిపెద్దలునిర్వచించిరి,
నిర్వృతికలిగించునిగమమారామమని!

!!రామనామము!!

ఖండనభీమమో, బలిబంధనమో,
భావజరిభూషణమో, బ్రహ్మదండమో,
సామో, గోమో,పామో, నేమమో,
సాగోపనమది యేదోయేమో!
ఉండెనోనిండెనో ఊహలదండేనో
ఏదెటులుండి అండగాపండెనో !

!!రామనామము!!

ప్రసాద్ తూములూరి

కొలంబస్, ఒహాయో

## భారతభూమి

తే.గీ. భరతదేశమ్ము ధాన్యగర్భమ్ముయనగ
ధరణి భారతి నిత్యాన్నదాతయనగ
పల్లెలును పట్టణమ్ములు పరిఢవిల్ల
అన్నపూర్ణగా విలసిల్లి అతిశయించె!

ఆ.వె. భరతమాత కనులు భాగ్యమ్ము కురిపించు
భరతమాత కరము విరులనొసగు
భరతమాత మనసు పాడిపంటలనిచ్చు
భరతమాత భవ్య భాగ్యదాత!

ఆ.వె. విశ్వవీణమీటు విజ్ఞత కావలె
విశ్వగీతి పాడు ప్రేమవలయు
విశ్వమే కుటుంబ విశ్రాంతినొసగును
భరతమాత భవ్య భాగ్యదాత!

ఆ.వె. ధరణి తనువునందు ధాన్యమ్ము నిండెను!
ధరణి హృదయసీమ తరులునిండె!
ధరణి చేతలందు దానమ్ము నిండెను!
భరతమాత భవ్య భాగ్యదాత!

ఆ.వె. గంగ, సింధు నదులు బెంగ దీర్చుచునుండ
బ్రహ్మపుత్రుయెపుడు భాగ్యమొసగు
కృష్ణ, పెన్నలెల్ల కేలూతనిచ్చును
భరతమాత భవ్య భాగ్యదాత!

ఆ.వె. నేలతల్లి గాలి నీరు నిచ్చుచునుండ
అవని నిల్చు మనకు అండగాను
కువలయమ్మునందు కూటికి కరువేమి
భరతమాత భవ్య భాగ్యదాత!

శా. జెండా నిల్చెను మూడువన్నెలది
జేజే! యంచు గొంతెత్తగన్
ఖండాలందు హిమాలయంబొకటె, వ
క్కాణించి నొక్కన్! సుధా
భాండంబొక్కటె మానవత్వమిది!ది
వ్యత్వమ్ము సాధింపగా
ఉండాలోయ్ మమతానురాగములు, భా
వౌన్నత్యవీచీతతుల్.

శా. శ్రీమంతమ్మగు భారతోర్విని శుభ
శ్రీలే విశిష్టమ్ములై
ధీమంత ప్రకటోజ్వల జ్వలితమై
దివ్యప్రకాశమ్ములై
సామాన్యుల్ ఫలితమ్ము నొందునటులున్
సాధించు నీరీతిగా
శ్రీమద్భారత భాగ్యసీమ విమల
శ్రీలన్ ప్రకీర్తించుచున్.

— శేషం సుప్రసన్నాచార్యులు
*Husnabad, AP*

Free from the shackles of restrictions, India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.



NRI deposits in India touched US $8.5 billion.

# THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.



US $4200 million raised from Indian Capital Market in '91- '92.



Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.



State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

## COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.

Name: ______________________

Address: ______________________

______________________

Tel: ____________ Fax: ____________

**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**

NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

## Answers

1. 12th Century A.D. 2. Six thousand people. 3. Honey. 4. Archaeologist Sir Arthur Evans. 5. 5th Century B.C. 6. Chiton 7. Wine dipped bread and , or figs. 8. Training for warfare. 9. Wars. 10. Three. a) Doric. b) Ionic. c) Corinthian 11. The Iliad and The Odyssey. 12. Lovers of Knowledge. 13. Practiced in greece around 5th century B.C., people voted several times in a year on issues directly. 14. Parthenon, temple for goddess athena. 15. Five event olympic contest. 16. Conquerors of Athens and Sparta. 17. God of wine. 18. On a hill called Pnyx. 19. 6,000. 20 Ten years away from politics and Athens.




### నిద్రపట్టడం లేదు



"రాముూ! వెనక బెంచీలో కూర్చుని నిద్రపోతు న్నావు కదూ" గద్దించింది టీచరు.

"నిద్రపోవట్లేదు టీచర్"

"అబద్ధాలు చెప్పకు"

"నిజం టీచర్. మీరలా గట్టిగా అరుస్తుంటే నాకు నిద్రపట్టడం లేదు"


# For Financial Planning
## Contact Sekhar Vemparala

Our mission is to help clients achieve their financial objectives -prudently and thoughtfully- through a long term relationship with a trusted and knowledgeable adviser.

Financial plans - Investment Portfolio Analysis
Tax Planning - Estate Planning - Pension Plans
Mutual Funds - Insurance - Life, Health, Disability

Contact Sekhar Vemparala for a complimentary discussion of your needs

(800) 437-8526
(201) 447-3330

IDS
An American Express company
AMERICAN EXPRESS ®

955 Lincoln Ave
Glen Rock NJ 07452

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents